ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

ప్రజా కలం

Published From Nizamabad

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

PRGI No.TELTEL/2010/33275

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
5 Lines Rs.250 only
&
Public Notice Advertising
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

శుక్రవారం | 16-10- 2026 | సంపుటి: 17, సంచిక: 195, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- | ఎడిటర్: కలకొండ రామకృష్ణ

ఎల్‌నినోపై అప్రమత్తం!

రానున్న 8-10 నెలలు అత్యంత కీలకం

తాగునీటికి ప్రాధాన్యం.. సాగునీటి వినియోగంలో పొదుపు పాటించాలి

యాసంగిలో వరి సాగు తగ్గించాలి.. నీటి దుబారా వద్దు

10 లక్షల ఎకరాల్లో పంట నష్టపోయే పరిస్థితి : సీఎం రేవంత్‌రెడ్డి

కేంద్రం ఉదారంగా ఆదుకోవాలి.. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తాం

ప్రజలు, రైతులు, అన్ని రాజకీయ పక్షాలు ప్రభుత్వానికి సహకరించాలి



హైదరాబాద్, అక్టోబరు 15 (ప్రజాకలం):

రాష్ట్రాన్ని తీవ్రంగా ప్రభావితం చేయనున్న ఎల్‌నినో పరిస్థితులపై ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రానున్న 8 నుంచి 10 నెలల్లో తాగునీరు, సాగునీరు, విద్యుత్ కొరత వంటి సమస్యలు తీవ్రరూపం దాల్చే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రకృతి విపత్తును ఎదుర్కొనేందుకు ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందని తెలిపారు. అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, యాసంగిలో వరి సాగును తగ్గించుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినో ప్రభావంపై సహచర మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమావేశమై భవిష్యత్తు కార్యాచరణపై చర్చించినట్లు సీఎం తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా సుమారు 100 దేశాలపై ఎల్‌నినో ప్రభావం ఉంటుందని శాస్త్రవేత్తలు హెచ్చరించిన విషయాన్ని ప్రస్తావించారు. తీవ్ర ఎండలు, తాగునీటి కొరత, విద్యుత్ సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. గతంలో కోవిడ్ సంక్షోభం ప్రపంచాన్ని ఎలా స్తంభింపజేసిందో, అదే తరహాలో ఎల్‌నినో కూడా విస్తృత ప్రభావం చూపే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.

20 వేల మెగావాట్లకు విద్యుత్ డిమాండ్

రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ అనూహ్యంగా పెరిగిందని రేవంత్‌రెడ్డి తెలిపారు. అక్టోబరులో సాధారణంగా 15 వేల మెగావాట్ల మేరకు ఉండాల్సిన డిమాండ్ ప్రస్తుతం 20 వేల మెగావాట్లకు చేరిందన్నారు. ఒక్కసారిగా 5 వేల మెగావాట్ల అదనపు డిమాండ్ పెరిగిందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 30 లక్షల పంపుసెట్లు పనిచేస్తున్నాయని తెలిపారు. గత 13 ఏళ్లలో 14 వేల మెగావాట్ల విద్యుత్ డిమాండ్ పెరిగిందని, గత రెండేళ్లలోనే మరో 6-7 వేల మెగావాట్ల డిమాండ్ పెరిగిందని వివరించారు. ఇంతటి డిమాండ్ ఉన్నప్పటికీ విద్యుత్ శాఖ సమర్థంగా పనిచేస్తూ రైతులు, గృహాలు, ఇతర రంగాలకు విద్యుత్ సరఫరా చేస్తోందని అభినందించారు. "మార్చిలో ఉండాల్సిన ఉష్ణోగ్రత అక్టోబరులోనే ఉంది.

తరువాయి 2వ పేజీలో...

అంబర్‌పేట్ తాసిల్దార్ కార్యాలయంలో

బ్రోకర్లకు రెడ్ కార్పెట్

తారాస్థాయికి బ్రోకర్ల దందా!

సామాన్యుల పట్ల నిర్లక్ష్యం,ప్రశ్నిస్తే చీదరింపులు గాండ్రింపులు

ఉన్నతాధికారులు దృష్టి సారించాలని స్థానికుల డిమాండ్



హైదరాబాద్, అక్టోబరు 15 (ప్రజాకలం):

అంబర్పేట్ తాసిల్దార్ కార్యాలయంలో బ్రోకర్ల దందా తారాస్థాయికి చేరడంతో సామాన్యులకు తిప్పలు తప్పడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తాసిల్దార్ కార్యాలయంలో సామాన్య ప్రజల సమస్యలు, దరఖాస్తులను పక్కనపెట్టి,బ్రోకర్ల (మధ్యవర్తుల) పనులకే సిబ్బంది తొలి ప్రాధాన్యత ఇస్తున్నారని పెద్దఎత్తున ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కార్యాలయానికి వచ్చే సామాన్య పౌరులకు రెడ్ కార్పెట్ పరచాల్సింది పోయి, బ్రోకర్లకు అధికారులు ఎర్రటి తివాచీ పరుస్తున్న వైనంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

తరువాయి 2వ పేజీలో...

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును

ప్రక్షాళన చేస్తాం

ఏళ్ల తరబడి తిష్టవేసిన అధికారులను బదిలీ చేస్తాం



హైదరాబాద్, అక్టోబరు 15 (ప్రజాకలం):

కార్మికుల సంక్షేమ నిధులను పరిరక్షించడంతో పాటు పరిపాలనలో పారదర్శకతే లక్ష్యంగా కార్మిక శాఖలో సమూల ప్రక్షాళన చేపట్టనున్నట్లు శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు.

2018 నుంచి క్లెయిమ్‌లపై సమగ్ర విచారణ

అక్రమాలకు పాల్పడిన వారెవరైనా ఉపేక్షించం

నా సిఫారసు లేఖతో క్లెయిమ్ మంజూరైనట్లు వచ్చిన వార్తలు అవాస్తవం

శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో క్లెయిమ్‌ల

తరువాయి 2వ పేజీలో...



బతుకమ్మ తెలంగాణ సాంస్కృతిక వైభవానికి,

సంప్రదాయాలకు ప్రతీక

: గవర్నర్ శ్రీ శివప్రతాప్ శుక్లా

లోక్ భవన్ లో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు

బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న గవర్నర్ దంపతులు

హైదరాబాద్, అక్టోబరు 15 (ప్రజాకలం):

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు , స్త్రీశక్తికి, సౌభాగ్యానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ రాష్ట్ర ప్రజల్లో ప్రకృతి పట్ల ఆరాధనాభావాన్ని, సాంస్కృతిక వారసత్వం పట్ల గౌరవాన్ని, సామాజిక ఐక్యతను పెంపొందిస్తుందని గవర్నర్ శ్రీ శివప్రతాప్ శుక్లా అన్నారు. పుష్పాలనే దైవ స్వరూపంగా భావించి పూజించే ప్రకృతి ఉత్సవం బతుకమ్మ పండుగ అని గవర్నర్ పేర్కొన్నారు. గురువారం లోక్‌భవన్‌లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఆయన తన సతీమణి శ్రీమతి జానకి శుక్లాతో

తరువాయి 2వ పేజీలో...

తెలంగాణలో

పెట్టుబడులు పెట్టండి



పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

సింగిల్ విండో ద్వారా అనుమతులు..

భూమి, విద్యుత్, నీటి సదుపాయాలు కల్పిస్తాం

సమాఖ్య చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క భరోసా

సమాఖ్య గ్లోబల్ బిజినెస్ మీట్-2026లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్, అక్టోబరు 15 (ప్రజాకలం):

తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి.. మీ అభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుంది. పరిశ్రమల స్థాపనకు సింగిల్ విండో అనుమతులు, భూమి, విద్యుత్, నీటి సదుపాయాలు కల్పిస్తాం.

తరువాయి 2వ పేజీలో...

బీసీల సమస్యల పరిష్కారానికి

రాజ్యాధికారమే మార్గం

మా పార్టీ అధికారంలోకి వస్తే కోటి ఎకరాల భూమి పంపిణీ చేస్తాం : ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

నాగర్‌కర్నూల్‌లో పాదయాత్రకు స్వాగతం.. అంబేద్కర్ చౌరస్తాలో కార్నర్ సమావేశం



నాగర్‌కర్నూల్ అక్టోబర్ 15 (ప్రజా కలం):

బీసీల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించాలంటే రాజ్యాధికారం సాధించడమే ఏకైక మార్గమని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన న్యాయమైన వాటా దక్కాలంటే వారంతా ఐక్యంగా ఉండి, రాజకీయంగా బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే కోటి ఎకరాల భూమిని పంపిణీ చేస్తామని ప్రకటించారు. బీసీల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన పాదయాత్ర నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన కార్నర్ సమావేశంలో తీన్మార్ మల్లన్న మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నమ్మి తాము ఓట్లు వేశామని, అయితే రిజర్వేషన్ల అమలు విషయంలో బీసీలకు అన్యాయం జరుగుతోందని ఆయన విమర్శించారు.

తరువాయి 2వ పేజీలో...

పేదోడికి వైద్యం అందుబాటులోకి తేవడమే లక్ష్యం

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురిలో ఆరోగ్య ఉప కేంద్రం, చిల్డ్రన్ పార్క్, ఓపెన్ జిమ్ ప్రారంభం



జగిత్యాల ప్రతినిధి అక్టోబర్ 15 ప్రజా కలం):

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. గురువారం ధర్మపురిలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌తో కలిసి నూతన ఆరోగ్య ఉప కేంద్రం, చిల్డ్రన్ పార్క్, ఓపెన్ జిమ్, తాగునీటి పైపులైన్లను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్యం అందని పరిస్థితి ఉండకూడదనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ఆరోగ్య రంగంలో మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తోందన్నారు. వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లే అవసరాన్ని తగ్గించి, ప్రాథమిక వైద్య సేవలను గ్రామస్థాయిలోనే అందుబాటులోకి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు.ధర్మపురిలో నూతన ఆరోగ్య ఉప కేంద్రం అందుబాటులోకి రావడంతో స్థానిక ప్రజలకు ప్రాథమిక చికిత్సలు, ఆరోగ్య పరీక్షలు, వైద్య సలహాలు మరింత చేరువవుతాయని పేర్కొన్నారు. మహిళలు, గర్భిణులు, చిన్నారులు, వృద్ధులకు సకాలంలో వైద్య సేవలు అందేలా

తరువాయి 2వ పేజీలో...

ఎల్‌నినోపై అప్రమత్తం!

మొదటి పేజీ తరువాయి...

ఇలాంటి పరిస్థితుల్లో విద్యుత్ డిమాండ్ మరింత పెరిగింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, విద్యుత్ శాఖ అధికారులు సమర్థంగా పనిచేస్తున్నారు" అని సీఎం పేర్కొన్నారు.

చేతికొచ్చిన పంట ఎండిపోకూడదు... మరో 20 రోజుల్లో వానాకాలం పంటలు కోతకు వస్తాయని సీఎం తెలిపారు. రైతుల చేతికొచ్చిన పంట ఎండిపోకుండా ఉండేందుకు అవసరమైన విద్యుత్‌ను మార్కెట్‌లో ఎంత ధరకు లభించినా కొనుగోలు చేసి సరఫరా చేస్తున్నామని చెప్పారు. రైతులు మనోధైర్యం కోల్పోవద్దని భరోసా ఇచ్చారు. దేశంలోని కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలు కూడా విద్యుత్ కొరతను ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ఉత్పత్తి సామర్థ్యం ఉన్న రాష్ట్రాల నుంచి విద్యుత్‌ను తీసుకుని, మిగిలిన రాష్ట్రాలకు తక్కువ ధరకు అందించేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని కోరారు.

209 టీఎంసీలే అందుబాటులో

నీటి నిల్వల పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. కృష్ణా బేసిన్‌లో 72 శాతం, గోదావరి బేసిన్‌లో 40 శాతం నీటి నిల్వలు తక్కువగా ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలో 23 శాతం లోటు వర్షపాతం నమోదైందన్నారు. రిజర్వాయర్లు వట్టిపోయే దశకు చేరుకున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం 460 టీఎంసీలు అందుబాటులో ఉండాల్సిన పరిస్థితిలో కేవలం 209 టీఎంసీల నీరు మాత్రమే ఉందన్నారు. ఈ నీటిని సాగుకు వినియోగిస్తే నారుమళ్లకే పరిమితమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందువల్ల అందుబాటులో ఉన్న నీటిని అత్యంత పొదుపుగా వినియోగించాలని సూచించారు. "దేనినైనా కొనుగోలు చేయవచ్చు. కానీ నీళ్లను కొనుక్కోలేం. అందుబాటులో ఉన్న నీటిని కాపాడుకోవాలి. చుక్క చుక్కను ఆదా చేసుకోవాలి" అని సీఎం పిలుపునిచ్చారు.

యాసంగిలో వరి సాగు తగ్గించండి

తెలంగాణలో వరి సాగు విస్తీర్ణం అధికంగా ఉందని సీఎం తెలిపారు. ప్రస్తుతం 56 లక్షల ఎకరాల్లో వరి సాగవుతుండగా, 13 లక్షల ఎకరాల్లో వరి కాకుండా ఇతర పంటలు సాగు చేస్తున్నారని చెప్పారు. రానున్న యాసంగిలో వరి సాగును తగ్గించుకోవాలని రైతులను కోరారు. తప్పుడు ప్రచారాలను నమ్మి వరి సాగు చేస్తే నారుమడి దశలోనే పంట ఎండిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. నీరు, విద్యుత్ కొరత కారణంగా మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లపై కూడా తీవ్ర భారం పడే అవకాశం ఉందన్నారు.

తాగునీటికే తొలి ప్రాధాన్యం

రాష్ట్రంలోని సుమారు 24 వేల గ్రామాలకు తాగునీరు అందించాల్సి ఉందని సీఎం తెలిపారు. ప్రస్తుతం తాగునీటి పరిస్థితే క్లిష్టంగా మారుతోందన్నారు. రిజర్వాయర్లలో ఉన్న నీటిని ప్రస్తుతానికి అత్యంత పొదుపుగా వినియోగించాలని ఆదేశించారు. తాగునీటికి ప్రాధాన్యం ఇవ్వాలని, సాగునీటిని దుబారా చేయవద్దని సూచించారు. వాహనాలు, ఇతర అవసరాల కోసం నీటిని వృథా చేయకుండా ప్రజలు సహకరించాలని కోరారు.

పశువులనూ కాపాడాలి... ఎల్‌నినో ప్రభావంతో పశువులకు తాగునీరు, పశుగ్రాసం కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. పశువులకు నీరు, మేత అందకపోతే తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. వాతావరణ మార్పుల కారణంగా తలెత్తే ఆరోగ్య సమస్యలపై వైద్య, ఆరోగ్య శాఖను కూడా అప్రమత్తం చేసినట్లు తెలిపారు.

ఉపాధి హామీ పనులకు ప్రాధాన్యం

కరువు పరిస్థితుల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పించేందుకు ఉపాధి హామీ పథకం కింద విస్తృతంగా పనులు చేపట్టనున్నట్లు సీఎం తెలిపారు. గత ఏడాది ఇదే సమయంలో సుమారు 25 వేల మంది ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటే, ప్రస్తుతం రెండున్నర లక్షల మంది పనుల్లో ఉన్నారని వివరించారు. చెరువులు, కుంటల మరమ్మతులకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. నీటి సంరక్షణకు ఉపయోగపడే పనులను పెద్దఎత్తున చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

కేంద్రం ఉదారంగా ఆదుకోవాలి

వానాకాలంలో నష్టపోయిన రైతులతో పాటు వచ్చే సీజన్‌లో పంట సాగు చేయలేక నష్టపోయే రైతులను కూడా కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని సీఎం కోరారు. కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం నిధులతో అమలు చేసే పథకాల ద్వారా రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రం నుంచి ఎంత మేర సహాయం పొందాలనే అంశంపై అధికారులు సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

అఖిలపక్షాన్ని ఢిల్లీకి... ఎల్‌నినో పరిస్థితిపై దసరా తర్వాత అఖిలపక్ష సమావేశం నిర్వహించి అన్ని రాజకీయ పార్టీలకు పరిస్థితిని వివరిస్తామని రేవంత్‌రెడ్డి తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి నాయకత్వంలో అఖిలపక్ష ప్రతినిధులను ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్ర హోంశాఖ మంత్రి, ఇతర కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రానికి అవసరమైన సహాయంపై చర్చిస్తామని చెప్పారు. ప్రతిపక్షాలు, కార్మిక సంఘాలు, ఇతర వర్గాలతో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామన్నారు.

మీడియా సహకారం అవసరం

ప్రకృతి విపత్తును ఎదుర్కోవడంలో మీడియా సహకారం వంద శాతం అవసరమని సీఎం అన్నారు. ప్రభుత్వ సమాచారాన్ని ప్రజలకు చేరవేసేందుకు మీడియా కోసం ప్రత్యేక నోడల్ అధికారిని నియమిస్తామని, టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కళాజాతాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. సీనియర్ జర్నలిస్టులు, నిపుణులు ఎల్‌నినో ప్రభావంపై ప్రజలకు అవగాహన కలిగించేలా వ్యాసాలు రాయాలని కోరారు. సినీ నటుడు విజయ్ దేవరకొండ ఇప్పటికే ఎల్‌నినోపై ప్రజలకు విజ్ఞప్తి చేశారని, మరింత మంది సినీ నటులు, క్రీడాకారులు, కళాకారుల సహకారం తీసుకుంటామని తెలిపారు.

రాజకీయాలకు అతీతంగా కలిసి రావాలి... కోవిడ్ సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రాలు, రాజకీయ పక్షాలు కలిసి పనిచేసిన విషయాన్ని సీఎం గుర్తుచేశారు. అప్పట్లో విధానాలు, రాజకీయ జెండాలు పక్కనపెట్టి సంక్షోభాన్ని ఎదుర్కొన్నామని తెలిపారు. అదే స్ఫూర్తితో ప్రస్తుతం అన్ని రాజకీయ పార్టీలు, ప్రతి పౌరుడు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఇది ప్రభుత్వానికి మాత్రమే సంబంధించిన సమస్య కాదని, ప్రతి ఒక్కరి సమస్యగా భావించి కలిసి కట్టుగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. "ఎల్‌నినోను ఎదుర్కోవడంలో తెలంగాణ ప్రజలు, రైతులు ప్రభుత్వానికి అండగా నిలవాలి. అందరి సమస్యను అందరం కలిసి విజయవంతంగా ఎదుర్కోవాలి. ఈ సమస్యను సమర్థంగా ఎదుర్కొంటామన్న సంపూర్ణ విశ్వాసం నాకు ఉంది" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

అంబర్‌పేట్ తాసిల్దార్ కార్యాలయంలో

బ్రోకర్లకు రెడ్ కార్పెట్

మొదటి పేజీ తరువాయి...

సామాన్యులపై చీదరింపులు.. గాంద్రింపులు:

పలు పనుల నిమిత్తం తాసిల్దార్ కార్యాలయానికి వస్తున్న సామాన్య ప్రజలు తమ సమస్యల గురించి అధికారులను, సిబ్బందిని ప్రశ్నిస్తే కనీస మర్యాద లేకుండా ప్రవర్తిస్తున్నట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే.. నిర్లక్ష్య సమాధానాలు, చీదరింపులు, గాంద్రింపులతో ఎదురుదాడికి దిగుతున్నారు" అని స్థానికులు పేర్కొంటున్నారు. రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిరిగినా పనులు కావడం లేదని, అదే బ్రోకర్ల ద్వారా వస్తే నిమిషాల్లో పనులు ముగుస్తున్నాయని ఆరోపిస్తున్నారు.

మారని సిబ్బంది తీరు: ప్రభుత్వాలు మారుతున్నా, ఉన్నతాధికారులు ఎన్ని హెచ్చరికలు జారీ చేస్తున్నా అంబర్పేట్ రెవెన్యూ సిబ్బంది తీరులో ఎలాంటి మార్పు రాకపోవడం విడ్డూరంగా మారిందని స్థానికులు విమర్శిస్తున్నారు. కార్యాలయంలో ఏ పని కావాలన్నా ఆమ్యామ్యాలు లేదా బ్రోకర్ల అండ ఉండాల్సిందేననే పరిస్థితి నెలకొందని స్థానికుల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వెలువెత్తుతున్నాయి.

ఉన్నతాధికారులు దృష్టి సారించాలి:

అంబర్పేట తాసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్న ఈ అక్రమ వసూళ్లు, బ్రోకర్ల హవాపై ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని, కార్యాలయంలో పారదర్శకత పెంచాలని కోరుతున్నారు

బతుకమ్మ తెలంగాణ సాంస్కృతిక వైభవానికి,

సంప్రదాయాలకు ప్రతీక

మొదటి పేజీ తరువాయి...

కలిసి పాల్గొని, గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరికీ సుఖసంతోషాలు, శాంతి, ఆరోగ్యం, సమృద్ధి కలగాలని అమ్మవారిని ప్రార్థించారు.

ఈ సందర్భంగా గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ ... పూలతో అలంకరించిన బతుకమ్మ ప్రకృతి సౌందర్యానికి, జీవన వైభవానికి, మానవాళికి ప్రకృతితో ఉన్న విడదీయరాని అనుబంధానికి ప్రతిబింబమని అన్నారు. ప్రకృతిని పరిరక్షించడం, సహజ వనరులను గౌరవించడం, పర్యావరణం పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించడం వంటి విలువలను ఈ పండుగ చాటిచెబుతుందని తెలిపారు. బతుకమ్మ మహిళల సృజనాత్మకతకు, ఆత్మగౌరవానికి, సామాజిక భాగస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. జానపద గీతాలు, కళలు, సంప్రదాయ ఆచారాల ద్వారా తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని సజీవంగా నిలుపుతున్న మహిళల పాత్ర ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ అమూల్యమైన వారసత్వాన్ని పరిరక్షించి, భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు.

ప్రకృతి పరిరక్షణ, మహిళా సాధికారత, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ, సామాజిక సామరస్యానికి ప్రాధాన్యమిస్తూ తెలంగాణ పురోగతి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని గవర్నర్ పిలుపునిచ్చారు. బతుకమ్మ పండుగ ప్రజల మధ్య ప్రేమాభిమానాలు, ఐక్యతను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.

వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

లోక్‌భవన్‌లో నిర్వహించిన వేడుకల్లో సుమారు 400 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు . తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు , లోక్‌భవన్ మహిళా ఉద్యోగులు , వారి కుటుంబ సభ్యులు ఉన్నారు. గౌరీదేవి ప్రతిరూపాల చుట్టూ మహిళలంతా చేరి, చప్పట్లు కొడుతూ, లయబద్ధంగా ఉయ్యాల పాటలు పాడుతూ, నృత్యాలు చేశారు. కోలాటాల కోలాహలంతో అమ్మవారికి నీరాజనాలు పట్టారు. కుటుంబ క్షేమాన్ని కాంక్షిస్తూ, తమ సౌభాగ్యాన్ని నిండు నూరేళ్లు కాపాడమంటూ ఆ తల్లిని మనసారా వేడుకున్నారు. అనంతరం బతుకమ్మలను గవర్నర్ సతీమణి శ్రీమతి జానకి శుక్లా, మహిళా ఉద్యోగినులు లోక్ భవన్ లోని కొలనులో నిమజ్జనం చేశారు. కోలాట బృందాల సందడి, బతుకమ్మ పాటల మధురిమతో లోక్ భవన్ ప్రాంగణం పండుగ కళను సంతరించుకోనుంది.

రంగురంగుల విద్యుత్ దీపాల వెలుగుల్లో... లోక్ భవన్ బతుకమ్మ పండుగ వేళ లోక్ భవన్ రంగురంగుల విద్యుత్ దీపాల అలంకరణలతో జిగేల్‌మంటూ వెలిగిపోయింది. పూల పండుగైన బతుకమ్మకు ఈ విద్యుత్ కాంతులు అదనపు శోభను ఇచ్చాయి. వేడుకల్లో గవర్నర్ సంయుక్త కార్యదర్శి శ్రీ శశికిరణ్ కోమండూర్ , ఉప కార్యదర్శి పల్లవి , ప్రెస్ సెక్రెటరీ మామిండ్ల దశరథం ,అధికారులు , ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పేదోడికి వైద్యం అందుబాటులోకి తేవడమే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...

వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వ్యాధులను ముందుగానే గుర్తించి నివారించేందుకు ప్రజలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు చిల్డ్రన్ పార్కులు దోహదపడతాయని మంత్రి తెలిపారు. పిల్లలు ఆటపాటలతో ఆనందంగా గడిపేందుకు, ఆరోగ్యకరమైన వాతావరణంలో ఎదిగేందుకు పార్కులు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. పార్కులు, ఓపెన్ జిమ్‌లను పరిశుభ్రంగా, సురక్షితంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజలు నిత్యం వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, యువతతో పాటు అన్ని వయస్సుల వారు ఓపెన్ జిమ్‌లను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని మంత్రి స్పష్టం చేశారు. తాగునీటి పైపులైన్ల ప్రారంభంతో స్థానికంగా నీటి సరఫరా మెరుగుపడుతుందని తెలిపారు. సరఫరాలో అంతరాయాలు లేకుండా, పైపులైన్ల నిర్వహణపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యం, పారిశుద్ధ్యం, తాగునీరు, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ధర్మపురిలో నూతనంగా అందుబాటులోకి వచ్చిన ఆరోగ్య ఉప కేంద్రం, చిల్డ్రన్ పార్క్, ఓపెన్ జిమ్, తాగునీటి పైపులైన్ల ద్వారా ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందుతాయని తెలిపారు. ఆరోగ్య ఉప కేంద్రంలో వైద్య సేవలు సకాలంలో అందేలా సిబ్బంది విధులు నిర్వహించాలని, గ్రామస్థులకు ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని సూచించారు. పార్క్, ఓపెన్ జిమ్‌లను పరిశుభ్రంగా నిర్వహించడంతో పాటు, తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, డీఎంహెచ్ఓ సుజాత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్, మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మండల తహసీల్దార్, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

మొదటి పేజీ తరువాయి...

హైదరాబాద్ పెట్టుబడులకు అత్యంత సురక్షితమైన, అనుకూలమైన గమ్యస్థానం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలి" అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. సమాఖ్య చాంబర్ ఆఫ్ కామర్స్‌కు తాను గార్డియన్‌గా వ్యవహరిస్తానని, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి దోహదపడే పారిశ్రామికవేత్తలకు అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. హైటెక్స్‌లో నిర్వహించిన సమాఖ్య చాంబర్ ఆఫ్ కామర్స్ గ్లోబల్ బిజినెస్ మీట్-2026లో ఆయన మాట్లాడుతూ, సంపద సృష్టికర్తలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులను సింగిల్ విండో విధానం ద్వారా అందించడంతోపాటు, పారిశ్రామిక పార్కుల ద్వారా భూమి, అవసరమైన విద్యుత్, నీటి సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. శాంతిభద్రతలు, మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, అనుకూలమైన వ్యాపార వాతావరణం హైదరాబాద్‌ను పెట్టుబడులకు అత్యంత అనువైన గమ్యస్థానంగా నిలుపుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణలో పరిశ్రమల స్థాపనకు అనేక అనుకూలతలు ఉన్నాయని ఉప ముఖ్యమంత్రి వివరించారు. దేశంలో భౌగోళికంగా అనువైన ప్రాంతంలో ఉండటం, పారిశ్రామిక అవసరాలకు తగిన భూమి అందుబాటులో ఉండటం, మెరుగైన మౌలిక సదుపాయాలు, విద్యాసంస్థల ద్వారా అభివృద్ధి చెందిన నైపుణ్యవంతమైన మానవ వనరులు రాష్ట్రానికి ప్రధాన బలాలని అన్నారు. హైదరాబాద్ వాతావరణం, బహుభాషా సంస్కృతి, వివిధ ప్రాంతాల ప్రజలను ఆదరించే సంప్రదాయం కూడా పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉంటాయని చెప్పారు. ప్రాచీన కాలం నుంచి హైదరాబాద్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యాపారులను, పెట్టుబడిదారులను ఆకర్షిస్తోందని, మారుతున్న ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం మరిన్ని పెట్టుబడులను తీసుకురావడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని వివరించారు.

మూడు ప్రాంతాలుగా అభివృద్ధి ప్రణాళిక

హైదరాబాద్ పరిసర ప్రాంతాల అభివృద్ధికి కోర్ అర్బన్ రీజియన్ (కోర్), పెరి అర్బన్ రీజియన్ (ప్యూర్), రూరల్ అగ్రికల్చర్ రీజియన్ (రేర్) విధానాల ద్వారా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. కోర్ అర్బన్ ప్రాంతంలో ఐటీ, మౌలిక సదుపాయాలు, సేవారంగానికి ప్రాధాన్యమిస్తామని చెప్పారు. పెరి అర్బన్ ప్రాంతంలో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక క్లస్టర్లను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. ఔటర్ రింగ్ రోడ్డు, భవిష్యత్తులో నిర్మించనున్న రీజినల్ రింగ్ రోడ్డు మధ్య ప్రాంతాన్ని అనుసంధానిస్తూ రేడియల్ రోడ్ల అభివృద్ధికి చర్యలు చేపట్టామని తెలిపారు. ఇప్పటికే 21 రేడియల్ రోడ్లకు సంబంధించి మంజూరు, రూపకల్పన ప్రక్రియ చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ రహదారుల అనుసంధానంతో ఫార్మా, బయోటెక్నాలజీ, విద్య, సాఫ్ట్‌వేర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి రంగాలకు ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లను అభివృద్ధి చేసే అవకాశం ఏర్పడుతుందని వివరించారు. రూరల్ అగ్రికల్చర్ రీజియన్‌లో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను పెద్దఎత్తున ప్రోత్సహించేందుకు అవసరమైన వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక వనరులకు విలువ జోడించే పరిశ్రమలు ఏర్పాటు కావడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని పేర్కొన్నారు.

సంపద సృష్టిలో పారిశ్రామికవేత్తలదే కీలక పాత్ర

మారుతున్న ఆర్థిక పరిస్థితుల్లో సంపద సృష్టికి వ్యవసాయంతోపాటు పరిశ్రమలు, సేవారంగం కీలకంగా మారాయని ఉప ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ)లో వ్యవసాయ రంగం వాటా సుమారు 16 శాతం ఉండగా, పరిశ్రమలు, సేవారంగం కలిపి ఆర్థిక వ్యవస్థకు ప్రధానంగా దోహదపడుతున్నాయని వివరించారు. సేవారంగం వాటా సుమారు 65 శాతంగా ఉందని, పారిశ్రామిక రంగం కూడా ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు.

ఫార్మా, కోర్ ఇండస్ట్రీలు, ఆక్వా, ఎగుమతులు, దిగుమతులు, ఐటీ, పారిశ్రామిక మౌలిక సదుపాయాలు వంటి విభిన్న రంగాల్లో ఉన్న వ్యాపారవేత్తలు రాష్ట్ర ఆర్థిక ప్రగతికి మరింతగా తోడ్పడాలని పిలుపునిచ్చారు. సంపద సృష్టించేవారికి ప్రతి రాష్ట్రం, ప్రతి సమాజం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. పారిశ్రామికవేత్తలు ఎదగడంతోపాటు రాష్ట్రానికి ఉపాధి, పెట్టుబడులు, ఆదాయం పెరగడానికి దోహదపడాలని ఆకాంక్షించారు.

పరిశ్రమలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

సమాఖ్య చాంబర్ ఆఫ్ కామర్స్‌కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సహా రాష్ట్ర మంత్రివర్గం మొత్తం పెట్టుబడిదారులకు అవసరమైన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. పరిశ్రమల స్థాపనలో ఎదురయ్యే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. పెట్టుబడులకు అవసరమైన అనుమతులు, భూమి, విద్యుత్, నీరు వంటి సదుపాయాల కల్పనలో ప్రభుత్వ సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. రాజకీయాలు, వ్యాపారం, సినీ పరిశ్రమ, వ్యవసాయం, ఐటీ, ఏరోస్పేస్, రక్షణ రంగం తదితర అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడుతుందని చెప్పారు.

సంపద కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతం కాకుండా, అభివృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు అందాలని ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. పారిశ్రామికవేత్తలు తమ అనుభవం, పరిజ్ఞానాన్ని ఇతర వర్గాలతో పంచుకోవాలని, కొత్తగా వ్యాపారాలు ప్రారంభించాలనుకునే వారికి మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. సమాఖ్య వంటి సంస్థల ద్వారా ఈ తరహా కార్యక్రమాలకు వేదికలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

బీసీల సమస్యల పరిష్కారానికి

రాజ్యాధికారమే మార్గం

మొదటి పేజీ తరువాయి...

గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 33 శాతం నుంచి 23 శాతానికి తగ్గించిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సైతం బీసీ రిజర్వేషన్లను 19 శాతానికి తగ్గించిందని తీన్మార్ మల్లన్న ఆరోపించారు. బీసీలకు 60 శాతం వాటా దక్కాలని, ఎస్సీ, ఎస్టీలతో కలిపి ఆయా వర్గాలకు 90 శాతం వాటా లభించాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీలు రాజకీయంగా అధికారంలోకి వచ్చినప్పుడే తమ సమస్యలకు సరైన పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.

బీసీల సంక్షేమ నిధులపై ప్రశ్నలు

బీసీల సంక్షేమం కోసం రూ.20 వేల కోట్లు ఖర్చు చేశామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, ఆ నిధులను ఎక్కడ, ఏయే పథకాల కింద ఖర్చు చేశారో స్పష్టంగా చూపడం లేదని అయన విమర్శించారు. బీసీ విద్యార్థుల ఫీజుల కోసం కేటాయించిన రూ.1,600 కోట్లకు సంబంధించిన అంశాలను ప్రస్తావిస్తూ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, కల్యాణలక్ష్మి పథకాలకు సంబంధించిన నిధుల విషయంలోనూ అవకతవకలు జరిగాయని, నిధులు దారి మళ్లించారని ఆరోపించారు.

బీసీలంతా ఐక్యంగా పోరాడాలి

తనపై మూడుసార్లు హత్యాయత్నాలు జరిగాయని తీన్మార్ మల్లన్న ఈ సందర్భంగా పేర్కొన్నారు. బీసీల హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు. బీసీలు కులాలవారీగా విడిపోకుండా ఐక్యంగా ఉండాలని, విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం, ఆర్థిక అభివృద్ధి రంగాల్లో తమ హక్కులను సాధించుకోవడానికి సమష్టిగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. బీసీలకు న్యాయం జరగాలంటే రాజకీయ చైతన్యంతో పాటు రాజ్యాధికార సాధనకు కృషి చేయాలని ఆయన అన్నారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన తగిన ప్రాతినిధ్యం, సంక్షేమ పథకాల అమలు, నిధుల వినియోగంలో పారదర్శకత ఉండాలని పేర్కొన్నారు బీసీల హక్కులు, రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు, రాజకీయ ప్రాతినిధ్యం తదితర అంశాలపై తీన్మార్ మల్లన్న తన అభిప్రాయాలను వెల్లడించారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును ప్రక్షాళన చేస్తాం

మొదటి పేజీ తరువాయి...

పరిష్కార ప్రక్రియను ప్రక్షాళన చేయడంతో పాటు, ఏళ్ల తరబడి ఒకే చోట తిష్టవేసిన అధికారులను త్వరలోనే బదిలీ చేస్తామని తెలిపారు. కార్మికుల సంక్షేమానికి సంబంధించిన ప్రతి రూపాయి సక్రమంగా వినియోగమయ్యేలా పటిష్ఠమైన వ్యవస్థను రూపొందిస్తామన్నారు. సచివాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. కార్మిక శాఖలో క్లెయిమ్‌ల ప్రాసెసింగ్‌లో అవకతవకలు జరిగినట్లు గుర్తించిన వెంటనే ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని తెలిపారు. ప్రాథమిక ఆధారాల మేరకు ఇద్దరు అధికారులను ఇప్పటికే సస్పెండ్ చేశామని, వ్యవహారంపై సమగ్ర విజిలెన్స్ విచారణకు ఆదేశించామని వెల్లడించారు. విచారణలో ఎవరిపాత్ర బయటపడినా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కార్మికుల పరిహార క్లెయిమ్‌ల పరిష్కారంలో పారదర్శకత లోపించడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని మంత్రి తెలిపారు. బోగస్ పత్రాలు, నకిలీ మరణ ధ్రువీకరణ పత్రాల ఆధారంగా అక్రమంగా క్లెయిమ్‌లు పొందినట్లు ఆరోపణలు రావడంతో 2018 నుంచి ఇప్పటివరకు నమోదైన అన్ని రకాల క్లెయిమ్‌లను సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించినట్లు చెప్పారు. జాయింట్ లేబర్ కమిషనర్ స్థాయిలో ప్రాథమిక విచారణ జరిపి ఇద్దరు అధికారులపై చర్యలు తీసుకున్నామని వివరించారు. దాని ఆధారంగా విజిలెన్స్ విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. విజిలెన్స్ నివేదిక నెల, రెండు నెలల్లో వచ్చే అవకాశం ఉందని, నివేదిక అందిన వెంటనే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. తప్పు చేసిన అధికారులు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. క్లెయిమ్‌ల పరిశీలన, పరిహారం మంజూరు, చెల్లింపుల బాధ్యత సంబంధిత కార్మిక శాఖ అధికారులదేనని మంత్రి తెలిపారు. బోర్డులోని విధానాలను సమీక్షించి, అక్రమాలకు ఆస్కారం లేకుండా ప్రక్రియలను మరింత పటిష్ఠం చేస్తామన్నారు. వివిధ సంస్థలు, నిర్మాణదారుల నుంచి వసూలు కావాల్సిన వందల కోట్ల రూపాయల లేబర్ సెస్సును నిబంధనల ప్రకారం పెనాల్టీలతో సహా వసూలు చేస్తామని వెల్లడించారు. తన సిఫారసు లేఖ ఆధారంగా కార్మికుల పరిహార క్లెయిమ్ మంజూరైనట్లు ఒక పత్రికలో వచ్చిన కథనాలు అవాస్తవమని మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులను ఆశ్రయించడం సహజమని, సంబంధిత అధికారులకు నిబంధనల ప్రకారం పరిశీలించాలని సూచించడం సాధారణ విధానమని చెప్పారు. తన వద్దకు వచ్చిన దరఖాస్తుపై నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని మాత్రమే సూచించానని వివరించారు. అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఉండటంతో ఆ దరఖాస్తును తిరస్కరించారని, దరఖాస్తుదారుడికి ప్రభుత్వం నుంచి ఎలాంటి పరిహారం చెల్లించలేదని తెలిపారు. చెల్లింపే జరగనప్పుడు తన సిఫారసుతో క్లెయిమ్ మంజూరైనట్లు ప్రచారం చేయడం సరికాదన్నారు. వాస్తవాలను నిర్ధారించుకున్న తర్వాతే వార్తలు ప్రచురించాలని మీడియాకు విజ్ఞప్తి చేశారు. సింగరేణి సంస్థ పరిస్థితిపై బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం విడ్డూరంగా ఉందని మంత్రి అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో సింగరేణిలో ఉద్యోగుల సంఖ్య లక్ష నుంచి 38 వేలకు పడిపోయిందని, దాదాపు 62 వేల ఉద్యోగాలు తగ్గిపోయాయని అన్నారు. ఆ పదేళ్లలో ఒక్క కొత్త బొగ్గు గని కూడా సంస్థకు రాలేదని పేర్కొన్నారు. బొగ్గు గనుల వేలం చట్టానికి పార్లమెంట్‌లో అనుకూలంగా ఓటేసింది బీఆర్ఎస్ ఎంపీలేనని మంత్రి గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలకు గనులు కేటాయించే అవకాశాలపై కేంద్ర ప్రభుత్వం లేఖ రాసినా అప్పటి ప్రభుత్వం స్పందించలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో వేలంలో పాల్గొని ఆర్కేఓసీ మైన్, తాడిచర్లలో మరో గనిని సింగరేణికి దక్కేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. కొత్త గనుల ఏర్పాటు ద్వారా బొగ్గు ఉత్పత్తి పెరగడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. సంస్థ భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని పెట్టుబడులు పెట్టడం అత్యవసరమని, సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ విస్తరణకు అవసరమైన నిధులను క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ కింద కేటాయించడం సంస్థ దీర్ఘకాలిక ప్రయోజనాల కోసమేనని వివరించారు.

గోవధ కోసం తరలిస్తున్న 8 గోవులను పట్టుకున్న బీజేపీ నాయకులు

- గోవులను సురక్షితంగా గోశాలకు తరలింపు



ప్రజాకలం ప్రతినిధి ఎటపాక, అక్టోబర్ 15: గోవధ కోసం అక్రమంగా తరలిస్తున్న ఎనిమిది గోవులను ఎటపాక బీజేపీ నాయకులు పట్టుకొని, వాటిని సురక్షితంగా గోశాలకు తరలించారు. పోలవరం జిల్లా ఎటపాక మండలం ఎర్రబోరు గ్రామంలో గోవులను తరలిస్తున్న విషయాన్ని గుర్తించిన బీజేపీ యువ మోర్చా మండల అధ్యక్షుడు బానోతు సాయికుమార్ వాటిని పట్టుకున్నారు. అనంతరం గోవులకు ఎలాంటి హాని కలగకుండా తెలంగాణ రాష్ట్రంలోని నర్సాపురం గ్రామంలో ఉన్న చిన్న అరుణాచలం గోశాలకు తరలించారు. గోవులను సురక్షితంగా గోశాలకు తరలించేందుకు సహకరించిన గ్రామస్తులకు, పోలీసు శాఖ అధికారులకు బీజేపీ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గోవుల రక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు మూడే సతీష్ కుమార్ నాయక్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు జుట్టి నాగమణి, ఎర్రబోరు గ్రామస్తులు పాల్గొన్నారు.

పేదలకు కూటమి ప్రభుత్వం అండగా సీఎం రిలీఫ్ ఫండ్

- చల్లా కళ్యాణికి రూ.24 వేల ఆర్థిక సాయం మంజూరు

- జనసేన నాయకులు కొమ్ము వెంకటేష్ కృషి ఫలితం



ప్రజాకలం ప్రతినిధి ఎటపాక, అక్టోబర్ 15: పేద ప్రజలకు అండగా నిలుస్తూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తోందని కూటమి నాయకులు పేర్కొన్నారు. ఇందులో భాగంగా పోలవరం జిల్లా ఎటపాక మండలం కన్నాయిగూడెం గ్రామానికి చెందిన చల్లా కళ్యాణికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.24,000 ఆర్థిక సాయం మంజూరైంది. చల్లా కళ్యాణికి ఆర్థిక సాయం అందేలా జనసేన నాయకులు కొమ్ము వెంకటేష్ చేసిన కృషి ఫలించింది. దీంతో ఆర్థిక సాయం మంజూరు చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌కు, రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవికి చల్లా కళ్యాణి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అనారోగ్య పరిస్థితుల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, అర్హులైన వారికి ప్రభుత్వ సహాయం అందేలా కూటమి నాయకులు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు మారాసు గంగాధర్, టీడీపీ మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

యువతకు కలాం జీవితం ఆదర్శం

ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు



నాగర్‌కర్నూల్, అక్టోబర్ 15 (ప్రజా కలం):భారతరత్న, మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 1931 అక్టోబర్ 15న తమిళనాడులోని రామేశ్వరంలో నిరుపేద కుటుంబంలో జన్మించారని తెలిపారు. చిన్నతనంలోనే పేపర్ బాయ్‌గా పనిచేస్తూ కుటుంబానికి చేదోడువాదోడుగా ఉంటూనే విద్యాభ్యాసాన్ని కొనసాగించారని పేర్కొన్నారు. పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర శ్రమతో ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశం గర్వించదగిన శాస్త్రవేత్తగా ఎదిగారని కొనియాడారు.

డీఆర్‌డీఓ, ఇస్రో సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహించిన కలాం భారత అంతరిక్ష, రక్షణ రంగాల అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. అగ్ని, పృథ్వి వంటి క్షిపణుల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించి దేశ రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించారని పేర్కొన్నారు. ఈ సేవల కారణంగానే ఆయన మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు.యువతను ఉద్దేశించి కలాం అందించిన స్ఫూర్తిదాయక సందేశాలు నేటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని వక్తలు పేర్కొన్నారు. కలలు కనడం మాత్రమే కాకుండా వాటిని సాకారం చేసుకునేందుకు నిరంతరం కృషి చేయాలని ఆయన బోధించారని గుర్తుచేశారు. వైఫల్యాలకు భయపడకుండా లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని యువతకు స్ఫూర్తినిచ్చారని తెలిపారు.విద్యార్థుల పట్ల కలాం చూపిన ప్రేమ, వారి భవిష్యత్తు కోసం చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, దేశభక్తి, నైతిక విలువలను పెంపొందించేందుకు ఆయన చేసిన ప్రయత్నాలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఆయన జయంతి సందర్భంగా నిర్వహించే ప్రపంచ విద్యార్థుల దినోత్సవం యువతకు స్ఫూర్తినిచ్చే సందర్భమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటశెట్టి, మండల అధ్యక్షుడు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, కార్యదర్శి యుగంధర్ రెడ్డి, పాండు, వెంకట్ రెడ్డి, సాయిరెడ్డి, సుదర్శన్ గౌడ్, సంజీవ గౌడ్, పాండురంగయ్య, యాదగిరి తదితర విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి ఉన్నతికి ఉపాధ్యాయులు బాధ్యతగా పనిచేయాలి

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ అక్టోబర్ 15 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి విద్యాపరంగా ఉన్నత స్థాయికి చేరుకునేలా ఉపాధ్యాయులు బాధ్యతగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాశాఖపై నిర్వహించిన సుదీర్ఘ సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు, విద్యార్థుల క్రమం తప్పని హాజరుతోనే ప్రభుత్వ విద్యావ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థుల్లో నైపుణ్యాలు, విషయ పరిజ్ఞానం, అవగాహన సామర్థ్యాలను పెంపొందించేలా బోధన కొనసాగించాలని సూచించారు. తరచూ పాఠశాలకు గైర్హాజరవుతున్న విద్యార్థులను గుర్తించి, వారి తల్లిదండ్రులతో మాట్లాడి గైర్హాజరుకు గల కారణాలను తెలుసుకోవాలని, వారు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బోర్డు పరీక్షలకు విద్యార్థులను ఇప్పటి నుంచే స్పష్టమైన ప్రణాళికతో సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. నిర్దిష్ట గడువులోగా సిలబస్‌ను పూర్తి చేసి, ప్రతి సబ్జెక్టును విద్యార్థులు సులభంగా అర్థం చేసుకునే విధంగా బోధించాలని అన్నారు. విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ, పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతిరోజూ నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందేలా పర్యవేక్షించాలని తెలిపారు. పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రతి విద్యార్థికి ఆధార్ కార్డు ఉండేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

విద్యార్థుల కోసం 'అభ్యాస దీపిక' వెబ్‌సైట్ రూపకల్పనపై ప్రధానోపాధ్యాయుడికి అభినందన

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం 'అభ్యాస దీపిక' వెబ్‌సైట్‌ను రూపొందించిన ప్రధానోపాధ్యాయుడు మునిందర్ రాజును జిల్లా కలెక్టర్ అభినందించారు. గణితం తదితర సబ్జెక్టులను విద్యార్థులు సులభంగా అర్థం చేసుకునేలా పాఠాలు, మెళకువలు, అభ్యాస విధానాలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రత్యేక చొరవతో వెబ్‌సైట్‌ను రూపొందించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి దోహదపడే ఇలాంటి వినూత్న ఆలోచనలు, సాంకేతిక పరిజ్ఞాన ఆధారిత కార్యక్రమాలను మరింత మంది ఉపాధ్యాయులు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, ఎంఈఓలు, విద్యాశాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేదలకు వరం

- తులం బంగారం ఇవ్వకుంటే లక్ష 50 వేల రూపాయలు ఇవ్వండి

- చెక్కుల పంపిణి కార్యక్రమం లో ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్



నిర్మల్ అక్టోబర్ 15 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు పేదలకు వరమని ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ అన్నారు. గురువారం భైంసా పట్టణంలోని బృందావన్ గార్డెన్స్ లో 121 మందికి భైంసా పట్టణం, మండలం లోని ఆయా గ్రామాల వారికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. 69 మందికి కల్యాణ లక్ష్మి, 52 మందికి షాదీ ముబారక్ చెక్కులను అందించారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటినుండి ఇప్పటివరకు ఆరు దఫాలుగా చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని, లబ్ధిదారులకు ఆలస్యం చేయకుండా త్వరిత గతిన అందిస్తున్నామన్నారు. దసరా పండుగ ఉన్న నేపథ్యంలో పండుగ కంటే ముందే ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ ద్వారా లక్ష రూపాయలు అందిస్తున్నందుకు కృతజ్ఞతలు చెబుతూనే, ఎన్నికల్లో తులం బంగారం హామీ ఇచ్చారని, బంగారం ఇవ్వకున్నా ఈ పథకానికి లక్ష యాభై వేల రూపాయలకు పెంచాల్సిందిగా కోరారు. తులం బంగారం ఇవ్వలేకపోతున్నామని కేంద్ర ప్రభుత్వం వల్లే బంగారం ధరలు పెరిగాయని కాంగ్రెస్ నాయకుల మాటలు మాట్లాడడం అది అజ్ఞానమే అవుతుందన్నారు. డాలర్ విలువ ప్రకారం బంగారం ధర పెరుగుతుందన్నారు. గత పది సంవత్సరాల్లో ఎన్నడు లేని విధంగా పెద్ద మొత్తంలో రేషన్ కార్డులు ముఖ్యమంత్రి ఇచ్చిన మాట వాస్తవమేనని, కానీ అందులో ఒక్కొక్కరికి కేంద్ర ప్రభుత్వ వాటా ఐదు కిలోల బియ్యం అయితే, రాష్ట్ర ప్రభుత్వ వాటా ఒక కిలో బియ్యం అన్న విషయాన్ని గుర్తురెగాలన్నారు. తనకు ప్రజలే ముఖ్యమని, ప్రజా శ్రేయస్సును కోరే వారిని స్వాగతిస్తామన్నారు. మహాలక్ష్మి పథకం కింద నెలకు రెండున్నర వేలు ఇస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానం చేసిందని, ఆ మాటను నెరవేర్చుకొని ఆడపడుచులకు డబ్బులను పంపిణీ చేయాల్సిందిగా సూచించారు. భైంసా పట్టణం మండలంలో మరో 244 మంది దరఖాస్తులు చేసుకున్నారని, 144 మందికి త్వరలోనే చెక్కులు ఇవ్వరునట్లు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మోల్ల దత్తాత్రి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, భైంసా పట్టణ నాయకులు, సర్పంచ్ లు, కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు , పెద్ద మొత్తంలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి!

- సమ్మెకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు

- ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి: సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాస్



నాగర్‌కర్నూల్అక్టోబర్ 15 (ప్రజాకలం) :

జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగులను క్రమబద్ధీకరించి పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ఎన్‌హెచ్‌ఎం వైద్య సిబ్బంది చేపట్టిన సమ్మెకు ఆయన సంఘీభావం ప్రకటించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా వైద్య రంగంలో సేవలందిస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించకుండా నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, ఉద్యోగులతో చర్చలు జరిపి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల పోరాటానికి సీఐటీయూ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించి పర్మినెంట్ చేయాలని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రతి కేడర్ ఉద్యోగికి 100 శాతం గ్రాస్ వేతనం అందించాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. మూడేళ్లకోసారి బదిలీ చేసే విధానాన్ని రద్దు చేసి, బదిలీ అయిన ఉద్యోగులను పాత స్థానాల్లోనే కొనసాగించాలని, జీఓ 1195ను పునఃపరిశీలించాలని కోరారు. బదిలీ అయిన ఉద్యోగుల సర్వీసు వివరాలను స్టేట్ హెల్త్ సొసైటీ నుంచి సేకరించి వారికి రావాల్సిన ప్రయోజనాలను కల్పించాలని, ప్రతి నెల ఐదో తేదీలోపు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం ఐదు శాతం ఇంక్రిమెంట్‌తో పాటు ఎనిమిది శాతం లాయల్టీ బోనస్ అందించాలని, 2022 నుంచి పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించాలని కోరారు. మహిళా ఉద్యోగులకు కేడర్‌తో సంబంధం లేకుండా 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, ఉద్యోగులను తొలగించే సందర్భంలో వారి కుటుంబాలకు న్యాయం జరిగేలా పరిహారం లేదా ప్రత్యామ్నాయ ఉద్యోగావకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

పలువురు నాయకుల సంఘీభావం

ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులతో పాటు కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటికాశన్న, ఐకాస రాష్ట్ర ఉపాధ్యక్షుడు గౌస్ పాషా, సహాయ కార్యదర్శి కల్పన, జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణ, శ్రీనివాసులు, దేవుడు, వనజ, అరుణ, కృష్ణవేణి తదితరులు పాల్గొని ఉద్యోగుల సమ్మెకు మద్దతు తెలిపారు.

కలెక్టరేట్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

- పాల్గొన్న జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ అక్టోబర్ 15 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో గురువారం సాయంత్రం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా బతుకమ్మలకు పూజలు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో పూల బతుకమ్మలను పేర్చి, ఆయా శాఖల మహిళా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, వీరితో పాటుగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా లయబద్దంగా బతుకమ్మ ఆడారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ అంటే ప్రకృతి, వ్యవసాయం, రైతులతో మమేకం అయ్యి ఉంటుందని అన్నారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని చెప్పారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, రైతులు అన్ని సమస్యల నుంచి బయటపడాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరు రైతులకోసం ప్రార్థించాలని కోరారు. జిల్లా ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి ఈ సందర్భంగా బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ బతుకమ్మ వేడుకల్లో ఇన్ ఛార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, ఖజానా శాఖ అధికారి సరోజ, మహిళా శిశు సంక్షేమ అధికారి వినూత్న, ఉపాధి కల్పన శాఖ అధికారి విజయలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఎస్పీ దంపతుల ప్రత్యేక పూజలు

నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ దంపతులు



నాగర్‌కర్నూల్ అక్టోబర్ 15 (ప్రజా కలం): పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ దంపతులు గురువారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఎస్పీ దంపతులకు ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు బిల్లకంటి హరిబాబు, ఆలయ అధ్యక్షుడు మిడిదొడ్డి అంజయ్య ఆధ్వర్యంలో ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం అర్చకుడు జోషి పాండురంగ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎస్పీ దంపతులను శాలువాతో సత్కరించారు. అమ్మవారి ఆశీస్సులతో జిల్లా ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ పూజా కార్యక్రమంలో ఎస్సై వెంకట్రెడ్డి, పోలీసు సిబ్బంది, ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

అన్నారుగూడెంలో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య



తల్లాడ, అక్టోబర్ 15 (ప్రజాకలం న్యూస్):

తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో పలు కుటుంబాలను గురువారం సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన బలగాని మియా చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులు వీరనారాయణ, కేశవులు, దిలీప్ లను పరామర్శించి ధైర్యంగా ఉండాలని అభయం ఇచ్చారు. అనంతరం తాళ్లూరి ఈశ్వరమ్మ దశదిన కార్యక్రమానికి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె కుటుంబ సభ్యులు తాళ్లూరి బుల్లిరాములును పరామర్శించి పరామర్శించి ధైర్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, నాయకులు మదార్, ఇస్సపల్లి పిచ్చయ్య, కుటుంబ సభ్యులు ఉన్నారు.

ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో పారామెడికల్ డిప్లామా కోర్సుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

- ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. శంకర్

ఖమ్మం, అక్టోబర్ 15(ప్రజా కలం న్యూస్)

ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల నందు వివిధ పారామెడికల్ డిప్లామా కోర్సులలో ప్రవేశాల కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. టి. శంకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డిప్లామా ఇన్ అనేస్తేషియా టెక్నీషియన్ లో సీట్లు, డిప్లామా ఇన్ మెడికల్ ఇమేజింగ్ టెక్నీషియన్ లో సీట్లు ఉన్నాయని, కోర్సు వ్యవధి సంవత్సరాలని అన్నారు. ఈ కోర్సులకు మొదటి ప్రాధాన్యత బైపీసీ విద్యార్థులకు ఇవ్వబడుతుందని, తదుపరి ప్రాధాన్యత ఎంపీసీ, ఇతర అర్హులైన అభ్యర్థులకు కేటాయించబడుతుందని తెలిపారు. దరఖాస్తులు https://tgpmb.telangana.gov.in వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో చేసుకోవాలన్నారు. ఆన్లైన్ దరఖాస్తు పూర్తి చేసిన తరువాత, ఆ ప్రింటెడ్ పత్రాన్ని అవసరమైన ధ్రువపత్రాలతో జత చేసి ప్రభుత్వ వైద్య కళాశాల, ఖమ్మం కార్యాలయంలో సమర్పించవలసి ఉంటుందని, దరఖాస్తులు సమర్పించడానికి 24 అక్టోబర్ 2026 సాయంత్రం 5:00 గంటల వరకు చివరి గడువుగా నిర్ణయించబడిందని, మరిన్ని పూర్తి వివరాల కోసం https://gmckhammam.org వెబ్సైట్ను సందర్శించగలరని ఆ ప్రకటనలో ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.


ప్రజా కలం
శుక్రవారం, అక్టోబర్ 16, 2026

భారత్‌లో స్టార్‌లింక్ వివాదం

భారత్‌లో స్టార్‌లింక్ ఎంట్రీపై ఎలాన్ మస్క్ వ్యాఖ్యల కలకలం రేపుతున్నాయి. అంబానీపై విమర్శలు స్పెక్ట్రమ్ కేటాయింపులు, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి స్పందనలతో వివాదం ప్రారంభమయింది. ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్, భారత పారిశ్రామిక దిగ్గజం ముఖేష్ అంబానీల మధ్య నడుస్తున్న వాణిజ్య పోరు సరికొత్త రాజకీయ, సామాజిక రచ్చకు దారితీసింది. భారత ప్రజలపై తమ ఏకఛత్రాధిపత్యాన్ని కాపాడుకోవడానికి కొందరు ఒలిగార్క్‌లు స్టార్‌లింక్‌ను అడ్డుకుంటున్నారు.. భారత్‌కు నిజమైన బాస్ అంబానీయేనా? అంటూ ఎలాన్ మస్క్ ఎక్స్ వేదికగా విరుచుకుపడటంతో ఈ అంశం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అయితే, ఈ ఆరోపణలు కేవలం ఒక వ్యాపార పోటీకి ప్రతిరూపమా లేక దేశీయ నియంత్రణలు, భద్రతా ప్రమాణాలకు సంబంధించిన అంశమా అన్నది లోతుగా విశ్లేషించాల్సిన అవసరం ఉంది.స్టార్‌లింక్ అనేది ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ సంస్థ రూపొందించిన లో-ఎర్త్ ఆర్బిట్ ఉపగ్రహ నెట్‌వర్క్. సాంప్రదాయ ఫైబర్ లేదా సెల్ టవర్ల అవసరం లేకుండా, అంతరిక్షంలో ఉన్న వేలాది చిన్న ఉపగ్రహాల ద్వారా నేరుగా భూమిపై ఉన్న డిష్ రిసీవర్లకు హై-స్పీడ్ శాటిలైట్ ఇంటర్నెట్‌ను ఇది అందిస్తుంది. భౌగోళికంగా చేరుకోలేని కొండ ప్రాంతాలు, అడవులు , మారుమూల గ్రామాలకు ఇది ఇంటర్నెట్ సౌకర్యాన్ని కల్పిస్తుంది. భారత్‌లో ప్రవేశించేందుకు స్టార్‌లింక్ గత ఐదేళ్లుగా ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, వ్యాపార నిబంధనలు , స్పెక్ట్రమ్ కేటాయింపు పద్ధతులపై దేశీయ టెలికాం కంపెనీలైన రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్‌తో ప్రధాన విభేదాలు తలెత్తాయి.అసలు వివాదానికి ప్రధాన మూలం స్పెక్ట్రమ్ కేటాయింపు విధానం . అంతర్జాతీయ నిబంధనల ప్రకారం శాటిలైట్ స్పెక్ట్రమ్‌ను వేలం వేయకుండా పరిపాలనా ప్రాతిపదికన కేటాయించాలని మస్క్ వాదిస్తుండగా, దేశీయ స్పెక్ట్రమ్‌ను వేలం ద్వారా మాత్రమే కేటాయించాలని, అప్పుడే లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్ ఉంటుందని అంబానీ నేతృత్వంలోని జియో పట్టుబట్టింది. దీనికితోడు జాతీయ భద్రత, డేటా లోకలైజేషన్ అంశాలు ప్రధాన అవరోధాలుగా మారాయి. భారతీయుల డేటా దేశీయ సర్వర్లలోనే భద్రంగా ఉండాలని, భద్రతా ఏజెన్సీలు నిఘా పెట్టేలా శాటిలైట్ గేట్‌వేలను ఏర్పాటు చేయాలని కేంద్రం స్పష్టం చేసింది. మస్క్ ఆరోపణలను కేంద్ర నివేదికలు తీవ్రంగా ఖండించాయి. టెలికాం నియంత్రణలన్నీ పారదర్శకంగా, వివక్ష రహితంగా ఉన్నాయని, స్టార్‌లింక్‌తో పాటు ఇతర మూడు సంస్థలు కూడా ఒకే భద్రతా తనిఖీల దశలో ఉన్నాయని కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.ఈ వ్యాపార పోరు కాస్త రాజకీయ రంగు పులుముకుంది. మస్క్ వ్యాఖ్యలపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందిస్తూ.. వెల్‌కమ్ టూ ఇండియా ఎలాన్.. అసలు వ్యక్తి ఎవరో తెలిసే వరకు వేచి చూడండి అని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. దీనికి మస్క్ థాంక్యూ రాహుల్, ఇది నిజంగా ఆందోళనకరం అని బదులిచ్చారు. ఇక తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈ వివాదంపై స్పందిస్తూ, వినూత్న శాటిలైట్ ఇంటర్నెట్ సాంకేతికతను భారత్ ఆహ్వానించాలని, కొందరి పారిశ్రామిక ప్రయోజనాల కోసం అంతర్జాతీయంగా బ్రాండ్ ఇండియా ను బలహీనపరచకూడదని పేర్కొన్నారు. కాంగ్రెస్ శ్రేణులు దీనిని కేంద్ర ప్రభుత్వం, కార్పొరేట్ దిగ్గజాల బంధానికి నిదర్శనంగా విమర్శించగా, బిఆర్ఎస్, బిజెపి వర్గాలు భద్రతా నియంత్రణలను పక్కనబెట్టి విదేశీ సంస్థలకు కార్పెట్ పరిచే ప్రసక్తే లేదని స్పష్టం చేశాయి. ఈ మొత్తం వివాదంపై ముఖేష్ అంబానీ, రిలయన్స్ జియో వర్గాలు ఇప్పటివరకు ప్రత్యక్షంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. అయితే, జియో కూడా స్వయంగా అంతరిక్ష ఉపగ్రహ ఇంటర్నెట్ నెట్‌వర్క్‌ను సొంతంగా అభివృద్ధి చేసేందుకు బిలియన్ డాలర్ల ప్రణాళికలతో సిద్ధమవుతోంది. కాబట్టి, విదేశీ దిగ్గజమైన స్టార్‌లింక్ భారత్‌లోకి ముందే అడుగుపెడితే దేశీయ టెలికాం పరిశ్రమకు, ముఖ్యంగా 5ఉ వ్యాపారానికి గట్టి పోటీ ఎదురవుతుందనేది బహిరంగ రహస్యమే.నిబంధనలు తీరి స్టార్‌లింక్ భారత మార్కెట్లోకి వస్తే మారుమూల ప్రాంతాల్లో నెట్‌వర్క్ విప్లవం రావడం ఖాయం. అయితే డివైజ్ ధరలు, ప్లాన్ చార్జీలు సామాన్యుడికి అందుబాటులో ఉంటాయా లేదా అన్నది ప్రశ్నార్థకమే. ఎలాన్ మస్క్ చేసిన ఆరోపణలు కేవలం ఏకపక్ష వ్యాపార కోపంతో కూడుకున్నవా లేక విదేశీ పెట్టుబడులకు భారత నిబంధనలు కఠినంగా మారుతున్నాయా అనే దానిపై విస్తృత విశ్లేషణలు నడుస్తున్నాయి. జాతీయ భద్రత , డేటా రక్షణ విషయంలో రాజీ పడకుండానే, దేశీయ , అంతర్జాతీయ సంస్థలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా భారత టెలికాం రంగాన్ని ఆరోగ్యకరమైన పోటీ వైపు నడిపించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్న అభిప్రాయం ఎక్కువగా వినిపిస్తోంది. టెక్ దిగ్గజం, టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని, రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీని టార్గెట్ చేస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. "భారత ప్రధాన మంత్రి అంబానీ గారూ.." అంటూ సోషల్ మీడియాలో చేసిన పోస్టులు దుమారం రేపుతున్నాయి. భారత్‌లో తన స్టార్‌లింక్ శాటిలైట్ ఇంటర్నెట్ సేవలకు అనుమతులు లభించడంలో తీవ్ర జాప్యం జరుగుతుండటంపై అసహనం వ్యక్తం చేశారు. దేశీయ టెలికాం రంగాన్ని శాసిస్తున్న ముకేశ్ అంబానీ ప్రయోజనాల కోసమే తమకు అడ్డంకులు సృష్టిస్తున్నారని, ఇది ముమ్మాటికీ గుత్తాధిపత్యమేనని ఆరోపించారు. భారత్‌లో తన స్టార్ లింక్ ఇంటర్నెట్ సేవలకు అడ్డంకులు తొలగకపోవడంతో రిలయన్స్ అధినేతను, కేంద్రంలో అధికారంలో ఉన్న ఔఅం బీజేపీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని ఎలాన్ మస్క్ సంచలన ఆరోపణలు చేశారు. శాటిలైట్ స్పెక్ట్రమ్ కేటాయింపులు, భారత్‌లోకి స్టార్‌లింక్ ప్రవేశంపై రిలయన్స్ జియోతో వివాదం నడుస్తున్న సమయంలో ఎలాన్ మస్క్ పాత పోస్టులు షేర్ చేసి అటు కేంద్రంలోని బీజేపీని, ఇటు అంబానీని ఇరుకున పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు.తన ఆరోపణలకు బలం చేకూర్చేందుకు ఎలాన్ మస్క్ ఎక్స్ వేదికగా 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్', 'అల్ జజీరా' గతంలో రాసిన కథనాలను షేర్ చేశారు. ఎలక్టోరల్ బాండ్ల) ద్వారా రిలయన్స్ అనుబంధ సంస్థగా ప్రచారంలో ఉన్న 'క్విక్ సప్లై' కంపెనీ, అధికార బీజేపీకి రూ. 385 కోట్లు, శివసేన పార్టీకి రూ. 25 కోట్లు విరాళంగా ఇచ్చిందని ఆ కథనాల్లో కనిపిస్తుంది. బీజేపీకి అందిస్తున్న విరాళాల ద్వారానే రిలయన్స్ అధినేత అంబానీ మద్దతు పొందుతున్నారని మస్క్ ఆరోపించారు. అయితే, క్విక్ సప్లై కంపెనీ ఇండిపెండెంట్ సంస్థ అని, దాంతో తమకు ఎలాంటి సంబంధం లేదని రిలయన్స్ ఇదివరకే క్లారిటీ ఇచ్చింది.

మాలల హక్కుల కోసం నిరంతరం పోరాడుతా

మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కో-కన్వీనర్ చింతపల్లి శివశంకర్



నాగర్ కర్నూల్, అక్టోబర్ 13: తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ కమిటీలో రాష్ట్ర కో-కన్వీనర్‌గా తనకు అవకాశం కల్పించినందుకు జేఏసీ రాష్ట్ర చైర్మన్ చెరుకు రామ్ చందర్, వైస్ చైర్మన్ మంత్రి నరసింహయ్యలకు చింతపల్లి శివశంకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా మేడిపూర్ గ్రామానికి చెందిన తనపై నమ్మకంతో రాష్ట్రస్థాయి బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, మాల సామాజిక వర్గ అభ్యున్నతికి, హక్కుల సాధనకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. మాలల సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం, హక్కుల పరిరక్షణ కోసం సంఘం నాయకులు, కార్యకర్తలను కలుపుకొని ముందుకు సాగుతానని శివశంకర్ వెల్లడించారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ జాతి అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.

తాగునీటికి ప్రథమ ప్రాధాన్యత

అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి - ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి వి.పి. గౌతం
ఎల్‌నినో ప్రభావాలను ఎదుర్కొనేందుకు ముందస్తు, ప్రత్యామ్నాయ ప్రణాళికలపై సమీక్ష



మహబూబ్ నగర్
ప్రజా కలం ప్రతినిధి అక్టోబర్ 15:

ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో వాతావరణ మార్పులు, వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాల నేపథ్యంలో వాటిని ఎదుర్కొనేందుకు రూపొందించిన ముందస్తు, ప్రత్యామ్నాయ ప్రణాళికలపై ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రత్యేక అధికారి, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వి.పి. గౌతం సమీక్షించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ తాగునీటి సరఫరా, వ్యవసాయం, సాగునీరు, విద్యుత్ రంగాల్లో తలెత్తే సమస్యలను అధిగమించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ, నీటిపారుదల, విద్యుత్, భూగర్భ జలాలు, ఉద్యానవన, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులతో ఎల్‌నినో ప్రభావాలు, పంటల పరిస్థితి, నీటి లభ్యత, విద్యుత్ సరఫరా, ముందస్తు కార్యాచరణ, ప్రత్యామ్నాయ ప్రణాళికలపై జిల్లాల వారీగా సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా గౌతం మాట్లాడుతూ.. వర్షాకాలం ముగింపు దశకు చేరుకుంటున్న నేపథ్యంలో ఇప్పటివరకు నమోదైన వర్షపాతం, ఖరీఫ్ సాగు విస్తీర్ణం, పంటల పరిస్థితి, భూగర్భ జలమట్టాలను సమీక్షించి, రానున్న అవసరాలకు అనుగుణంగా చేపట్టాల్సిన చర్యలను చర్చించారు. రైతులు రబీ సీజన్‌కు సిద్ధమవుతున్నందున నీటి లభ్యత, సాగునీటి పరిస్థితులపై వాస్తవాలను వారికి వివరించాలని సూచించారు.

వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు

వచ్చే వేసవిలో మార్చి, ఏప్రిల్, మే నెలల్లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా రూపొందించిన ప్రణాళికలను సమీక్షించారు. వ్యవసాయం, సాగునీటి అవసరాలకు అధికంగా నీటిని వినియోగిస్తే తాగునీటి సరఫరాపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున తాగునీటికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నీటి నిల్వలు, భూగర్భ జలాల పరిస్థితి, భవిష్యత్తు అవసరాలను అంచనా వేసి ప్రత్యామ్నాయ నీటి వనరులను గుర్తించాలని తెలిపారు.

జూరాల, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలపై సమీక్ష

జూరాల ప్రాజెక్టులో ప్రస్తుత నీటి నిల్వలు, ఆయకట్టు పరిధిలో పంటల పరిస్థితి, సాగునీటి సరఫరాపై సమీక్షించారు. వారాబందీ పద్ధతిలో నీటిని విడుదల చేస్తున్నామని, వానాకాలం వంటలకు ఐదు తడుల నీరు అవసరమని, రానున్న రోజుల్లో తాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని, రబీ పంటలకు సాగునీరు అందించడం కష్టసాధ్యమని నీటిపారుదల శాఖ అధికారులు వివరించారు.కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం (కేఎల్ఐఎస్) పరిధిలో మూడు పంపుల నిర్వహణ, విద్యుత్ సరఫరా పరిస్థితులను సమీక్షించారు. ఒక పంపునకు 24 గంటలు, మిగతా రెండు పంపులకు 18 గంటల చొప్పున విద్యుత్ సరఫరా జరుగుతోందని అధికారులు వివరించారు. పంపుల నిర్వహణకు అవసరమైన విద్యుత్ సరఫరాపై సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని గౌతం సూచించారు. జూరాల ఆయకట్టు పరిధిలో అక్రమంగా మోటార్ల ద్వారా నీటిని వినియోగించడాన్ని అరికట్టేందుకు రెవెన్యూ, నీటిపారుదల, పోలీసు శాఖలు సంయుక్తంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

విద్యుత్ పొదుపు, ప్రత్యామ్నాయ పంటల సాగుపై సమీక్ష

జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గడం, గృహ అవసరాలకు విద్యుత్ వినియోగం పెరగడం వల్ల విద్యుత్ గ్రిడ్‌పై ఏర్పడుతున్న ఒత్తిడిని సమీక్షించారు. విద్యుత్ పొదుపునకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖలు సమన్వయంతో పనిచేస్తూ తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. ఉద్యాన పంటలు, ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.

నీటి సంరక్షణ పనులపై సమీక్ష

వీబీ-జీ రామ్ జీ పథకం కింద ఫామ్ పాండ్స్, సోక్ పిట్స్ తదితర నీటి సంరక్షణ పనుల పురోగతి, చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ పనుల ద్వారా భూగర్భ జలాల పెంపునకు తోడ్పడటంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి రోజులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల వేగవంతానికి చర్యలు

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మొదటి దశలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని సమీక్షించి, వాటిని త్వరగా పూర్తి చేయడంతో పాటు రెండో దశలో ఇళ్ల మంజూరుకు అవసరమైన చర్యలు చేపట్టాలని గౌతం సూచించారు. ప్రతి గ్రామంలో ఐదు నుంచి పది ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగేలా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు.

ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన సిమెంట్ సరఫరా, ఇసుక లభ్యతపై సమీక్షించారు. లబ్ధిదారులకు కంపెనీల నుండి నేరుగా దసరా నుండి సబ్సిడీపై సిమెంట్ అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఇళ్ల నిర్మాణాల వేగవంతానికి స్వయం సహాయక సంఘాల ద్వారా లబ్ధిదారులకు రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీనివల్ల నిర్మాణాలు త్వరగా పూర్తవడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ఎల్‌నినో ప్రభావాలను ఎదుర్కొనేందుకు రూపొందించిన ముందస్తు, ప్రత్యామ్నాయ ప్రణాళికలను సమర్థంగా అమలు చేయాలని, పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని గౌతం సూచించారు.ఈ సమావేశంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల కలెక్టర్లు ఖుష్బూ గుప్తా, ఆదర్శ్ సురభి, సి.హెచ్. ప్రియాంక, షేక్ రిజ్వాన్ బాషా, అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, అదనపు కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమాజానికి రెడ్‌క్రాస్ సేవలు ఎంతో అవసరం

- పేదలకు నాణ్యమైన వైద్య సేవలందించేందుకు డయాగ్నోస్టిక్ సెంటర్ ఏర్పాటు
- టీటీడీ కల్యాణ మండపం సమీపంలో అత్యాధునిక భవన నిర్మాణానికి స్థలం
- నూతన కమిటీ ప్రమాణ స్వీకారంలో ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి అక్టోబర్ 15:

ఆపత్కాలంలో ప్రజలకు అండగా నిలుస్తూ, సమాజానికి రెడ్‌క్రాస్ సొసైటీ అందిస్తున్న మానవీయ సేవలు వెలకట్టలేనివని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే లి యెన్నం శ్రీనివాస్ రెడ్డి లి అన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలందిస్తూ రెడ్‌క్రాస్ సొసైటీని రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. స్థానిక తెలంగాణ చౌరస్తా సమీపంలోని రెడ్‌క్రాస్ భవన్‌లో గురువారం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయిలో విశేష గుర్తింపు పొందిన రెడ్‌క్రాస్ సొసైటీకి ఘనమైన చరిత్ర, ప్రత్యేకమైన ప్రతిష్ట ఉన్నాయని పేర్కొన్నారు. ఆ ప్రతిష్టను మరింత పెంపొందించేలా నూతన కార్యవర్గ సభ్యులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. నిస్వార్థ సేవలను విస్తృతం చేస్తూ మహబూబ్‌నగర్ రెడ్‌క్రాస్ విభాగాన్ని దేశానికే రోల్ మోడల్‌గా నిలపాలని సూచించారు. రెడ్‌క్రాస్ సేవలను మరింత విస్తృతం చేసేందుకు నగరంలోని టీటీడీ కల్యాణ మండపం సమీపంలో అన్ని ఆధునిక సదుపాయాలతో విశాలమైన భవనాన్ని నిర్మించేందుకు తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన వైద్య పరీక్షలు అందించేందుకు రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అత్యాధునిక డయాగ్నోస్టిక్ సెంటర్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా ప్రజలకు వైద్య, మానవతా సేవలను నిరంతరం అందిస్తూ, అవసరమైన వారికి అండగా నిలవడమే లక్ష్యంగా నూతన కార్యవర్గం పనిచేయాలని సూచించారు. సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై రెడ్‌క్రాస్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కార్పొరేటర్లు ప్రవీణ్ కుమార్, రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు, చైర్మన్ రవికుమార్, మరియు ఇతర కార్యవర్గ సభ్యులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు అజ్మత్ అలి, నాయకులు రియజుద్దీన్ , సతీష్ తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

పినపాక సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



తల్లాడ అక్టోబర్ 15 ప్రజా కలం న్యూస్ : తల్లాడ మండలంలోని పాత పినపాక గ్రామంలో గ్రామ సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు బుధవారం రాత్రి వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా సర్పంచ్ సతీమణి కవిత, ఉప సర్పంచ్ స్వరూప రాణి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాళ్ల త్రివేణి, తోటకూర కృష్ణకుమారి, దూదిపాల్ల భారతమ్మ తదితరులు మహిళలతో కోలాటం ఆడారు. గ్రామంలోని పలుచోట్ల ఆడిన బతుకమ్మ వేడుకల్లో సర్పంచ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మహిళలు ఆటల, పాటలను తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొందని, గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ నర్వనేని లక్ష్మి, నర్వనేని కుమారి, రేణుక, చిలకమ్మ, ధనలక్ష్మి, ఆదిలక్ష్మి, నాగేశ్వరరావు, విజయలక్ష్మి, వసంత, కళావతి, మమత, తదితరులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- రూ.45 లక్షలతో నూతన హెల్త్ సెంటర్ ఏర్పాటు - మహబూబ్‌నగర్‌లో హెల్త్ సెంటర్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ ప్రజాకలం ప్రతినిధి అక్టోబర్ 15:

మహిళా సంఘాల సభ్యులు, మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు అధిక ప్రాధాన్యమిస్తున్నామని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే లి యెన్నం శ్రీనివాస్ రెడ్డి లి అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ప్రాంగణంలో ముడా, మున్సిపల్ నిధులు రూ. 45 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన హెల్త్ సెంటర్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ హెల్త్ సెంటర్‌లో మహిళా సంఘాల సభ్యులు, మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బందికి అవసరమైన వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించేందుకు ఆధునిక పరీక్షా పరికరాలను అందుబాటులోకి తీసుకువచ్చారు. మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అనుభవజ్ఞుడైన వైద్యుడిని కూడా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విధి నిర్వహణలో నిమగ్నమయ్యే మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ ఉచిత వైద్య సదుపాయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గౌరవ ముఖ్యమంత్రి లి రేవంత్ రెడ్డి లి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 'ఆరోగ్య తెలంగాణ' నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రజారోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేయడంతోపాటు, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సిజే బెనహర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు అజ్మత్ అలీ, డాక్టర్ స్యామ్యూల్, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్‌లో రమణ 70 ఎంఎం ఏసీ నూతన థియేటర్ ప్రారంభం


థియేటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

నాగర్‌కర్నూల్ అక్టోబర్ 15 (ప్రజా కలం): జిల్లా కేంద్రంలోని రమణ 70 ఎంఎం ఏసీ నూతన థియేటర్‌ను నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా థియేటర్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేసి, నూతనంగా ఏర్పాటు చేసిన థియేటర్ ప్రజలకు మెరుగైన వినోదాన్ని అందించాలని ఆకాంక్షించారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ తీగల సునేంద్ర, మున్సిపల్ వైస్ చైర్మన్ బాదం రమేష్, కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.జిల్లా కేంద్రంలో ఆధునిక సౌకర్యాలతో నూతన థియేటర్ అందుబాటులోకి రావడం పట్ల సినీ ప్రేక్షకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ సమేతంగా సినిమాలను వీక్షించేందుకు ఇటువంటి థియేటర్లు ఉపయోగపడతాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

నూతన థియేటర్ ప్రారంభంతో పట్టణంలో వినోద రంగానికి మరింత ప్రోత్సాహం లభించడంతో పాటు, సినిమా ప్రియులకు మెరుగైన సినిమా వీక్షణ అనుభూతి అందుబాటులోకి రానుందన్నారు.పట్టణ అభివృద్ధిలో భాగంగా వ్యాపార, వినోద రంగాలకు సంబంధించిన కొత్త సదుపాయాలు అందుబాటులోకి రావడం స్థానికంగా ప్రాధాన్యత సంతరించుకుంటుందని తెలిపారు.

ఈ ప్రారంభోత్సవం సందడిగా సాగిందని అదేవిధంగా ప్రజాప్రతినిధులు, స్థాని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



ముధోల్‌లో ఫ్రెండ్‌షిప్ క్రికెట్ టోర్నమెంట్

- విజేతకు రూ.30 వేలు.. రన్నరప్‌కు రూ.15 వేలు



తానూర్,అక్టోబర్ 15(ప్రజా కలం): యువతలో స్నేహభావం, ఐక్యత, క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ఫ్రెండ్‌షిప్ క్రికెట్ టోర్నమెంట్లు దోహదపడతాయని ముధోల్ సర్పంచ్ షబానా ఎజాజ్ ఉద్దీన్ అన్నారు. ముధోల్‌లో నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి ఆమె హాజరై, యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు.ఈ టోర్నమెంట్‌లో విజేత జట్టుకు రూ. 30 వేలు, రన్నరప్ జట్టుకు రూ. 15 వేల నగదు బహుమతులు అందించనున్నారు. ఫైనల్ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌కు రూ. 1,100, మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌కు రూ. 2,100 బహుమతులు ప్రకటించారు. ఒక్కో జట్టుకు ఎంట్రీ ఫీజు రూ. 1,100గా నిర్ణయించగా, ప్రతి మ్యాచ్‌ను 10 ఓవర్లపాటు నిర్వహించనున్నారు. యువతలో స్నేహసంబంధాలు, పరస్పర సహకారం, ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంపొందించడమే టోర్నమెంట్ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న, నాయకులు ఇమ్రాన్, పోతన్న, అభిద్,నిర్వాహకులు అఫ్రోజ్ ఖాన్, విష్ణు, మేరోజ్ ఖాన్, మదన్ మోరే, శికందర్ తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలుపై శ్వేతపత్రం విడుదల చేయాలి

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బీఆర్ఎస్ యువనేత డాక్టర్ నాగం శశిధర్‌రెడ్డి



నాగర్‌కర్నూల్, అక్టోబర్ 15 (ప్రజా కలం):కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై శ్వేతపత్రం విడుదల చేయాలని బీఆర్ఎస్ యువనేత డాక్టర్ నాగం శశిధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లకు పైగా గడుస్తున్నప్పటికీ రెండు లక్షల ఉద్యోగాల భర్తీ హామీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు.

నిరుద్యోగులకు ఇచ్చిన హామీలపై స్పష్టత ఏది

విద్యార్థినులకు స్కూటీలు అందిస్తామని, నిరుద్యోగులకు భృతి కల్పిస్తామని ఇచ్చిన హామీలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని శశిధర్‌రెడ్డి కోరారు. తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు నెలకు రూ. 20 వేల ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించిన హామీ ఏమైందని ప్రశ్నించారు. పెండింగ్‌లో ఉన్న ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వేగవంతం చేసి, నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులు, రైతుల సమస్యలు పరిష్కరించాలి

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. బకాయిల కారణంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని సూచించారు. రైతులకు సాగునీరు, విద్యుత్ సరఫరాకు సంబంధించిన సమస్యలను పరిష్కరించి వ్యవసాయ రంగానికి అండగా నిలవాలని అన్నారు.


ఇంటిగ్రేటెడ్ పాఠశాల, ఆరోగ్యశ్రీపై దృష్టి సారించాలి

ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ప్రజలకు అందుబాటులో ఉండే అనువైన ప్రదేశంలో నిర్మించాలని డాక్టర్ నాగం శశిధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్యశ్రీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, నిరుద్యోగ సమస్య, విద్యార్థుల సంక్షేమం, రైతుల ఇబ్బందులపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

తల్లాడలో జూనియర్ కళాశాల,

న్యాయస్థానం ఏర్పాటు చేయాలి

- మలిదశ ఉద్యమకారుడు డీఆర్ కే రాజు



తల్లాడ, అక్టోబర్ 15 ప్రజా కలం న్యూస్

తల్లాడ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, న్యాయస్థానంకోర్టు ఏర్పాటు చేయాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, భట్రాజు సంఘము రాష్ట్ర కార్యదర్శి డి. రామ కోటం రాజు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు 6 కోర్టులు మంజూరు చేసింది అని ఒకటి నెలకొండపల్లి లో ఏర్పాటు చేస్తున్నారని, ప్రయత్నం చేస్తే తల్లాడలో ఏర్పాటుజరుగుతుంది అని ఆయన అన్నారు.ఒకప్పుడు పక్కన వున్న ఏన్కూర్, కల్లూరు, వైరా మండలాలు చాలా వెనకపడి ఉండేవి అని, ప్రస్తుతం అవి చాలా అభివృద్ధి చెందియీ అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా తల్లాడ మండల కేంద్రం అభివృద్ధికి నోచుకోలేదని, గత 10 సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం తల్లాడ అభివృద్ధికి చేసింది ఏమి లేదని ఆయన అన్నారు. అంతకు ముందు తల్లాడ మండలం మధిర నియోజకవర్గంలో ఉండేది అని అప్పుడు కూడా ఈ మండల అభివృద్ధి జరగలేదని రాజు అన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ వున్నారని, ఈ సమయంలో జూనియర్ కళాశాల, కోర్టు ఏర్పాటుకు కృషి చేసి మండల అభివృద్ధికి తోడ్పాడాలి అని రాజు కోరారు. ఈ ఏర్పాటు లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి. శ్రీనివాస రెడ్డి సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.

మంథనిలో దుద్దిళ్ల ఇలకలో

ఇంత అరాచకమా?

పేదల బతుకులపై బుల్డోజర్ రాజ్యం - ఇండ్ల కూల్చివేత పై మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ధ్వజం

మల్హర్, అక్టోబర్ 15 ప్రజాకలం ప్రతినిధి

దుద్దిళ్ల శ్రీపాదరావు, దుద్దిళ్ల శ్రీధర్‌రావు పాలనలో మంథని నియోజకవర్గం అభివృద్ధికి దూరమైందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. గురువారం మల్హర్ మండలం తాడిచర్ల గ్రామపంచాయతీ పరిధిలోని శాత్రాజ్‌పల్లిలో అర్ధరాత్రి అధికారులు కూల్చివేసిన ఇళ్లను ఆయన పరిశీలించి బాధిత కుటుంబాలను పరామర్శించారు.ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ.. అక్రమ నిర్మాణాల పేరుతో ఇళ్లను కూల్చాలనుకుంటే ముందుగా నోటీసులు ఇచ్చి, పగటిపూట చర్యలు చేపట్టాల్సిందని అన్నారు. అర్ధరాత్రి వచ్చి ఇళ్లను కూల్చడం ఏమిటని ప్రశ్నించారు. పేదలు కష్టపడి సంపాదించిన సొమ్ముతో ఇళ్లు నిర్మించుకుంటే వాటిని కూల్చి ఆర్థికంగా కోలుకోకుండా చేస్తున్నారని ఆరోపించారు.

నాడు లద్నాపూర్.. నేడు శాత్రాజ్‌పల్లి!

గతంలో లద్నాపూర్‌లోనూ ఇదే తరహాలో ఇళ్ల కూల్చివేతలు జరిగాయని పుట్ట మధూకర్ గుర్తుచేశారు. అప్పట్లో ఇళ్లు నిర్మించుకున్న నిరుపేదలు తీవ్రంగా నష్టపోయారని, పరిహారం ఇప్పిస్తామని హామీ ఇచ్చి పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ఇప్పుడు శాత్రాజ్‌పల్లిలోనూ ఇలాంటి పరిస్థితి ఎదురైందని అన్నారు.దుద్దిళ్ల కుటుంబం నాలుగు దశాబ్దాలుగా అధికారంలో ఉన్నప్పటికీ శాత్రాజ్‌పల్లికి కనీసం రోడ్డు సౌకర్యం కల్పించలేదని ఆరోపించారు. గ్రామంలో గనుల ఏర్పాటు గురించి ముందస్తు సమాచారం, నోటిఫికేషన్ ఇవ్వలేదని పేర్కొంటూ.. అక్కడ ఇళ్లు ఎందుకు నిర్మించకూడదో సంబంధిత ప్రజాప్రతినిధులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

అధికారుల తీరుపై విమర్శలు

ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వారికి అండగా నిలవాల్సింది పోయి ఇబ్బందులకు గురిచేస్తోందని పుట్ట మధూకర్ విమర్శించారు. ఇళ్ల కూల్చివేతల్లో పాల్గొన్న అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ భూపాలపల్లి కలెక్టర్, డీఎస్పీ స్పందించాలని కోరారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన అధికారుల వ్యవహారాలను గుర్తుంచుకుంటామని హెచ్చరించారు.



శాత్రాజ్‌పల్లిలో కూల్చివేసిన ఇళ్లకు సంబంధించిన ప్రతి నిర్మాణ సామగ్రికి న్యాయమైన పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గోనే శ్రీనివాస్ రావు, మండల పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి, యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, అజ్మీరా బాలాజీ నాయక్, నార రమేష్, తాడిచర్ల గ్రామ శాఖ అధ్యక్షులు అన్నమనేని మధుసూదన్ రావు,కామ బాపు, మాచర్ల సురేష్, నారమల్ల నవీన్, తిక్క వినయ్ తదితరులు పాల్గొన్నారు.

కూసుమంచిలో స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కార్యాలయం ప్రారంభం



పాలేరు అక్టోబర్ 15(ప్రజా కలం న్యూస్)కూసుమంచి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కార్యాలయంను గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యాలయాన్ని బ్రాంచ్ మేనేజర్ రవి కుమార్, చీఫ్ సెల్స్ మేనేజర్ రామారావు, సెల్స్ మేనేజర్ పెండ్ర అంజయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ హాఫీజుద్దీన్, మాజీ ఏఎంసీ చైర్మన్ సెట్రామ్ నాయక్, సర్పంచ్ బొంగా నాయక్, నాయకులు భారీ వీరభద్రం, కొండా శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయ సంఘం మండల బాధ్యులు జర్పుల భద్రునాయక్ , సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, వడ్త్యా బాలకృష్ణహాజరై నూతన కార్యాలయ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పలువురు స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ఏజెంట్లు, స్థానిక ప్రముఖులు, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ మేనేజర్ రవి కుమార్ మాట్లాడుతూ ప్రజలందరికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో గ్రామీణ ప్రాంతాల్లో కూడా కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కూసుమంచి మండల ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య బీమా సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా సెల్స్ మేనేజర్ పెండ్ర అంజయ్య అండ్ టీమ్, ఈ కార్యాలయం పనిచేస్తుందని తెలిపారు. కొత్త పాలసీలు, రెన్యూవల్ పాలసీలు ఈ కార్యాలయం నుంచి సద్వినియోగం చేసుకోవచ్చని చెప్పారు. ఈ కార్యాలయంలో ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు.

ముఖ్యమంత్రి సహాయ నిధితో బాధిత కుటుంబాలకు కొండంత భరోసా

- ఎమ్మెల్యే శిరీష భాస్కర్ చొరవతో లబ్ధిదారులకు ఆర్థిక సహాయం

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక, అక్టోబర్ 15

నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందని తెలుగుదేశం పార్టీ ఎటపాక మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి కణితి మధు తెలిపారు. ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీకి చెందిన ఇద్దరు బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను వారు అందజేశారు. లక్ష్మీపురం పంచాయతీకి చెందిన సవలం రాధకు రూ. 32,466, తోటమల్ల వెంకటేష్‌కు రూ. 32,792 చొప్పున ఆర్థిక సహాయం అందించారు. అనారోగ్యం, వైద్య ఖర్చులు, ఆర్థిక ఇబ్బందులతో నతమతమవుతున్న బాధిత కుటుంబాలకు ఈ సహాయం కొంత ఊరటనివ్వనుంది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న అనేక కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం మంజూరు



కావడంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీమతి మిర్యాల శిరీష భాస్కర్ చూపిన చొరవ అభినందనీయమని అన్నారు. అర్హులైన వారు ఈ వసతిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఆర్థిక సహాయం అందుకున్న లబ్ధిదారులు తమ కుటుంబాలకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, స్థానిక ఎమ్మెల్యే మిర్యాల శిరీష భాస్కర్‌కు, తెలుగుదేశం పార్టీ మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ లక్ష్మీపురం పంచాయతీ కమిటీ అధ్యక్షులు ఉండేటి రమేష్, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి రామకృష్ణ, బాదావత్ స్వామి, కమిటీ సభ్యులు సవలం రమేష్, సవలం శ్రీను, తెల్లం తిమోతి, కారం మహేష్, టి. శ్రీను, పి. మధు, పి. మనోజ్, సవలం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆ జగన్మాత కరుణాకటాక్షాలు ఎల్లపుడు అందరిపై ఉండాలి

ఆర్.ఆర్. ఆర్ ఇండస్ట్రీస్ అధినేత ఆర్ రంజిత్ రెడ్డి



(నందిగామ అక్టోబర్ 15 ప్రజా కలం ప్రతినిధి):

నందిగామ మండల కేంద్రంలో దుర్గామ్మ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆర్.ఆర్.ఆర్. ఇండస్ట్రీస్ అధినేత రంజిత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం అమ్మవారి సన్నిధిలో అన్న ప్రసాద వితరణ ప్రారంభించారు ఈ కార్యక్రమాని స్థానిక నాయకులు ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ ఆ జగన్మాత కరుణాకటాక్షాలు అందరిపై సదా ఉండాలని ఆ తల్లి దివ్యమైన అభయహస్తం కొండంత అండగా నిలిచి,అందరి ఇంట్లో నిత్యం సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు వర్ధిల్లేలా దీవించాలని,ప్రతి కార్యాన్ని దిగ్విజయంగా పూర్తి చేసే విదంగా ఎల్లప్పుడూ సర్వ శుభాలను చేకూర్చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఆర్.ఆర్.ఇండస్ట్రీస్ కుటుంబ సభ్యులు ఆర్. రవీందర్ రెడ్డి, ఆర్. రాధాకృష్ణ రెడ్డి ఆర్. రఘునందన్ రెడ్డి, ఆర్.రమేష్ రెడ్డి మరియు నందిగామ గ్రామ సర్పంచ్ కొమ్ము క్రిష్ణ,ఉప సర్పంచ్ సార వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యులు చించెట్టి లతాశివకుమార్ గౌడ్, శివగల్ల సురేష్,అగ్గి ప్రసాద్ గౌడ్,కుందరం వెంకట్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ చాకలి నర్సింహా లాయర్ అంజి యాదవ్,జిల్లెల్ల దామోదర్ రెడ్డి, బంట్రపు జంగయ్య గౌడ్,పాల్గొన్నారు..

కలెక్టరేట్‌లో ఆరవ రోజు బతుకమ్మ సంబరాలు

- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్త

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి అక్టోబర్ 15:

మహబూబ్‌నగర్ కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో గురువారం ఆరోశ్రీవ రోజు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్త పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్, నీటిపారుదల, రిజిస్ట్రేషన్, వ్యవసాయ శాఖ, జిల్లా సహకార శాఖ, పి.డి ఆత్మ (ఊహీూ), షెడ్యూల్ కులాల సంక్షేమ అభివృద్ధి, శాఖలకు చెందిన మహిళా ఉద్యోగినులు సంప్రదాయబద్ధంగా రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మల చుట్టూ చేరి ఆటపాటలతో సందడి చేస్తూ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళా ఉద్యోగినులు ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటూ పండుగ ప్రత్యేకతను చాటిచెప్పారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. ఎల్. బి హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, డి.ఆర్.ఓ నిర్మల,జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారిని సునీత ,జిల్లా అధికారులుతదితరులు పాల్గొన్నారు.



యాసంగిలో వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

రైతులకు సూచించిన సహాయ వ్యవసాయ సంచాలకులు రాజేష్, ఏవో వాణి



పాలేరు అక్టోబర్ 15(ప్రజా కలం న్యూస్) యాసంగి సీజన్‌లో వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించి, నీటి లభ్యత మరియు నేల స్వభావానికి అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు రాజేష్ రైతులకు సూచించారు. కూసుమంచి మండలంలోని కిష్టాపురం, నరసింహులగూడెం గ్రామాల్లో గురువారం రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ యాసంగి సీజన్‌లో వరి సాగుకు బదులుగా పెసర, మినుము, నువ్వులు, కుసుమ వంటి తక్కువ నీటి వినియోగం కలిగిన పంటలను సాగు చేయాలని సూచించారు. తక్కువ కాల పరిమితిలో దిగుబడినిచ్చే ప్రత్యామ్నాయ పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటల సాగు ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు పంటల వైవిధ్యాన్ని పెంపొందించుకోవచ్చని పేర్కొన్నారు. రైతులు తమ పొలాల్లోని నేల స్వభావం, నీటి లభ్యతను పరిశీలించి, వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, వ్యవసాయ విస్తరణ అధికారి జానీ, గ్రామ సర్పంచ్ సైదులు, ఆయా గ్రామాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఏడు సన్న ధాన్యం రకాల గుర్తింపు, ధృవీకరణకు ప్రత్యేక చర్యలు

- జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య

ఖమ్మం, అక్టోబర్ 15(ప్రజా కలం న్యూస్)వానాకాలం 2026–27 ధాన్యం కొనుగోలు సీజన్ అక్టోబర్ 2026 నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం ఏడు గుర్తింపు పొందిన సన్న ధాన్యం రకాలను ప్రోత్సహిస్తూ, ఆయా రకాలను సాగు చేసిన రైతులకు క్వింటాలుకు రూ. 500 బోనస్ అందించనున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖాధికారి ధనసరి పుల్లయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన బోనస్ సక్రమంగా అందేలా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గుర్తింపు పొందిన సన్న ధాన్యం రకాల గుర్తింపు, ధృవీకరణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. కొనుగోలు సమయంలో ధాన్యం రకాన్ని సక్రమంగా గుర్తించి, అర్హులైన రైతులకు మాత్రమే బోనస్ ప్రయోజనం అందేలా ఏర్పాట్లు చేస్తున్నామ న్నారు. ఈ మేరకు జిల్లాలోని ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యం రకాలను గుర్తించడంలో నైపుణ్యం కలిగిన కనీసం ఒక సిబ్బందిని నియమించేం దుకు చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ ఆదేశించిందని, నియమితులయ్యే సిబ్బందికి వ్యవసాయంలో బి.ఎస్సీ లేదా డిప్లొమా విద్యార్హతతో ఉండేలా చూడనున్నామన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా ఈ విధుల్లో పాల్గొనే అర్హత కలిగిన సిబ్బందికి ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం పారితోషికం అందింస్తామ న్నారు. అర్హత కలిగిన వ్యక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని సంబంధిత మండల వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారి లను సంప్రదిం చవచ్చన్నారు. నియమిత సిబ్బంది ధాన్యం కొనుగోలు సంస్థలకు సహకరిస్తూ, ప్రభుత్వం గుర్తించిన సన్న ధాన్యం రకాల గుర్తింపు, ధృవీకరణ ప్రక్రియలో భాగస్వాములవుతారని జిల్లా వ్యవసాయ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఎల్‌నినో ప్రభావం వేళ.. చెరువు నీటిని తోడేస్తున్న వైనం

హిప్నెల్లి చెరువు చుట్టూ 5 బోర్లు.. అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం



తానూర్,అక్టోబర్ 15(ప్రజా కలం): ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాల నేపథ్యంలో చెరువులు, కుంటల్లోని నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని ప్రభుత్వం సూచిస్తున్నప్పటికీ, తానూర్ మండలంలోని హిప్నెల్లి చెరువులో మోటార్ల ద్వారా నీటిని తోడుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. చెరువు చుట్టుపక్కల దాదాపు 5 బోర్లు నడుస్తున్నాయని పేర్కొంటున్నారు, భవిష్యత్తులో నీటి కొరత తలెత్తకుండా చెరువులు, కుంటల్లోని నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో హిప్నెల్లి చెరువులో మోటార్ల ద్వారా నీటిని తోడుతుండటంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని పలుమార్లు ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా చెరువుల్లోని నీటిని పొదుపుగా వినియోగించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువులో నీటి వినియోగంపై పరిశీలన జరిపి తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



కలెక్టరేట్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

- గౌరీమాతకు పూజలు నిర్వహించిన అదనపు కలెక్టర్ జిల్లా అధికారులు



గద్వాల ప్రతినిధి అక్టోబర్ 15 (ప్రజా కలం) బతుకమ్మ పండుగను పురస్కరించుకుని గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో వివిధ శాఖల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఆయా శాఖల మహిళా ఉద్యోగినులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరై ఈ ఉత్సవంలో భాగస్వాములయ్యారు. అదనపు కలెక్టర్ నర్సింగారావు తదితరులు ఈ వేడుకల్లో పాల్గొని గౌరీమాతకు, రంగురంగుల పూలతో ఆకట్టుకునే రీతిలో ముస్తాబు చేసిన బతుకమ్మలకు సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ముఖ్యంగా రెవెన్యూ శాఖ వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా సంక్షేమ శాఖలు అందంగా అలంకరించిన బతుకమ్మలు కనువిందు చేస్తూ, పూల పండుగ ప్రాధాన్యతను చాటాయి. బతుకమ్మ గేయాలను ఆలపిస్తూ మహిళా ఉద్యోగులు, యువతులు, మహిళలు లయబద్ధంగా బతుకమ్మ ఆటలాడుతూ ఎంతో ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు. దాండియా, కోలాటాలతో బతుకమ్మ సంబురానికి వన్నె చేకూర్చారు. ఈ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సందడి వాతావరణం నెలకొంది. కార్యాలయ పనివేళలు ముగిసినప్పటికీ ఉద్యోగినులు ఎవరూ ఇళ్లకు వెళ్లకుండా ఎంతో హుషారుగా ఈ ఉత్సవంలో పాల్గొని బతుకమ్మ వేడుక ఔన్నత్యాన్ని చాటారు. ఉత్తమ అలంకరణతో కూడిన బతుకమ్మలను ఎంపిక చేసి, బహుమతులు అందజేశారు.

ఈ ఉత్సవాల్లో రెవెన్యూ సిబ్బంది, వివిధ శాఖల జిల్లా అధికారులు వారి సిబ్బంది, పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పేదలకు సంక్షేమ పథకాలు

అభివృద్ధి సంక్షేమంలో రాష్ట్రం ముందుకు దూసుకుపోతుంది..

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బండి ప్రభాకర్...



బెల్లంపల్లి, అక్టోబర్ 15, (ప్రజాకలం) ప్రతినిధి..

బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి రమేష్ బాబు,బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండి ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గెల్లి రాజలింగు,వార్డ్ కౌన్సిలర్ ప్రవంతి చేతుల మీదుగా అర్హులైన లబ్ధిదారులకు 31వ వార్డులో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు బండి ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులైన పేద ప్రజలకు చేరేలా ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ టౌన్ వైస్ ప్రెసిడెంట్ లెంకల శ్రీనివాస్, బండి కుమార్,31వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ గెల్లి రామకాంత్, లతీష్ ,రాకేష్ ,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ దేవసాని ఆనంద్ ,పార్టీ యువ నాయకులు శ్యామ్ బాబు, కళ్యాణ్ ,వార్డు రేషన్ డీలర్ కట్ల సరోజ, నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు...

బతుకమ్మ నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలించిన సీఐ



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి అక్టోబర్ 15 ప్రజా కలం)

బతుకమ్మ నిమజ్జన ప్రాంతాన్ని సీఐ తిరుపతి, ఎస్ఐ శ్యామ్‌రాజ్ పరిశీలించారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకుని నిమజ్జన ప్రాంతంలో చేపట్టిన ఏర్పాట్లను సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తిరుపతి, ఎస్ఐ శ్యామ్‌రాజ్ పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ రాఘవేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పరిశీలనలో నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యలను సమీక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ అరుణ్, కౌన్సిలర్ మోర్తాడు లక్ష్మీనారాయణ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మెట్ పల్లి లో ఘనంగా దుర్గామాత బోనాల పండుగ

మెట్ పల్లి, అక్టోబర్ 15: మెట్ పల్లి పట్టణంలోని లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ కమిటీ, నవదుర్గా కమిటీ ఆధ్వర్యంలో దుర్గామాత నవరాత్రుల సందర్భంగా బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గురువారం మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలతో ఊరేగింపుగా పాల్గొని అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు.లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం నుంచి ప్రారంభమైన బోనాల కార్యక్రమం ఊరి పోచమ్మ తల్లి ఆలయం మీదుగా చావడి వద్ద ఉన్న భూమాత అమ్మవారి వరకు కొనసాగింది. ఆయా ఆలయాల వద్ద కొబ్బరికాయలు కొట్టి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ సభ్యులు, దుర్గామాత కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



జర్నలిస్టు శేఖర్‌పై థర్డ్ డిగ్రీ ఆరోపణలు..

ఎస్ఐపై కఠిన చర్యలు తీసుకోవాలి

- జర్నలిస్టుల కలం గొంతు నొక్కితే సహించేది లేదు

- టీఎంజేఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి పి. పంగిడి చెరువు వెంకటేష్ డిమాండ్

నాగర్‌కర్నూల్ అక్టోబర్ 15 (ప్రజా కలం):

జర్నలిస్టు పోత్తూరు శేఖర్‌పై థర్డ్ డిగ్రీ ప్రయోగించినట్లు వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం (టీఎంజేఎఫ్) రాష్ట్ర అధికార ప్రతినిధి పి. పంగిడి చెరువు వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకొస్తూ, అన్యాయాలను ప్రశ్నించే జర్నలిస్టులపై దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి విఘాతమని ఆయన పేర్కొన్నారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఈ ఘటనపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

జర్నలిస్టులపై దాడులు ప్రజాస్వామ్యానికి ముప్పు

మీడియా ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమని, ప్రజల సమస్యలను, అధికార యంత్రాంగంలోని లోపాలను, సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రజల ముందుకు తీసుకురావడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తారని వెంకటేష్ అన్నారు. అలాంటి జర్నలిస్టులపై దాడులు జరగడం, పోలీస్ స్టేషన్‌లో థర్డ్ డిగ్రీ ప్రయోగించినట్లు ఆరోపణలు రావడం ఆందోళనకరమని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులను భయభ్రాంతులకు గురిచేసే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించలేమని స్పష్టం చేశారు. చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారులపై ఆరోపణలు వచ్చినప్పుడు వాటిపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు.

ఇద్దరు జర్నలిస్టులపై దాడి జరిగినట్లు ఆరోపణలు

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటకు చెందిన ఇద్దరు రైతులకు సంబంధించిన వ్యవహారంలో భాగంగా, కరీంనగర్‌లో నివసిస్తూ 'ఏక్ దమ్ న్యూస్' ఈ-పత్రికను నిర్వహిస్తున్న నూకలమర్రి గ్రామానికి చెందిన జర్నలిస్టు పోత్తూరు శేఖర్‌తో పాటు మరో జర్నలిస్టు సంపత్‌ను గంభీరావుపేట పోలీసులు తీసుకెళ్లినట్లు సమాచారం ఉందన్నారు. ఈ క్రమంలో ఎస్ఐ శ్రీకాంత్ ఇద్దరు జర్నలిస్టులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించినట్లు ఆరోపణలు వెలువడ్డాయని అనంతరం వారిని న్యాయస్థానంలో హాజరుపరచగా, వారి శరీరాలపై గాయాలను గమనించిన న్యాయమూర్తి వాంగ్మూలాలను నమోదు చేసుకున్నట్లు సమాచారం తెలిపారు. వారిని రిమాండ్‌కు పంపకుండా ఆసుపత్రికి తరలించాలని ఆదేశించినట్లు తెలిసిందని వెంకటేష్ తన ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఇద్దరు జర్నలిస్టులు కరీంనగర్ సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం ఉందన్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వాస్తవాలు వెలుగులోకి రావాలంటే సమగ్ర, నిష్పక్షపాత విచారణ అవసరమని ఆయన స్పష్టం చేశారు.



జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలి

జర్నలిస్టులపై దాడులు జరిగిన ప్రతిసారీ ప్రకటనలకే పరిమితం కాకుండా, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని వెంకటేష్ డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావాలని కోరారు. జర్నలిస్టుల భద్రతను నిర్ధారించడం ప్రభుత్వ బాధ్యత అని, ప్రజల తరఫున ప్రశ్నించే గొంతులను అణచివేసే ప్రయత్నాలను అడ్డుకోవాలని అన్నారు. జర్నలిస్టులు నిర్భయంగా విధులు నిర్వహించే వాతావరణాన్ని కల్పించడంతోపాటు, వారి విధులకు ఆటంకం కలిగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.

కలం ఆగకూడదు.. ప్రశ్నించే గొంతు మూగబోకూడదు

జర్నలిస్టులపై దాడులను వ్యక్తులపై జరిగిన దాడులుగానే కాకుండా, భావప్రకటన స్వేచ్ఛకు, ప్రజలకు సమాచారం తెలుసుకునే హక్కుకు సంబంధించిన అంశంగా పరిగణించాలని వెంకటేష్ పేర్కొన్నారు. జర్నలిస్టు శేఖర్‌పై థర్డ్ డిగ్రీ ప్రయోగించినట్లు వచ్చిన ఆరోపణలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, ఎస్ఐ శ్రీకాంత్‌పై నిష్పక్షపాత విచారణ జరిపి, ఆరోపణలు నిర్ధారణ అయితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల కలం ప్రజల గొంతుక అని, ఆ కలాన్ని భయపెట్టే ప్రయత్నాలు ప్రజాస్వామ్య స్వరాన్ని అణచివేయడమే అవుతాయని అన్నారు. జర్నలిస్టుల హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టి, బాధ్యులపై చట్టం తన పని తాను చేసుకునేలా చూడాలని టీఎంజేఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి పి. పంగిడి చెరువు వెంకటేష్ ప్రభుత్వాన్ని కోరారు.

భూ రీసర్వే సమయంలో రైతులు క్షేత్రస్థాయిలో

అందుబాటులో ఉండేలా చూడాలి

వైరా మండలం మేడిబండ రెవెన్యూ గ్రామంలో రీసర్వే పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

ఖమ్మం, అక్టోబర్ 15(ప్రజా కలం న్యూస్)

ప్రభుత్వం చేపడుతున్న రీ-సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించి, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. గురువారం వైరా మండలం మేడిబండ రెవెన్యూ గ్రామంలో నిర్వహిస్తున్న భూ రీ సర్వే ప్రక్రియ ను అదనపు కలెక్టర్ పరిశీలించారు. రీ సర్వే మొత్తం ప్రక్రియ పూర్తిగా క్షేత్ర స్థాయిలో భూ హక్కుదారుని సమక్షంలో నిర్వహించి, రైతుల హక్కులకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు అపోహలకు గురికాకుండా అధికారులు అందించే సమాచారాన్ని సమ్మకంతో భూ రీ-సర్వే కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలని రైతులను కోరారు. సర్వే ప్రక్రియలో సంబంధిత భూముల వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తూ, రికార్డుల ప్రకారం సర్వే పనులు చేపట్టాలని తెలిపారు. సర్వే అనంతరం గ్రామాల్లో భూ వివరాలను ప్రకటించి, వివరాలను గ్రామ పంచాయతీ, తహసీల్దారు కార్యాలయాలలో నోటీస్ బోర్డులో ఉంచాలని, అభ్యంతరాలకు గడువు ఇచ్చి, అభ్యంతరాలు స్వీకరించి, పరిష్కరించిన తర్వాత వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు. రీ-సర్వే పూర్తయిన తర్వాత భవిష్యత్తులో భూ వివాదాలు గణనీయంగా తగ్గి రైతులకు శాశ్వత భద్రత కలుగుతుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో వైరా తహసీల్దారు సురేష్, సంబంధిత అధికారులు, రైతులు, భూ యజమానులు తదితరులు పాల్గొన్నారు.



కల్లూరు గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం

- ఆరు నెలల పాటు సర్పంచ్, ఉప సర్పంచ్ చెక్ పవర్ రద్దు



నిర్మల్, అక్టోబర్ 15(ప్రజా కలం జిల్లా ప్రతినిధి): కుంటాల మండలం కల్లూర్ గ్రామ పంచాయతీలో 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంలో చోటుచేసుకున్న నిధుల దుర్వినియోగం, నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.


నిబంధనలకు విరుద్ధంగా 5,85,933 రూపాయల గ్రామ పంచాయతీ నిధులను సర్పంచ్ కుటుంబ సభ్యుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాకు మళ్లించడం జరిగిందని చెప్పారు. అలాగే 1,85,043 రూపాయల 15వ ఆర్థిక సంఘం గ్రాంట్ నిధులను నిబంధనలకు విరుద్ధంగా ఖర్చు చేయడాన్ని విచారణ నివేదిక ద్వారా గుర్తించామన్నారు. గ్రామసభ ముందస్తు అనుమతి లేకుండా, కొటేషన్లు, టెండర్ నిబంధనలు పాటించకుండా పనులు చేపట్టడంపై వచ్చిన ఫిర్యాదుల మేరకు విచారణ చేపట్టామన్నారు.

ఈ విచారణ ఆధారంగా సర్పంచ్ పెంట దశరథ్, ఉపసర్పంచ్ సూర్యవంశీ నారాయణలకు షోకాజ్ నోటీసులు జారీ చేసి, వారు సమర్పించిన వివరణలను పరిశీలించిన అనంతరం ఈ చర్యలు తీసుకున్నట్లు వివరించారు. వారి వివరణ అసంతృప్తికరంగా ఉండడంతో పాటు ఆర్థిక అక్రమాలు నిర్ధారణ కావడంతో పంచాయతీ రాజ్ చట్టం రూల్ 42(1) (జి.ఓ.ఎం.ఎస్. నం. 30, తేదీ: 20.01.1995) ప్రకారం సర్పంచ్ పెంట దశరథ్, అలాగే చెక్కులపై ఉమ్మడి సంతకాలు చేసినందున ఉపసర్పంచ్ సూర్యవంశీ నారాయణల చెక్ పవర్లను తక్షణమే అమలులోకి వచ్చేలా ఆరు నెలల పాటు నిలిపివేస్తూ (ఫ్రీజ్) చర్యలు తీసుకున్నామని అన్నారు.

గ్రామ పంచాయతీలో అత్యవసర పరిస్థితులు, అభివృద్ధి పనుల నిమిత్తం కల్లూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి, కుంటాల మండల పంచాయతీ అధికారి ఉమ్మడి సంతకాలతో నిధులు ఉపసంహరించుకోవడానికి అనుమతి ఇచ్చారు. ప్రభుత్వ నిధుల దుర్వినియోగానికి పాల్పడినా, నియమ నిబంధనలు ఉల్లంఘించినా సహించేది లేదని, ప్రతి పైసా పారదర్శకంగా ప్రజల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని కలెక్టర్ హెచ్చరించారు.

అమ్మవారి ఆశీస్సులతో తాడిచర్ల సుభిక్షంగా ఉండాలి!

బతుకమ్మ.. దసరా వేళ సర్పంచ్ బండి స్వామి ప్రత్యేక ప్రార్థనలు



మల్హర్, అక్టోబర్ 15 ప్రజాకలం ప్రతినిధి... బతుకమ్మ, దసరా పండుగలు ప్రతి ఇంటా ఆనందాలు నింపాలని తాడిచర్ల గ్రామం సిరిసంపదలతో కళకళలాడాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని .. ఇదే తన ఆకాంక్ష అని తాడిచర్ల సర్పంచ్ బండి స్వామి తెలిపారు. గురువారం దుర్గాదేవి నవరాత్రుల సందర్భంగా తాడిచర్లలోని ఆనందమయ కనకదుర్గ నిలయం, పెద్దమ్మ గుడితోపాటు గూడెపల్లి వెలమలపల్లెలో దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం అమ్మవారిని ప్రార్థించారు.పాడిపంటలు సమృద్ధిగా పండాలని, యువతకు ఉద్యోగావకాశాలు కలగాలని, చిన్నారులు చిరునవ్వులతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలైన బతుకమ్మ, దసరా పండుగలను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ఆటపాటలు, కోలాటాల మధ్య ఉత్సాహంగా జరుపుకోవాలని కోరారు. గ్రామ ప్రజలపై అమ్మవారి కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు.

ఖమ్మం 25వ డివిజన్ రిక్కా బజార్ అమ్మ భవాని ఆలయం వద్ద ఘనంగా మహా అన్నదానం

ఖమ్మం అక్టోబర్ 15(ప్రజా కలం న్యూస్) ఖమ్మం నగరంలోని 25వ డివిజన్ రిక్కా బజార్ అమ్మ భవాని ఆలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై నిర్వాహకులు తో కలిసి భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదానం అన్ని దానాల్లోకెల్లా గొప్పదని పేర్కొన్నారు. ఆకలితో ఉన్నవారికి కడుపునిండా భోజనం పెట్టడం ఎంతో సంతృప్తినిస్తుందని అన్నారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు . భక్తులు తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించి ఆమె కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు . ఈ కార్యక్రమంలో అమ్మ భవాని గుడి చైర్మన్ గుజ్జరి శ్రీనివాసరావు , ప్రెసిడెంట్ రాకుండు కృష్ణ , గౌరవ అధ్యక్షులు తిరుపతిరావు , శ్రీధర్ , గుజ్జరి నాగేశ్వరావు మరియు మహిళా మండలి భక్తులు పాల్గొన్నారు.

శ్రీ లలితా త్రిపురసుందరిగా వాసవి మాత దర్శనం

మల్దకల్ వాసవి ఆలయంలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



గద్వాల ప్రతినిధి । అక్టోబర్ 15 । ప్రజా కలం

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతిరోజూ అమ్మవారిని వివిధ అలంకారాల్లో అలంకరించి విశేష పూజలు నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు వాసవి మాతను శ్రీ లలితా త్రిపురసుందరి దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీ గణపతి హోమాన్ని చైతన్య నిర్వహించగా, రవి ఆచారి, ప్రద్యుమ్న అమ్మవారి అలంకరణ, సేవా కార్యక్రమాలను నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

పూజా కార్యక్రమాలకు సహకరించిన దాతలకు సన్మానం

ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలకు మల్దకల్‌కు చెందిన సింగనేడు నరసింహయ్య అండ్ బ్రదర్స్, ఎల్కూరుకు చెందిన ఇల్లూరు సాయికుమార్, మల్దకల్‌కు చెందిన నరహరి సురేష్ అండ్ సన్స్, ఏపూరి నరసయ్య దాతలుగా సహకరించారు. ఈ సందర్భంగా దాతలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, మహిళా భక్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

భారత్ మాల రహదారిపై ప్రమాదం దురదృష్టకరం

- ప్రమాద ఘటనలో మృతుల కుటుంబాలకు సహకారం

- ఇందువాసి గ్రామంలో అధికారుల విచారణ

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

గద్వాల ప్రతినిధి అక్టోబర్ 15 (ప్రజా కలం) కర్ణాటకలోని యద్గిరి సమీపంలో భారత్ మాల రహదారిపై ఈనెల 10న జరిగిన ప్రమాద ఘటన దురదృష్టకరమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గట్టు మండలం ఇందువాసి గ్రామానికి చెందిన పలువురు కూలీలు బతుకు తెరువు నిమిత్తం ఈనెల 10న ట్రాక్టర్ పై కర్ణాటక రాష్ట్రానికి తరలి వెళ్తుండగా భారత్ మాల రహదారిపై వీరి వాహనాన్ని టిప్పర్ ఢీకొన్న ఘటనలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా, పలువురు గాయపడ్డ నేపథ్యంలో గురువారం పలువురు జిల్లా అధికారులు ఇందువాసి గ్రామంలో విచారణ చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. డిడబ్ల్యూఓ సునంద, జిల్లా మైనారిటీ అభివృద్ధి శాఖ అధికారి అక్బర్ బాషా, పౌర సరఫరాల శాఖ మేనేజర్ విమల, గట్టు తహసిల్దార్ విజయ్ కుమార్, మెడికల్ అధికారి రమేష్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబ పరిస్థితి పై విచారణ జరిపారన్నారు. ప్రమాద ఘటనలో మృతి చెందిన ఏసేపు, నాగన్న కుటుంబాలకు నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ ద్వారా ఆర్థిక సహకారం అందించడమే కాక వితంతు పెన్షన్లను మంజూరు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ కోసం ప్రతిపాదనలు పంపించి ప్రభుత్వం నుంచి సహకారం అందేలా చూస్తామన్నారు. ఆయా కుటుంబ సభ్యుల పిల్లలకు ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో చేర్పించి అన్ని విధాల సహకరిస్తామన్నారు. రాయచూరులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి పరిస్థితి తెలుసుకొని, వారికి మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో వర్తింపజేసేందుకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఫ్యామిలీ మెంబర్స్, కుల, ఆదాయ, తదితర అవసరమైన సర్టిఫికెట్లను సంబంధిత రెవెన్యూ అధికారులు త్వరితగతిన మంజూరు చేసేలా ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రమాద ఘటన పూర్తి నివేదికను ప్రభుత్వానికి పంపించి, బాధితులకు ప్రభుత్వం తరఫున ఆదుకునేందుకు భరోసా ఇస్తున్నట్లు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.



కరెంట్ కోతలతో ఎండిపోతున్న పంటలు!

రైతులను ఆదుకోవాలి.. వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలి
కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత బాసు హనుమంతు నాయుడు విమర్శలు



గద్వాల ,అక్టోబర్ 15 (ప్రజా కలం): వ్యవసాయ రంగానికి నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, కరెంట్ కోతలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ నాయకుడు బాసు హనుమంతు నాయుడు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గురువారం గద్వాల జిల్లా కేంద్రంలోని తన నివాసంలో విద్యుత్ కోతలు, ఎండిపోతున్న పంటల సమస్యపై మీడియా సమావేశం నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు.

విద్యుత్ కోతలతో రైతులకు తీవ్ర ఇబ్బందులు

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ వ్యవసాయ రంగానికి నిరంతర విద్యుత్ సరఫరా చేశారని బాసు హనుమంతు నాయుడు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో విద్యుత్ కోతల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ముఖ్యంగా వరి పంట పొట్ట దశలో ఉన్న సమయంలో నీరు అందకపోతే దిగుబడిపై ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందని, రోజంతా కలిపినా 6 నుంచి 7 గంటలపాటు కూడా సక్రమంగా విద్యుత్ సరఫరా కావడం లేదని ఆయన ఆరోపించారు. అప్రకటిత విద్యుత్ కోతలు, లోవోల్టేజీ సమస్యలతో వ్యవసాయ మోటార్లు కాలిపోతున్నాయని, రైతులకు అదనపు ఆర్థిక భారం పడుతోందని అన్నారు. బోర్లు, బావుల కింద సాగు చేస్తున్న పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన బాసు

రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాలమూరు జిల్లాలో కొత్తగా ఎన్ని ఎకరాలకు సాగునీరు అందించారని, ఎన్ని చెక్‌డ్యామ్‌లు నిర్మించారని, ఎన్ని చెరువులను అభివృద్ధి చేశారని బాసు హనుమంతు నాయుడు ప్రశ్నించారు. నెట్టెంపాడు ప్రాజెక్టు పరిధిలోని మోటార్లను రోజుకు 24 గంటలు నడపాల్సిన చోట 7 నుంచి 8 గంటలే నడుపుతున్నారని, దీంతో చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన సాగునీటి ప్రాజెక్టుల ద్వారా రైతులకు పూర్తిస్థాయిలో నీరందించాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం తక్షణమే స్పందించాలి

విద్యుత్ కోతల కారణంగా పంటలు నష్టపోతున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బాసు హనుమంతు నాయుడు డిమాండ్ చేశారు. కాలిపోయిన వ్యవసాయ మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే మరమ్మతు చేయాలని, విద్యుత్ ఉత్పత్తి, బొగ్గు నిల్వలు, సరఫరా పరిస్థితులపై శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. విద్యుత్ సరఫరాలో సమస్యలకు గల కారణాలను సమీక్షించి, రైతులకు నిరంతర విద్యుత్ అందించేందుకు స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని అన్నారు.

రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం

వ్యవసాయానికి సక్రమంగా విద్యుత్ సరఫరా చేయకపోతే బీఆర్ఎస్ పార్టీ తరఫున రైతుల పక్షాన పోరాటం చేస్తామని బాసు హనుమంతు నాయుడు స్పష్టం చేశారు. రైతులు నష్టపోకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో మాజీ సర్పంచులు లక్ష్మీకాంత్ రెడ్డి, అల్లపాడు ప్రతాపు, శేఖర్ నాయుడు, తిమ్మప్ప గౌడ్, వెంకటేష్ నాయుడు, రాము, తిమ్మప్ప, మహేష్, లక్ష్మణ్, రంగస్వామి, అంపన్న, వీరేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


బీజేపీ మెడికల్ సెల్ జిల్లా కన్వీనర్‌గా డాక్టర్ జె. గంగాసాగర్



మెట్ పల్లి టౌన్ ప్రతినిధి అక్టోబర్ 15 (ప్రజాకలం) :- బీజేపీ మెడికల్ సెల్ జగిత్యాల జిల్లా కన్వీనర్‌గా మెట్ పల్లి కి చెందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జె. గంగాసాగర్ నియమితులయ్యారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు ఆదేశాల మేరకు రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి ఈ నియామకం చేపట్టారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ అనూప్ రావు కలిసి డాక్టర్ గంగాసాగర్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు మాట్లాడుతూ, డాక్టర్ గంగాసాగర్ నియామకం ద్వారా జిల్లాలో పేదలకు సకాలంలో వైద్య సహాయం అందించేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. డాక్టర్ అనూప్ రావు మాట్లాడుతూ, ప్రజాసేవలో ముందుండే డాక్టర్ గంగాసాగర్‌కు ఈ బాధ్యతతో పేదలకు మరింత సేవ చేసే అవకాశం లభించిందన్నారు. నూతనంగా నియమితులైన డాక్టర్ జె. గంగాసాగర్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు, రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ అనూప్ రావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ బాధ్యత ద్వారా పేదలకు వైద్య సేవలు మరింత చేరువయ్యేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు ధర్మపురి వేణుగోపాల్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

భూముల రీసర్వే పకడ్బందీగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ బి.శ్రీరాములు




పెద్దపల్లి,అక్టోబర్15:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి జిల్లాలో చేపట్టిన భూముల రీసర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని అదనపు కలెక్టర్ బి.శ్రీరాములు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రీసర్వే కార్యక్రమం అమలుపై సంబంధిత అధికారులతో శిక్షణ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ బి.శ్రీరాములు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి.శ్రీరాములు మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన రీసర్వే కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.ప్రతి రీసర్వే బృందంలో ఇన్చార్జి అధికారి ,గ్రామ పరిపాలన అధికారి, సర్వేయర్,లైసెన్స్‌డ్ సర్వేయర్లు సమన్వయంతో పనిచేస్తూ, నిర్దేశిత నిబంధనలకు అనుగుణంగా సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. రీసర్వే నిర్వహించడానికి ముందుగా సంబంధిత భూములకు సంబంధించిన షెడ్యూల్ వివరాలను రైతులకు ముందస్తుగా తెలియజేయాలని తెలిపారు.సర్వే నిర్వహించే తేదీ,సమయం గురించి రైతులకు సమాచారం అందించి,వారి సమక్షంలోనే రీసర్వే ప్రక్రియను చేపట్టాలని సూచించారు. భూముల వాస్తవ విస్తీర్ణం,సరిహద్దులు, హద్దులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి హద్దులను కచ్చితంగా గుర్తించి నమోదు చేయాలని ఆదేశించారు.సర్వే సమయంలో గుర్తించిన వివరాలను నిబంధనల ప్రకారం రికార్డుల్లో నమోదు చేయాలని,ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు.రీసర్వే ప్రక్రియలో భూములకు సంబంధించిన వివరాలు,రికార్డులను జాగ్రత్తగా పరిశీలించాలని,హద్దులకు సంబంధించి ఏవైనా తేడాలు లేదా సందేహాలు గుర్తించినట్లయితే నిబంధనల ప్రకారం పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. రైతులకు రీసర్వే ప్రక్రియపై అవసరమైన అవగాహన కల్పిస్తూ, పారదర్శకంగా సర్వే నిర్వహించాలని తెలిపారు.సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ,రీసర్వే ప్రక్రియను నిర్ణీత కార్యాచరణ ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. రీసర్వే పూర్తయిన అనంతరం ప్రభుత్వం స్పష్టమైన హద్దులతో కూడిన ఆధార్ తరహా ప్రత్యేక భూధారణ సంఖ్యను భూములకు కేటాయించే విధానం అమలు చేయనున్నట్లు తెలిపారు.భూముల వివరాల్లో కచ్చితత్వం,పారదర్శకత పెంపొందించేలా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య,ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే డి.సోమేశ్వర్,రీసర్వేకు సంబంధించిన నాయిబ్ తాసిల్దార్లు, లైసెన్సుడ్ సర్వేయర్లు,తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 21న పోలీస్ ఫ్లాగ్ డే..

స్మృతి పరేడ్..వ్యాసరచన.. ఫొటోగ్రఫీ.. షార్ట్‌ఫిల్మ్ పోటీలు.. : జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల ప్రతినిధి అక్టోబర్ 15 (ప్రజా కలం):

పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరించుకుంటూ అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. అక్టోబర్ 21న పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా స్మృతి పరేడ్ నిర్వహించి అమర పోలీసులకు ఘనంగా నివాళులర్పించనున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు, యువతలో పోలీసుల సేవలు, విధులు, సామాజిక బాధ్యతలపై అవగాహన పెంపొందించేందుకు పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు ఆన్‌లైన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీసుల ఆయుధాలు, విధులు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానం, పోలీసుల ప్రతిభ, సేవలపై అవగాహన కల్పిస్తారు. అదేవిధంగా మండలాల వారీగా విద్యార్థులను పోలీస్ స్టేషన్లకు ఆహ్వానించి స్టేషన్ల నిర్వహణ, పోలీసుల విధుల గురించి ప్రత్యక్షంగా వివరిస్తారు.ఆన్‌లైన్‌లో వ్యాసరచన పోటీలు విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నారు. 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు సైబర్ నేరాల నివారణలో పౌరులు, పోలీసుల పాత్ర, మాదకద్రవ్యాల ముప్పు నివారణలో పోలీసుల పాత్ర, విద్యార్థులు మాదకద్రవ్యాలకు ఎలా దూరంగా ఉండాలనే అంశాలను కేటాయించారు. డిగ్రీ, ఆపై చదువుతున్న విద్యార్థులకు సోషల్ మీడియా దుర్వినియోగాన్ని అరికట్టడంలో పోలీసుల పాత్ర, తెలంగాణను మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చడంలో తమ పాత్ర అనే అంశాలపై పోటీలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు https://forms.gle/YkeKUscWu5LFYWFH7 లింక్ ద్వారా అక్టోబర్ 28, 2026లోపు వ్యాసాలను సమర్పించాలని వెల్లడించారు. ప్రతిభ కనబరిచిన ముగ్గురు అభ్యర్థులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు ఎస్పీ తెలిపారు. విద్యార్థులు, యువత, ఔత్సాహిక ఫొటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లకు షార్ట్‌ఫిల్మ్, ఫొటోగ్రఫీ పోటీలు నిర్వహించనున్నారు.పోలీసుల సేవలు, రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మకాలు, సామాజిక రుగ్మతలు, అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాల్లో పోలీసుల సేవలు తదితర అంశాలపై మూడు నిమిషాలకు మించకుండా షార్ట్ వీడియోలు రూపొందించాలి. ప్రతిభ కనబరిచిన మొదటి మూడు ఫొటోలు,వీడియోలను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తారు. ఆసక్తి గల వారు తమ ఫొటోలు, వీడియోలను అక్టోబర్ 23, 2026లోపు సంబంధిత పోలీస్ స్టేషన్లలో అందజేయాలని ఎస్పీ సూచించారు. అమరవీరుల సంస్మరణలో భాగంగా రక్తదాన శిబిరాలు, సైకిల్ ర్యాలీలు నిర్వహించడంతోపాటు అమర పోలీసుల కుటుంబాలను పరామర్శించి వారి త్యాగాలను స్మరించుకుంటూ నివాళులర్పించనున్నారు.



అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు ప్రధాన కూడళ్లలో అమరవీరుల వివరాలతో కూడిన బ్యానర్లు ఏర్పాటు చేస్తారు. పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో బహిరంగ ప్రదేశాల్లో పాటల కార్యక్రమాలు నిర్వహించి పోలీసుల సేవలు, అమరవీరుల త్యాగాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. విద్యార్థులు, యువత ఈ పోటీల్లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను రాష్ట్రస్థాయిలో చాటుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కోరారు.

బ్యాంకుల భద్రతపై అప్రమత్తంగా ఉండాలి

సైబర్ మోసాల నివారణకు ఖాతాదారులకు అవగాహన కల్పించాలి
బ్యాంక్ మేనేజర్లకు సీఐ కొమ్ము తిరుపతి సూచనలు



జగిత్యాల్ ప్రతినిధి అక్టోబర్15 ప్రజా కలం)

మేడిపల్లి బ్యాంకుల వద్ద భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేయడంతో పాటు సైబర్ నేరాల నివారణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరుట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కొమ్ము తిరుపతి బ్యాంక్ మేనేజర్లకు సూచించారు. మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో గురువారం మేడిపల్లి, భీమారం మండలాలకు చెందిన బ్యాంక్ మేనేజర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకుల భద్రత, దొంగతనాల నివారణ, సైబర్ నేరాల నియంత్రణ, ఖాతాదారులను అప్రమత్తం చేయడం వంటి అంశాలపై పలు సూచనలు చేశారు. బ్యాంకులు, పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, అలారం వ్యవస్థలు నిరంతరం పనిచేసేలా చూడాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో సమావేశమైన సీఐ కొమ్ము తిరుపతి విధులు, బాధ్యతలు, ప్రజలకు అందించాల్సిన సేవలు, విధి నిర్వహణలో క్రమశిక్షణపై దిశానిర్దేశం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలని, వ్యక్తిగత ఆరోగ్యం, భద్రత పట్ల కూడా శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రజల భద్రత, బ్యాంకుల రక్షణ, సైబర్ నేరాల నియంత్రణకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.

యాసంగిలో వరి సాగుకు దూరంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి,అక్టోబర్ 15:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

యాసంగి సీజన్‌లో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు వరి సాగు చేయకుండా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వ్యవసాయ,ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు.తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలను సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వ్యవసాయ,ఉద్యానవన శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,యాసంగి సీజన్‌లో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు వరి సాగుకు దూరంగా ఉండాలని సూచించారు.నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకొని సాగు నిర్ణయాలు తీసుకోవాలని, అవసరమైతే పొలాలను బీడుగా ఉంచుకోవాలని తెలిపారు.వరి సాగుకు బదులుగా మొక్కజొన్న, పప్పుధాన్యాలు,కూరగాయలు వంటి తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలను సాగు చేసేలా రైతులకు సూచించాలని అధికారులను ఆదేశించారు.తక్కువ కాలంలో దిగుబడి వచ్చే ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.వర్షాభావ పరిస్థితుల్లో పంట నష్టాలను నివారించేందుకు,నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు రైతులకు అవసరమైన సూచనలు అందించాలని తెలిపారు.వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉంటూ ప్రత్యామ్నాయ పంటల సాగుపై మార్గదర్శనం చేయాలని ఆదేశించారు. వానాకాలం సీజన్‌లో ధాన్యం సేకరణకు సంబంధించి ముందస్తు అంచనాలు సిద్ధం చేయాలని సూచించారు.జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఎంత పరిమాణంలో ధాన్యం వచ్చే అవకాశం ఉంది,ప్రైవేటు మార్కెట్‌కు ఎంత పరిమాణంలో వెళ్లే అవకాశం ఉందనే అంశాలపై స్పష్టమైన అంచనాలు రూపొందించాలని ఆదేశించారు.ఈ వివరాల ఆధారంగా ధాన్యం సేకరణకు అవసరమైన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని తెలిపారు.వ్యవసాయ,ఉద్యానవన శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ,వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా రైతులకు సరైన పంటల ఎంపికపై సూచనలు అందించాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల,జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రసాద్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మితో పేదింటి ఆడబిడ్డలకు భరోసా

- రాష్ట్ర ప్రభుత్వ విప్ విజయరమణారావు



సుల్తానాబాద్,అక్టోబర్15:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను అమలు చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు తెలిపారు.గురువారం సుల్తానాబాద్‌లోని ఎస్‌వీఆర్ ఫంక్షన్ హాల్‌లో సుల్తానాబాద్ పట్టణ,మండలంతో పాటు ఎలిగేడు మండలానికి చెందిన 140 మంది లబ్ధిదారులకు రూ.1.40 కోట్లకు పైగా చెక్కులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సుల్తానాబాద్ మున్సిపల్ కార్మికులకు దుస్తులు, పాదరక్షలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజల సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు.ఉచిత విద్యుత్,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ.500కే గ్యాస్ సిలిండర్,సన్న వడ్లకు బోనస్,ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు ప్రజలకు అండగా నిలుస్తున్నాయని చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యమిస్తున్నామని, ధాన్యం కొనుగోళ్లతో పాటు మద్దతు ధర కల్పిస్తున్నామని స్పష్టం చేశారు.యాసంగిలో ఆరుతడి పంటలు సాగు చేయాలి.రానున్న యాసంగి సీజన్‌లో ఎండల తీవ్రత,భూగర్భ జలాలు తగ్గే అవకాశం ఉన్నందున రైతులు వరి సాగు విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు.నష్టాలు నివారించేందుకు వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలని కోరారు.రైతులు ఏ పంట వేసినా,దాని కొనుగోలుకు ప్రభుత్వంతో మాట్లాడి తగిన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ గ్రామ ఉపసర్పంచ్ కవ్వంపల్లి కార్తీక్ బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఎమ్మెల్యే విజయరమణారావు ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు కృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుములు ప్రకాష్ రావు,వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత,తహసీల్దార్ బషీరుద్దీన్, మున్సిపల్ కమిషనర్ రమేష్,వివిధ మండలాల సింగిల్ విండో చైర్మన్లు,ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీడీవో



మెట్ పల్లి రూరల్,అక్టోబర్ 15:(ప్రజా కలం);మెట్ పల్లి మండలం మెట్ల చిట్టాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న బతుకమ్మ ఘాట్ నిర్మాణ పనులను ఎంపీడీవో మహేందర్ రెడ్డి గురువారం పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, పనులు నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అరుణ గంగాధర్, ఏపీఓ లక్ష్మయ్య, ఉపసర్పంచ్ బంటు నారాయణ, పంచాయతీ కార్యదర్శి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మెట్ పల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



మెట్ పల్లి టౌన్ ప్రతినిధి, అక్టోబర్ 15 (ప్రజాకలం):- మెట్ పల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై బతుకమ్మ పండుగ వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, మున్సిపల్ కమిషనర్ డి. శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రికి 'కాయకల్ప' అవార్డుల పంట

-ఉత్తమ భాగస్వామ్యం,పర్యావరణ హిత విభాగాల్లో మొదటి బహుమతి



పెద్దపల్లి,అక్టోబర్ 15;(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరిశుభ్రత,పారిశుద్ధ్యం,రోగుల భద్రత మరియు నిర్వహణ ప్రమాణాలను మెరుగుపరిచే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన కాయకల్ప కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఘన విజయం సాధించింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రకటించిన అవార్డుల జాబితాలో పెద్దపల్లి ఆసుపత్రి రెండు కీలక విభాగాల్లో మొదటి బహుమతిని దక్కించుకుంది.ఈ ఆసుపత్రి బెస్ట్ షేరింగ్ విభాగంలో 90 స్కోరు,ఎకో ఫ్రెండ్లీ. విభాగంలో 91 స్కోరు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. ఆసుపత్రి ప్రాంగణంలో పరిశుభ్రత,పారిశుద్ధ్య నిర్వహణ,ఇన్ ఫెక్షన్ నియంత్రణ,బయోమెడికల్ వ్యర్థాల సమర్థవంతమైన నిర్వహణ మరియు రోగులక...

అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి

నిత్యవసర సరుకుల పంపిణీ

-లయన్స్ క్లబ్ ఆఫ్ రాజారాంపల్లి ఆధ్వర్యంలో



ఎండపల్లి, అక్టోబర్ 15 : (ప్రజా కలం ప్రతినిధి) మండల కేంద్రంలోని ఉపసర్పంచ్ దాసరి కళ్యాణి--కొమురయ్య ఇల్లు ప్రమాదవశాత్తు కాలిపోగా వారి కుటుంబానికి లయన్స్ క్లబ్ ఆఫ్ రాజారాంపల్లి తరఫున నిత్యావసర సరుకులు, వంట సామాగ్రి దుప్పట్లు ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ సునీత జలంధర్ రెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ రాజారాంపల్లి అధ్యక్షులు లయన్ వన్నెల అంజనారెడ్డి, కార్యదర్శి లయన్ గడ్డం నంది రెడ్డి, కోశాధికారి లయన్ బి మురళి, ఫాస్ట్ ప్రెసిడెంట్ లయన్ ఏలేటి చంద్రారెడ్డి, విపి లయన్ టీ వి రమణారెడ్డి, చార్టెడ్ ప్రెసిడెంట్ లయన్ కుంట మల్లారెడ్డి, లయన్ ఏలేటి భాస్కర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా మహిళల కుంకుమార్చన

గొల్లపల్లి అక్టోబర్ 15 ప్రజా కలం ప్రతినిధి

గొల్లపల్లి మండలం లోత్తునూరు గ్రామంలో దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి సన్నిధిలో నవదుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో మహిళలు భక్తి శ్రద్ధలతో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు.పురోహితులు కట్ట శ్రావణ్ చారి అమ్మవారికి అలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలతో కుంకుమార్చన చేయించారు.ఈ సందర్భంగా అమ్మవారు లలిత త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు.

హిందూ సంప్రదాయంలో కుంకుమార్చనకు ఒక ప్రత్యేక స్థానం కలిగి ఉంది. స్త్రీలు కుంకుమార్చన చేయడం అంటే అది కేవలం ఆచారం మాత్రమే కాదు.. భక్తి,విశ్వాసం, సౌభాగ్యానికి ప్రతీకగా భావిస్తారు.

పసుపు ,కుంకుమ,పుష్పాలను అమ్మవారికి సమర్పించడం ద్వారా శుభ ఫలితాలు లభిస్తాయని కుటుంబ సౌఖ్యం,ఆరోగ్యం, ఐశ్వర్యం కలుగుతాయని మహిళల నమ్మకం అందుకే కుంకుమార్చన పూజలు ఎక్కడ జరిగితే అక్కడ ప్రాంతం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడుతుంది.ఇలాంటి పవిత్రమైన కార్యాన్ని మహిళలు మక్కువతో చేస్తుంటారు. ర్నమించ్చారు.అనంతరం మహిళలు కొబ్బరి కాయలు కొట్టి తమ మొక్కులు చెల్లించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మహిళలు ,దీక్ష స్వాములు ,యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



24న హైదరాబాద్‌లో కాంగ్రెస్ భారీ బహిరంగ సభ

హైదరాబాద్ : ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీన కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభను నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ వేదికగా ఈ సభను నిర్వహించనున్నారు. కాంగ్రెస్ ముఖ్య నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ హాజరుకానున్నారని పార్టీ నేతలు తెలిపారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ నాయకత్వం, సుమారు ఒక లక్ష మంది ప్రజలతో సభను విజయవంతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని సమాచారం.ఢిల్లీలో ఇండీ కూటమి ఆందోళన కోసం తెలంగాణ కాంగ్రెస్ వెళ్లి అక్కడ నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ అధిష్టానం నిర్వహిస్తున్న కీలక సమావేశాలకు హాజరవుతూ సర్ ప్రక్రియతో పాటు సీఈసీకి వ్యతిరేకంగా నిర్వహించాల్సిన కార్యక్రమాలు, ఆందోళనలపై చర్చలు జరుపుతున్నారు.కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించేంత వరకు తమ పోరాటం ఆగదని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఇదివరకే తెలిపారు. ఢిల్లీలోని రాహుల్‌గాంధీ నివాసంలో మంగళవారం నిర్వహించిన భేటీలో ఈ విషయంపై చర్చించినట్లు ఆయన వెల్లడించారు. సీఈసీ వ్యవహరిస్తున్న తీరు వల్ల దేశంలో కోట్లాది ప్రజలు ఓటు హక్కును కోల్పోతున్నారని ఆరోపించారు. గతంలో బిహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఓట్లు తొలగించిన తరువాత బీజేపీ అక్కడ విజయాలు సాధించిందని ఆరోపించారు. మహారాష్ట్రలోనూ గెలిచే అవకాశం లేని అభ్యర్థులు విజయాలు సాధించారని కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న వారి ఓట్లతో పాటు పేదలు, దళితుల ఓట్లు, కొన్ని వర్గాల ఓట్లను ఎస్ఐఆర్ ప్రక్రియ సాకుతో తొలగించి లబ్ధి పొందుతున్నారని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఢిల్లీలోని జంతర్ మంతర్‌ను నిరసనల వేదికల జాబితా నుంచి తొలగించడాన్ని కాంగ్రెస్ సహా ఇండీ కూటమి తీవ్రంగా తప్పుపట్టింది. ప్రశాంత వాతావరణంలో నిరసనలు తెలుపుతుంటే, ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నిస్తున్నారన్న కారణంగా అరెస్టులు చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. సర్ ప్రక్రియ ద్వారా రాష్ట్రంలో అక్రమంగా తొలగించిన ఓట్ల వివరాలను వెల్లడిస్తానని, వేదిక ఎక్కడో చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ చాలెంజ్ చేయగా.. తాను ఛాలెంజ్ స్వీకరించానని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు చెప్పడంతో సర్ వివాదం మరింత ముదురుతోంది.

కౌకూర్ విల్లా ఆర్కిడ్స్ దారుణం

హైదరాబాద్ : సాధారణ నివాస ప్రాంతాలతో పోలిస్తే గేటెడ్ కమ్యూనిటీలు అత్యంత సురక్షితమైనవని, అక్కడ రౌండ్-ది-క్లాక్ సెక్యూరిటీ గార్డులు, సీసీ కెమెరాలు, కంట్రోల్డ్ యాక్సెస్ గేట్లు ఉండటం వల్ల పిల్లలు, వృద్ధులు ఎలాంటి భయం లేకుండా తిరగొచ్చని అంతా భావిస్తారు. అయితే, సికింద్రాబాద్ సమీపంలోని కౌకూర్ విల్లా ఆర్కిడ్స్ గేటెడ్ కమ్యూనిటీలో బతుకమ్మ సంబరాల వేళ జరిగిన ఐదేళ్ల పిన్నారి అరేలియా కిడ్నాప్, దారుణ హత్య ఉదంతం ఈ భద్రతా భ్రమలను పూర్తిగా బద్దలు కొట్టింది. రక్షించాల్సిన సెక్యూరిటీ సిబ్బందే హంతకుడిగా మారిన వేళ, అసలు గేటెడ్ కమ్యూనిటీల్లో భద్రత స్థాయి ఎంత అనే తీవ్రమైన ప్రశ్న సమాజం ముందు నిలిచింది. ఈ భయానక ఘటనలో నిందితుడైన విక్రమ్ కుమార్ అనే సెక్యూరిటీ గార్డును అక్టోబర్ 9నే విధుల నుంచి తొలగించినప్పటికీ, అతడు ఎటువంటి అడ్డంకులు లేకుండా సులభంగా కమ్యూనిటీ లోపలికి ప్రవేశించి ఈ దారుణానికి పాల్పడ్డాడు. పండగ వాతావరణంలో ఆడుకుంటున్న చిన్నారిని టార్గెట్ చేసి కిడ్నాప్ చేయడం, అనంతరం హతమార్చడం స్థానికులను తీవ్ర భయాందోళనలకు గురిచేసింది. పోలీసులు సీసీటీవీ ఫుటేజ్, మొబైల్ సిగ్నల్స్ ఆధారంగా నిందితుడిని వేగంగా పట్టుకోగలిగినప్పటికీ, ఆ సాంకేతిక పరిజ్ఞానం నేరం జరగడానికి ముందే అడ్డుకోలేకపోయిందనే చేదు నిజం వ్యక్తమవుతోంది. అనధికార వ్యక్తుల ప్రవేశాలను అడ్డుకోవడానికి ఈ కమ్యూనిటీ గేట్లు బ్యారియర్లుగా పనిచేస్తున్నప్పటికీ, లోపల పనిచేసే సిబ్బంది, డొమెస్టిక్ వర్కర్లు, సర్వీస్ ప్రొవైడర్లు, మాజీ ఉద్యోగుల నుంచే నిజమైన ముప్పు పొంచి ఉన్నప్పుడు ఈ భద్రతా వ్యవస్థలు ఎంతవరకు సరిపోతాయనేది పెద్ద ప్రశ్నగా మారింది. కేవలం గేటెడ్ కమ్యూనిటీల పేరుతో లక్షలాది రూపాయల మెయింటెనెన్స్ చార్జీలు, అధిక ధరలు చెల్లించి నివసించే నివాసితుల ప్రాణాలకు నిజమైన రక్షణ ఎక్కడ ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది.ఈ దారుణం అనేక ప్రాథమిక భద్రతా లోపాలను వేలెత్తి చూపుతోంది. సెక్యూరిటీ ఏజెన్సీలు నిమగ్నం చేసే సిబ్బంది బ్యాక్‌గ్రౌండ్ వెరిఫికేషన్ సరిగ్గా చేస్తున్నాయా లేదా? ఉద్యోగం నుంచి తొలగించిన వారి డిజిటల్, ఫిజికల్ యాక్సెస్ అనుమతులను తక్షణమే ఎందుకు రద్దు చేయడం లేదు? తొలగించిన సిబ్బంది సమాచారాన్ని గేటు వద్ద ఉండే ఇతర గార్డులకు ఎందుకు అప్‌డేట్ చేయడం లేదు? అనే విషయాల్లో యాజమాన్యాల బాధ్యతారాహిత్యం స్పష్టంగా కనిపిస్తోంది. కేవలం సీసీ కెమెరాలు అమర్చినంత మాత్రాన భద్రత లభించదని, మనుషుల ప్రవర్తన, పర్యవేక్షణే ప్రధానమని ఈ ఘటన రుజువు చేసింది.రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు , బిల్డర్లు, కమ్యూనిటీ పాలకవర్గాలు ఇకనైనా కంటితుడుపు భద్రతా చర్యలను పక్కనబెట్టి కఠినమైన ప్రామాణిక నిబంధనలను అమలు చేయాల్సిన అవసరం కనిపిస్తోంది. తి సెక్యూరిటీ గార్డ్, పనిమనిషి, సర్వీస్ ప్రొవైడర్ల వివరాలను స్థానిక పోలీసు స్టేషన్లలో తప్పనిసరిగా నమోదు చేయించాలి. విధుల్లోంచి తొలగించిన సిబ్బంది సమాచారాన్ని కమ్యూనిటీ యాప్‌లలో తక్షణమే డిసేబుల్ చేయడంతో పాటు, గేట్ మైంటెనెన్స్ సిబ్బందికి బయోమెట్రిక్ ప్రొఫైల్స్ ఇచ్చేలా కఠినమైన చట్టాలు రావాల్సిన అవసరం ఉంది. భద్రతా వలయాలు ఉన్నాయని నమ్మే సముదాయాల్లో నివసించే చిన్నారులు, మహిళలు, వృద్ధులకు పూర్తిస్థాయిలో భద్రత లభించినప్పుడే ఇటువంటి ఘోరాలు పునరావృతం కాకుండా ఉంటాయి. కౌకూర్ ఘటన విలాసవంతమైన కమ్యూనిటీల భద్రతా లోపాలపై అందరి కళ్లనూ తెరిపించిన ఒక చేదు హెచ్చరిక.

మెట్రో ఫేజ్-2 పనుల్లో వేగం



హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ విస్తరణ పనులు వేగం పుంజుకుంటున్నాయి. ప్రాజెక్టును వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఎంఆర్ఎల్) కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా, నిర్మాణ పనులను పర్యవేక్షించేందుకు అత్యంత ముఖ్యమైన జనరల్ కన్సల్టెన్సీ (జీసీ)ల నియామక ప్రక్రియపై అధికారులు దృష్టి సారించారు. మొత్తం ఏడు కారిడార్లలో తొలి దశలో నాలుగు కీలక మార్గాలకు జీసీలను ఎంపిక చేసేందుకు చర్యలు చేపట్టారు.మొత్తం రూ.38,595 కోట్ల అంచనా వ్యయంతో 122.9 కిలోమీటర్ల మేర మెట్రో ఫేజ్-2 విస్తరణ పనులు జరగనున్నాయి. ఇందులో భాగంగా రాయదుర్గం-కోకాపేట (11.6 కి.మీ.), ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), ఎల్బీనగర్-హయత్‌నగర్(7.1 కి.మీ.), మియాపూర్-పటాన్‌చెరు (13.4 కి.మీ.) కారిడార్ల పనుల పర్యవేక్షణ కోసం రెండు నెలల క్రితం టెండర్లు పిలిచారు. అయితే, ఆశించిన స్థాయిలో కంపెనీలు ముందుకు రాకపోవడంతో టెండర్ల గడువును ఈ నెల 22 వరకు పొడిగించారు. ఈ నాలుగు కారిడార్లకు జీసీల నియామకం పూర్తయితే పనుల్లో గణనీయమైన పురోగతి సాధించవచ్చని అధికారులు భావిస్తున్నారు.నిర్మాణ పనుల్లో జీసీల పాత్ర అత్యంత కీలకం. ప్రాజెక్టు డిజైన్ల రూపకల్పన, పనుల నాణ్యత పర్యవేక్షణ, కాంట్రాక్టర్లు, ఇతర సంస్థలతో సమన్వయం చేయడం వీరి ప్రధాన బాధ్యత. నిర్మాణ సమయంలో తలెత్తే సాంకేతిక సమస్యలకు పరిష్కారాలు సూచిస్తూ, ప్రాజెక్టు పురోగతిని ఎప్పటికప్పుడు హెచ్ఎంఆర్ఎల్‌కు నివేదించాల్సి ఉంటుంది. జీసీల ఎంపికను 'క్వాలిటీ కమ్ కాస్ట్ బేస్డ్ సెలక్షన్' (క్యూసీబీఎస్) పద్ధతిలో చేపట్టనున్నారు. అంటే, సంస్థల గత పనితీరు, సాంకేతిక సామర్థ్యం, నాణ్యతతో పాటు వారు కోట్ చేసిన వ్యయాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని పారదర్శకంగా ఎంపిక చేస్తారు.మరోవైపు, ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పాతబస్తీ మెట్రో కారిడార్ (ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట) పనుల్లో ప్రధాన అడ్డంకి అయిన భూసేకరణ దాదాపుగా కొలిక్కి వచ్చింది. గతంలో అలైన్‌మెంట్‌లో మార్పుల కారణంగా అవసరమైన ఆస్తుల సంఖ్యను 1,400 నుంచి 888కి తగ్గించారు. ఇప్పటివరకు ఇందులో 833 ఆస్తులను సేకరించగా, మిగిలిన 55 ఆస్తుల సేకరణను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేసేందుకు అధికారులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ మార్గంలో పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రాధాన్యమిస్తున్నారు. తొలగించిన ప్రతీ చెట్టుకు బదులుగా వేరే ప్రాంతంలో ఆరు మొక్కలు నాటాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

ఎన్నికల ముందు ఇరాన్‌పై దాడి?

ట్రంప్, నెతన్యాహు మధ్య రహస్య చర్చలు

ఎన్నికల ముందు ఇరాన్‌పై సైనిక చర్యకు ట్రంప్, నెతన్యాహు చర్చలు

ఇరాన్ అణు కార్యక్రమాన్ని పునరుద్ధరిస్తోందని నెతన్యాహు ఆందోళన

ముందుకెళ్లండి అని చెప్పి.. సలహాదారులతో మాట్లాడి వెనక్కి తగ్గిన ట్రంప్

సైనిక చర్యకు అమెరికా రక్షణ మంత్రి మొగ్గు, ఇతర సలహాదారుల వ్యతిరేకత

ఇరు దేశాల సైనిక బలగాలు అప్రమత్తం, పూర్తిస్థాయిలో సన్నాహాలు

వాషింగ్టన్: అంతర్జాతీయంగా తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసే కీలక పరిణామం ఒకటి తెరపైకి వచ్చింది. అమెరికా, ఇజ్రాయెల్ దేశాల్లో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇరాన్‌పై కొత్తగా సైనిక చర్య చేపట్టే అంశంపై ఇరు దేశాల నేతలు చర్చించినట్లు విశ్వసనీయ వర్గాల కథనాలు వెల్లడిస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు మధ్య గత వారం ఈ కీలక సంభాషణలు జరిగినట్లు పలువురు అధికారులు తెలిపారు. ఈ పరిణామం మధ్యప్రాచ్యంలో మరోసారి యుద్ధ మేఘాలను కమ్ముకునేలా చేస్తోంది. ఇజ్రాయెల్ నిఘా వర్గాల సమాచారం ప్రకారం, ఇరాన్ తన అణు కార్యక్రమానికి సంబంధించిన కొన్ని భాగాలను పునరుద్ధరించే ప్రయత్నాల్లో ఉందని నెతన్యాహు, ట్రంప్‌కు వివరించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా 'పికాక్స్ మౌంటెన్' వంటి ప్రదేశాల్లో అనుమానాస్పద కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సైనిక చర్యను పునఃప్రారంభించేందుకు నెతన్యాహు తీవ్ర ఆసక్తి చూపారని, దీనిపై ముందుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని ట్రంప్ ఆయనకు చెప్పినట్లు ఒక అమెరికా అధికారి పేర్కొన్నారు.

అయితే, ట్రంప్ దీనిపై ఎటువంటి కచ్చితమైన హామీ ఇవ్వలేదని సమాచారం.మొదట ఈ ఆలోచనకు ట్రంప్ సానుకూలంగా ఉన్నప్పటికీ, తన సలహాదారులతో సంప్రదించిన తర్వాత వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది.

అలసిన ఉద్యమ కెరటం

- బీఆర్ఎస్ నాయకులు అబ్దుల్ అజీజ్ హాజీ మృతి

పెద్దపల్లి,అక్టోబర్ 15:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ఉమ్మడి జిల్లా జడ్పీ కో-ఆప్షన్ మెంబర్ ఎం.డి.అబ్దుల్ అజీజ్ హాజీ ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన మృతితో పెద్దపల్లి నియోజకవర్గంతో పాటు జిల్లా బిఆర్ఎస్ వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది. 2001లో పార్టీ ఆవిర్భావ సమయం నుంచే బీఆర్ఎస్,నాటి టిఆర్ఎస్ సిద్ధాంతాలకు ఆకర్షితులైన అజీజ్ హాజీ,సి.సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.నాటి నుండి పార్టీ అప్పగించిన ప్రతి బాధ్యతను క్రమ శిక్షణతో నెరవేరుస్తూ, ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారు.తెలంగాణ సాధన పోరాట ఉద్యమంలో ముందు నిలిచి అనేక ధర్నాలు,రాస్తారోకోలు,సభలు,సమావేశాల్లో పాల్గొని సమైక్య పాలకుల నిర్బంధాలను సైతం ఎదుర్కొన్నారు.పదవుల కంటే ప్రజాసేవే పరమావధిగా భావించిన ఆయన,ఉమ్మడి కరీంనగర్ జిల్లా జడ్పీ కో-ఆప్షన్ మెంబర్‌గా సేవలందిస్తూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి, మైనార్టీల సంక్షేమానికి విశేష కృషి చేశారు.ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుంటూ ప్రజల,నాయకుల,కార్యకర్తల అభిమానాన్ని సంపాదించుకున్నారు. ఆయన మృతి పట్ల వలువురు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,సీనియర్ నాయకులు,స్థానిక ప్రజలు సంతాపం వ్యక్తం చేశారు.అజీజ్ హాజీ కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తూ,ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.తెలంగాణ ఉద్యమంలోనూ,పార్టీ అభివృద్ధిలోనూ ఆయన అందించిన సేవలను స్థానిక నాయకులు ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.



ధర్మపురిలో చిల్డ్రన్ పార్క్, బస్తీ దవాఖాన ప్రారంభం..



వెల్గటూర్, సెప్టెంబర్ 15, ప్రజాకలం, ప్రతినిధి :

జగిత్యాల జిల్లా, ధర్మపురి-కమలాపూర్ రహదారి పక్కన గల ఇందిరమ్మ కాలనీలో నూతనంగా నిర్మించిన చిల్డ్రన్ పార్క్, బస్తీ దవాఖానను సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం ప్రారంభించారు.

అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతు పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, ప్రజల ఆరోగ్య పరిరక్షణక కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతన ఇస్తోందని తెలిపారు. చిన్నారులు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆటపాటలతో గడిపేందుకు చిల్డ్రన్ పార్కులు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అదేవిధంగా, బస్తీ దవాఖాన ద్వారా స్థానిక ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందని పేర్కొన్నారు. ప్రజలు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనభట్ల దినేష్, ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు విదేశాల్లో ఉద్యోగాలు

- జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్



పెద్దపల్లి,అక్టోబర్ 15(ప్రజాకలం జిల్లా ప్రతినిధి): తెలంగాణ ప్రభుత్వ కార్మిక,ఉపాధి,శిక్షణ మరియు కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న తెలంగాణ ఓవర్సీస్.మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ ద్వారా పెద్దపల్లి జిల్లాకు చెందిన అర్హులైన నిరుద్యోగ యువతకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఒమన్,బహ్రెయిన్,యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్- అబుదాబి,కువైట్,ఖతార్ దేశాల్లో వివిధ రంగాలకు సంబంధించిన ఉద్యోగాలకు తగిన అర్హతలు,అనుభవం కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.ఈ విదేశీ ఉద్యోగాల వివరాల ప్రకారం.. ఒమన్ దేశంలో పదవ తరగతి,ఇంటర్మీడియట్ లేదా డిప్లొమా అర్హతతో అగ్రికల్చర్ వర్కర్ ఉద్యోగాలు, బహ్రెయిన్‌లో ఏదైనా డిగ్రీ అర్హతతో లాస్ రికవరీ సూపర్వైజర్ పోస్టులు ఉన్నాయి. అలాగే యూఏఈ-అబుదాబిలో డ్రిల్లింగ్, డౌన్‌హోల్,కంప్లీషన్ టూల్స్ అనుభవంతో పాటు బీఈ మెకానికల్ విద్యార్హత కలిగిన పైప్‌లైన్ రిపేర్ మరియు ఇంటెగ్రిటీ ఎక్విప్‌మెంట్ ఉద్యోగాలు,కువైట్‌లో బీఎస్సీ లేదా డిప్లొమా అర్హతతో సూపర్వైజర్,కెమిస్ట్ పోస్టులు అందుబాటులో ఉన్నాయి.ఖతార్ దేశంలో సంబంధిత నర్సింగ్ విద్యతో పాటు అవసరమైన ప్రొఫెషనల్ లైసెన్స్ కలిగిన నర్స్ టెక్నీషియన్,నర్సింగ్ లైసెన్స్‌డ్ ప్రాక్టీషనర్ నర్స్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవచ్చు.జిల్లాలోని అర్హులైన నిరుద్యోగ యువత తమ విద్యార్హతలు,అనుభవానికి తగిన ఉద్యోగాలను ఎంచుకుని దరఖాస్తు చేసుకోవాలని,మరిన్ని వివరాల కోసం టామ్‌కామ్ హెల్ప్‌లైన్ నంబర్లు 08035524946, 040-23342040 లను సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో కోరారు.

తెలంగాణలో బిజెపి పుంజుకుంటుంది: ఈటెల



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) 295 బౌరంపేట్ డివిజన్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో డివిజన్ పరిధి వివిధ కాలనీలు పార్టీలకు చెందిన నేతలు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. డివిజన్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మాట్లాడుతూ ... సుమారు 100కి పైగా బీజేపీ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పాలన దీనికి నిదర్శనం కాంగ్రెస్ పార్టీ నీతిమాలిన రాజకీయాలు చేస్తూ వారు అధికారంలోకి వస్తే ఒక తీరు వారు ఓడిపోతే ఈవీఎంల ట్యాంపరింగ్ అని డ్రామాలాడుతున్నారు కేరళలో యూడీఎఫ్ తమిళనాడులో టీవీకే మాత్రమే సగం రాష్ట్రాల్లో మాత్రమే ఎందుకు వస్తుంది. మోడీ అబ్కి బార్ చార్ సౌ పార్ అనే నినాదంతో పోయిన సొంతంగా 241 సీట్ల దగ్గర ఆగేది కాదు చీనూ 290 మాత్రమే వచ్చేవి కావు, వెలువడిన ఫలితాలు హిమాచల్ ప్రదేశ్ లో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నది అక్కడ 12 జిల్లా పరిషత్ ఎన్నికలు జరిగితే 11 సీట్లు బీజేపీ విజయం సాధించడం అంటే మాటలు కాదు మరి అక్కడ బ్యాలెట్ పద్ధతిలో జరిగిన ఎన్నికలు రేపు తెలంగాణలో జరగబోయే గ్రేటర్ ఎన్నికల్లో ఇవే ఫలితాలు పునరావృతం కాబోతున్నాయి తెలంగాణలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి చేతకాని నియంతృత్వ, నిరంకుశ పాలన విసుగు చెందిన ప్రజలు వాళ్లతోని ఏమి కాదని ఇప్పటికే వాళ్ళు ఎలాంటి జిమ్మిక్కులు చేసినా ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి రెండు కార్పొరేషన్లు చేసిన మూడు చేసినా బల్దీయాలో ఎగిరేది బీజేపీ జండానే అన్నారు.

అభివృద్ధిలో పోరాటంలో ప్రజల కోసం నిరంతరం బిజెపి పార్టీ అనే ప్రజలు గ్రహించారని తెలుసుకోలేక పోతున్న కాంగ్రెస్ పార్టీ అన్నారు . ఈకార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఉ పాధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి, మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షులు డి గిరివర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎస్ జంగారెడ్డి, రాష్ట్ర ఎస్టీ మోర్చా ఉ పాధ్యక్షులు దాసరి శ్యామ్ రావు, జిల్లా మాజీ కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనె మల్లారెడ్డి, మాజీ ఎంసీఐ బోర్డ్ మెంబర్ పి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు శేఖర్ యాదవ్, జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు ఎం వెంకటేష్ నాయక్, మాజీ కౌన్సిలర్ ఎంబరి ఆంజనేయులు సీనియర్ నాయకులు డి.ప్రభాకర్ రెడ్డి, ఆర్ నర్సింహాచారి, నర్కిల్ పరిది డివిజన్ అధ్యక్షులు ఏ.శ్రీనివాస్ యాదవ్, ఆకుల విజయ్, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ నర్సింగ్ రావ్, యువ నాయకులు ఎం.అతీష్ బాబు, సారనవీన్ కుమార్, గణేష్ ముదిరాజ్, బాలగారి శ్రీకాంత్, విజయ్ భాస్కర్ రెడ్డి, దుర్గావిహార్ నవీన్, పాల్గొన్నారు.

చేరిన వారిలో సారెగూడెం కర్రోల సత్యనారాయణ, శిరీష, ప్రణీత్ ఫ్లోరా, శ్రీరామ్ నగర్, సింహపురి కాలనీ మహేష్ ప్రవీణ్ మల్లంపేట్ వెంకట్ కుమార్ రెడ్డి, రాఘవేంద్ర గుట్టుల, ప్రవీణ్ జెట్టి, భాస్కర్ రాయుడు, శ్రీహరి గుట్టుల, విజయ్ బాగానే, భారత్ కుమార్ రెడ్డి మహేష్ కుమార్ 50 గజాలు, వివిధ కాలనీ వాసులు 100 మందికి పైగా బిజెపి పార్టీలో చేరారు.





రాఘవపురంలో మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

పరామర్శించి అండగా నిలిచిన పీఏసీఎస్ చైర్మన్ శ్యామ్‌గౌడ్, సర్పంచ్ శ్రీకాంత్‌గౌడ్

బీబీనగర్, అక్టోబర్,15 (ప్రజాకలం): మండలంలోని రాఘవపురం గ్రామానికి చెందిన కోర్ని పెద్ద బస్వయ్య, గొలనుకొండ శ్రీరాములు అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాలను పీఏసీఎస్ చైర్మన్ పొట్టోళ్ల శ్యామ్‌గౌడ్, గ్రామ సర్పంచ్ సిద్ధగోని శ్రీకాంత్‌గౌడ్ పరామర్శించారు. మృతుల కుటుంబాలకు అండగా నిలుస్తూ ఆర్థిక సహాయం అందజేశారు. శ్యామ్‌గౌడ్ ఒక్కో కుటుంబానికి రూ.5,000, సర్పంచ్ శ్రీకాంత్‌గౌడ్ రూ.3,000 చొప్పున అందించారు. గొలనుకొండ శ్రీరాములు కుటుంబానికి వార్డు సభ్యులు న్యాలపట్ల అజయ్‌గౌడ్ రూ.2,000 ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు తోరుపునూరి రవి, గ్రామ శాఖ అధ్యక్షుడు మేకల కుమారస్వామి, కోర్ని మైసయ్య, మేకల బాలయ్య, కోర్ని చంద్రయ్య, అంబటి చంద్రయ్య, బుయ్య బస్వయ్య, న్యాలపట్ల జ్ఞానేశ్వర్, కోర్ని గణేష్, పొట్టోళ్ల అశోక్, రక్తని మల్లేష్, గొలనుకొండ శ్రీశైలం, పెంటయ్య, రాజు, తెలజూరి మల్లేష్, గొలనుకొండ మురళి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష

ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, తాగునీరు, సాగునీటి సమస్యలపై చర్చ

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 15 (ప్రజా కలం)

ప్రజాపాలనలో భాగంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రం లో ప్రజా



సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, పెన్షన్ల పంపిణీ, తాగునీరు, సాగునీటి సమస్యలు, వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై చర్చించారు. అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని, స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కరించాలని సూచించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వంగూరి పాండు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పునూతల వెంకటేష్, పీఏసీఎస్ చైర్మన్లు పాక మల్లేష్ యాదవ్, కళ్లెం రాఘవరెడ్డి, జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

భవానీ నగర్ కాలనీలో పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలి: ఆకుల

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) సూరారం సమీపంలోని భవానీ నగర్ కాలనీలో సుమారు 100--200 మీటర్ల మేర పెండింగ్‌లో ఉన్న రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించాలని కాలనీ వాసులు అధికారులను కోరారు. ఈ మసమస్యపై కాలనీ వాసులు గతంలో 15-12-2025న కుత్బుల్లాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించగా, డివిజన్ విభజన అనంతరం 08-10-2026న కొంపల్లి డిప్యూటీ కమిషనర్‌తో కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్‌కు మరోసారి వినతిపత్రం అందజేశారు. అయినప్పటికీ, రోడ్డు పనుల విషయంలో స్పష్టమైన చర్యలు లేకపోవడంతో కాలనీ వాసులు మరోసారి అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. కాలనీ వాసులు క్రమం తప్పకుండా మున్సిపల్, ఆస్తి పన్నులు చెల్లిస్తున్నప్పటికీ, కనీస రోడ్డు సౌకర్యం లేకపోవడం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈసమస్య పరిష్కారంలో ఎటువంటి జాప్యం లేకుండా, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈనేపథ్యంలో, డిప్యూటీ కమిషనర్ కొంపల్లి సానుకూలంగా స్పందించి, సమస్యకు సంబంధించిన ప్రతిపాదనలను ఇంజినీరింగ్ విభాగానికి పంపించడం జరిగింది. క్షేత్రస్థాయిలో రోడ్డు పరిస్థితిని పరిశీలించి, అవసరమైన ఎస్టిమేట్ తయారు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈసందర్భంగా కంది శ్రీరాములు, అంగడి మల్లేష్, దేవర రమేష్, పులి బలరాం, నల్ల జై శంకర్ గౌడ్ తదితరులు పాల్గొని, రోడ్డు సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని కోరారు. తక్షణమే సైట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించి, ఎస్టిమేట్ తయారు చేసి, అవసరమైన అనుమతులు పొందిన అనంతరం టెండర్ ప్రక్రియను పూర్తి చేసి రోడ్డు పనులను ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేలా అధికారులు స్పందించి, ఎన్నో రోజులుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.



ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ భరోసా

- పేద ప్రజల ముఖంలో చిరునవ్వు చూడటమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- స్మార్ట్ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లతో పేదలకు భరోసా

- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



వలిగొండ అక్టోబర్ 15 (ప్రజా కలం ప్రతినిధి)

పేద ప్రజల ముఖంలో చిరునవ్వు చూడటమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.వలిగొండ మండల కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్ లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, వలిగొండ మండలంలోని పలు గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను, ఇంది రమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అర్హులైన పేద కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు అందించడం ద్వారా ఆహార భద్రతకు భరోసా కల్పించడంతో పాటు,ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేందుకు మరింత సౌలభ్యం కలుగుతుందని తెలిపారు.అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డుల ద్వారా అందాల్సిన ప్రయోజనాలు సక్రమంగా చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.అదేవిధంగా, సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు గృహ వసతి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు ప్రొసీడింగ్స్ అందించడం ద్వారా వారి సొంతింటి కల సాకారమయ్యేందుకు మార్గం సుగమం అవుతుందని అన్నారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ,అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా పనోచేయడమే మా ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి,ఎమ్మార్వో దశరథ,పిఏసిఎస్ చైర్మన్ గరిసే రవి,మండల పార్టీ అధ్యక్షులు బత్తిని సహదేవ్,వివిధ గ్రామాల సర్పంచ్ లు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఫుట్‌పాత్‌లు ఆక్రమిస్తే కఠిన చర్యలు

-కాచిగూడ ట్రాఫిక్ సీఐ వి.వి.కౌశిక్ హెచ్చరిక

వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగిస్తే సహించేది లేదు

వ్యాపారులు సహకరించాలి



అంబర్‌పేట్ అక్టోబర్ 15(ప్రజాకలం న్యూస్)

రోడ్లను, ఫుట్‌పాత్‌లను ఆక్రమించి సాధారణ ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తే ఎంతటి వారైనా సరే చట్టపరమైన చర్యలు తప్పవని కాచిగూడ ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి.వి.కౌశిక్ హెచ్చరించారు. నియోజకవర్గ పరిధిలోని ప్రధాన కూడళ్లలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, రహదారుల ఆక్రమణలపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా సీఐ వి.వి.కౌశిక్ మాట్లాడుతూ కొంతమంది వ్యాపారులు, తోపుడు బండ్ల నిర్వాహకులు తమ దుకాణాల పరిధిని దాటి రోడ్లపైకి రావడం వల్ల విపరీతమైన ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. పాదచారులు నడవడానికి కేటాయించిన ఫుట్‌పాత్‌లను సైతం ఆక్రమించడం వల్ల ప్రజలు ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని రోడ్లపై నడవాల్సి వస్తోందని అన్నారు.

ప్రత్యేక డ్రైవ్‌లు భారీ జరిమానాలు

రాబోయే రోజుల్లో జీహెచ్ఎంసీ అధికారుల సమన్వయంతో కాచిగూడ ట్రాఫిక్ పోలీస్ పరిధిలో ప్రత్యేక నిఘా డ్రైవ్‌లు నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. నిబంధనలు ఉల్లంఘించి రోడ్లపై ఇష్టానుసారంగా వాహనాలు పార్క్ చేసినా, దుకాణాల సామాగ్రిని రోడ్డుపైకి వేసినా భారీ జరిమానాలతో పాటు సదరు వస్తువులను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు.

ఎట్టకేలకు అలికేఫ్ చౌరస్తాలోని వైన్స్ ముందు వాహనాల లైన్ క్లియర్


ఆలీకేఫ్ చౌరస్తాలోని జ్యోతిరావుపూలే విగ్రహం నుండి వాటర్ వర్క్స్ ఫాంగేట్ వరకు ఫుట్పాత్ లను ఆక్రమించి రోడ్డుకు అడ్డంగా నిలిపిన వాహనాలను,వస్తు సామాగ్రిని ట్రాఫిక్ పోలీసులు తొలగించారు.ఈ స్పెషల్ డ్రైవ్ లో సిఐతో పాటు ఎస్సై లు కె.టి నాయక్, జ్ఞానేశ్వర్, ఏఎస్ఐ విజయ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.



బయో గ్యాస్ కంపెనీకి భూమి పూజ

వలిగొండ అక్టోబర్ 15 ప్రజాకలం:

వలిగొండ మండల పరిధిలోని నర్సాపురంలో అతిరద్ గ్రూప్ ప్రైవేట్ లిమిటెడ్ సౌజన్యంతో నెలకొల్పబడిన మత్స్యగిరి బయోగ్యాస్ కంపెనీకి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ బాలకృష్ణ మాట్లాడుతూ బయోగ్యాస్ కంపెనీని గ్రామీణ ప్రాంతంలో నెలకొల్పబడడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని, దీని ద్వారా ఎంతో మంది రైతులకు లబ్ధి చేకూరడంతో పాటు గ్రామీణ యువతకు పట్టణాలకు వెళ్లకుండా ఉపాధి అవకాశాలు దొరుకుతాయని అన్నారు.ఈ బయోగ్యాస్ కంపెనీలు తెలంగాణలో 25 ఆంధ్రాలో 25 నెలకొల్పేందుకు శ్రీకారం చుట్టామని మొట్టమొదటి బయోగ్యాస్ కంపెనీ మత్యాద్రి పుణ్యక్షేత్ర పరిధిలో ప్రారంభించడం శుభ సూచకమని అన్నారు.ఈ కార్యక్రమంలో భూమి యజమాని పిసరి వెంకటరెడ్డి, నర్సాపురం సర్పంచ్ కావటి మంజుల ఉప్పలయ్య,సామ సరస్వతి రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా కట్ట మైసమ్మ తల్లి బోనాలు

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 15 (ప్రజా కలం)

పట్టణంలోని పెద్ద చెరువు వద్ద ఉన్న శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణం, నూతన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో భాగంగా గురువారం అమ్మవారి కల్యాణం, బలిహరణం, ఊరేగింపు, బోనాలు వైభవంగా



నిర్వహించారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. వేదమంత్రాల నడుమ భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్లు పాక మల్లేష్ యాదవ్, కళ్లెం రాఘవరెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వంగూరి పాండు, మండల అధ్యక్షులు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, ఆలయ చైర్మన్ ముప్పిడి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు ఇబ్రహీంపట్నం అంజయ్య, గుణంగారి దినేష్ రెడ్డి, పోతగల్లు దానయ్య, కొమ్ము లక్ష్మణ్, గౌరవ సలహాదారులు బొక్క బాల్ రెడ్డి, కొయ్యడ నరసింహ, గునిగంటి మల్లేష్, చేరాల నరసింహ, ఉపాధ్యక్షులు మెరుగు బాలకృష్ణ యాదవ్, కేసారం బాల్ రెడ్డి, నల్ల నాగేశ్వర్, ప్రధాన కార్యదర్శి దొడ్డమోని దినేష్ యాదవ్, సహాయ కార్యదర్శులు సంకు నరసింహ, గోర్కంటి బాలయ్య, దొడ్డమోని ప్రభాకర్, కోశాధికారి మోటె మహేష్, వంగూరి సైదులు, కొమ్ము చంద్రయ్య, సాంస్కృతిక కార్యదర్శి సొల్లు శంకరయ్య, సహాయ సాంస్కృతిక కార్యదర్శి సైదులు సత్యనారాయణ, మెరుగు గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులందరిపై ఆరోపణలా..?

- కోటగల్ల రాజ్ కుమార్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన జర్నలిస్టు వర్గాలులి

మహేశ్వరం, అక్టోబర్ 15 (ప్రజా కలం):

రావిరాల శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ దేవస్థానం లెక్కింపు అంశంపై కోటగల్ల రాజ్ కుమార్ క్రైమ్ మిర్రర్ అనే వాట్సాప్ గ్రూపులో చేసిన వ్యాఖ్యలను జర్నలిస్టు వర్గాలు తీవ్రంగా ఖండించాయి."వెంకటేష్, దిలీప్ కొంతమంది ఉమ్మడిగా ఏర్పడి" అంటూ ఆయన చేసిన వ్యాఖ్య ఇద్దరిపైనే కాదు, మొత్తం విలేకరులందరిపైనా ఆరోపణ చేసినట్లేనని సీనియర్ జర్నలిస్టులు వెంకటేష్, దిలీప్ ఆవేదన వ్యక్తం చేశారు.ఎలాంటి ఆధారాలు లేకుండా జర్నలిస్టులందరినీ ఒకే గాటన కట్టి, విలేకరుల ముసుగులో బెదిరిస్తున్నారని, డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించడం జర్నలిస్టు వ్యవస్థకే అవమానకరమని వారు మండిపడ్డారు. తాము గత కొన్ని సంవత్సరాలుగా నిజాయితీగా విలేకరులుగా పనిచేస్తున్నామని, తెలంగాణ ఉద్యమంలో కలంతో సేవ చేశామని గుర్తుచేశారు.

అధికార పార్టీలో ఉంటూ ఇలాంటి వ్యాఖ్యలు సరికాదు

అధికార కాంగ్రెస్ పార్టీలో ఉంటూ బాధ్యత మరచి, విలేకరులందరినీ కించపరిచేలా మాట్లాడడం సరికాదని, ఇది పార్టీ ప్రతిష్టను కూడా దిగజారుస్తుందని వారు అన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వెంటనే స్పందించి, జర్నలిస్టులపై ఆరోపణలు చేసిన కోటగల్ల రాజ్ కుమార్ పై కఠిన చర్యలు తీసుకోవాలని, బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మహేశ్వరం నియోజకవర్గంలోని జర్నలిస్టు సంఘాలన్నీ కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

దేశానికి ఆదర్శం..కలాం జీవితం

-నిరుపేద నుంచి రాష్ట్రపతి వరకు..
ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఘన నివాళి..

పటాన్‌చేరు, అక్టోబర్ 15 (ప్రజా కలం) ప్రతినిధి

నిరుపేద కుటుంబంలో జన్మించి దేశ అత్యున్నత రాష్ట్రపతి పదవిని అధిరోహించిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితం ప్రతి ఒక్కరికీ



స్ఫూర్తిదాయకమని పటాన్‌చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కొనియాడారు. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా పటాన్‌చేరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఉన్న ఆయన కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. దేశానికి ఆయన అందించిన సేవలను స్మరించుకుంటూ, శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత్ కీర్తిని ప్రపంచానికి చాటిన మహనీయుడిగా అభివర్ణించారు. కలాం ఆశయాలు, క్రమశిక్షణ, పట్టుదల యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్, సీనియర్ నాయకులు పరమేష్, అశోక్, శ్రీధర్ చారి, పృథ్వీరాజ్, వెంకటేష్, ఆశమ్, కొండల్, శ్యాం, షకీల్, రామ్మోహన్, వీరారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు..

కుస్తీ పోటీలకు భద్రత కరువు.!

పోలీసుల తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం

పటాన్‌చెరు, అక్టోబర్ 15 (ప్రజా కలం) ప్రతినిధి

రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలకు పటాన్‌చెరును కేంద్రంగా



తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలకు పోలీసు బందోబస్తు కల్పించడంలో వైఫల్యం చెందారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై డీజీపీ, ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు. పటాన్‌చెరు మైత్రి మైదానంలో 70వ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో అండర్-17 బాలబాలికల రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలను జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. పది ఉమ్మడి జిల్లాల నుంచి 200 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడాకారులకు అవసరమైన సదుపాయాలను తన సొంత నిధులతో కల్పిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, క్రీడా నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు..



కేటీఆర్ కోసం ఎదురుచూస్తున్న మల్లన్నసాగర్ నిర్వాసితులు

- గజ్వేల్‌కు వస్తే బ్రహ్మరథం పడతాం.
- ఇప్పటికైనా సమస్యలు పరిష్కారమవుతాయేమో
- గతంలో కేసీఆర్ కూడా చాలాసార్లు వస్తానన్నారు.
- టీఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరి ముదిరాజ్



గజ్వేల్,
అక్టోబర్ 15 (ప్రజా కలం ప్రతినిధి):

కేటీఆర్ గజ్వేల్‌కు వస్తానని ప్రకటించడం శుభపరిణామమని, ఆయన ముందుగా మల్లన్నసాగర్ నిర్వాసితుల ఇళ్లకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవాలని టీఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొట్టాల యాదగిరి ముదిరాజ్ డిమాండ్ చేశారు.గురువారం గజ్వేల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.కేటీఆర్ గజ్వేల్‌కు వస్తే ఘన స్వాగతం పలుకుతామని, బ్రహ్మరథం పడతామని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో సర్వం కోల్పోయిన మల్లన్నసాగర్ భూ నిర్వాసితులు తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందనే ఆశతో ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. కేటీఆర్ పర్యటనతోనైనా గతంలో పరిష్కారం కాని సమస్యలకు మోక్షం లభిస్తుందేమోనని ఆశాభావం వ్యక్తం చేశారు.గతంలో కేసీఆర్ సైతం గజ్వేల్‌కు వస్తానని పలుమార్లు చెప్పారని,అయితే ఆ మాట ఆచరణకు నోచుకోలేదని యాదగిరి విమర్శిం చారు. ప్రస్తుతం కేటీఆర్ కూడా గజ్వేల్‌కు వస్తానని చెప్పడంతో ప్రజల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయని అన్నారు.

నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

మల్లన్నసాగర్ ప్రాజెక్టు కారణంగా నిర్వాసిత గ్రామాల ప్రజలు ఎన్నో ఆశలతో పునరావాస ప్రాంతాలకు తరలివచ్చారని,ప్రస్తుతం అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని యాదగిరి ఆవేదన వ్యక్తం చేశారు.నిర్వాసితులకు అండగా నిలవాల్సిన బాధ్యత నాయకులపై ఉందన్నారు.

కేటీఆర్ గజ్వేల్ పర్యటనకు వచ్చినప్పుడు నిర్వాసితుల సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. గజ్వేల్ ఎమ్మెల్యేగా కేసీఆర్‌ను నమ్మి ఓటేసిన ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నారని, ఆయన మాత్రం ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కే పరిమిత మయ్యారని విమర్శించారు. ప్రతిపక్ష నేతగా బాధ్యతలు నిర్వహిస్తున్న కేసీఆర్ ఇప్పటికైనా ప్రజల మధ్యకు వచ్చి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.తండ్రి,కొడుకులు గజ్వేల్ ప్రజలకు హామీలు ఇచ్చి వాటిని విస్మరించడం మానుకోవాలని హితవు వలికారు.ప్రజల సమస్యలు పరిష్కరించకపోతే తామే ఎర్రవల్లికి వెళ్లి గజ్వేల్ ప్రజల ఇబ్బందులను కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తామని కొట్టాల యాదగిరి ముదిరాజ్ స్పష్టం చేశారు.



ఇంటిగ్రేటెడ్ మార్కెట్ డంపింగ్ యార్డును తలపిస్తోంది

-ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలి
- లేనిపక్షంలో ధర్నాలు,రాస్తారోకోలు.
- రాజీవ్ రహదారి దిగ్బంధం: వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, అక్టోబర్ 15 (ప్రజా కలం ప్రతినిధి):


గజ్వేల్ పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ చెత్తాచెదారం,కుళ్లిన కూరగాయలు,పూలు, ప్లాస్టిక్,మాంసపు వ్యర్థాలతో నిండిపోయి డంపింగ్ యార్డును తలపిస్తోందని గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి విమర్శించారు.గురువారం మార్కెట్‌ను సందర్శించి అక్కడి దుస్థితిని పరిశీలించారు.ఆరు నెలలుగా జీతాలు అందక ఇబ్బందులు పడుతున్న పారిశుధ్య కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్‌లో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.ఇతర ప్రాంతాల నుంచి అధికారులు,ప్రజాప్రతినిధులు వచ్చి పరిశీలించేలా అన్ని సౌకర్యాలతో మార్కెట్‌ను నిర్మించారని గుర్తుచేశారు.అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో మార్కెట్ నిర్వహణ పూర్తిగా గాడి తప్పిందని విమర్శించారు.

ఆరు నెలలుగా అందని జీతాలు

మార్కెట్‌లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు ఆరు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం దారుణమని ప్రతాప్‌రెడ్డి మండిపడ్డారు.మార్కెట్ సందర్శన సందర్భంగా కార్మికులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చి కన్నీటిపర్యంతమయ్యారని తెలిపారు. వేతనాలు అందక కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారిందని, బతుకమ్మ, దసరా పండుగలను కూడా సంతోషంగా జరుపుకోలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేసినట్లు చెప్పారు. కార్మికుల ఇబ్బందులను గుర్తించి వారికి ఆర్థిక సహాయం అందించారు.పెండింగ్‌లో ఉన్న వేతనాలను శుక్రవారం లోగా చెల్లించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో కార్మికులతో కలిసి ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించడంతోపాటు రాజీవ్ రహదారిని దిగ్బంధిస్తామని హెచ్చరించారు.

దుకాణదారులకు తప్పని ఇబ్బందులు

గజ్వేల్ మార్కెట్‌కు ప్రతిరోజూ వేలాది మంది వచ్చి కూరగాయలు,పండ్లు,పూలు,నిత్యావసర సరుకులు, మాంసం కొనుగోలు చేస్తుంటారని ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు.అయితే మార్కెట్‌లో పేరుకుపోయిన వ్యర్థాల కారణంగా దుర్వాసన,దోమల బెడద పెరిగాయని,పారిశుధ్య పరిస్థితులు వ్యాపారాలపై ప్రభావం చూపుతున్నాయని దుకాణదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.మార్కెట్ నిర్వహణపై అధికారులు తక్షణమే దృష్టి సారించి పరిశుభ్రతను మెరుగుపరచాలని కోరారు.మార్కెట్ ఆవరణలో నిర్మిస్తున్న షట్టర్ల నాణ్యతపైనా ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు.నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోతే క్వాలిటీ కంట్రోల్ అధికారులకు ఫిర్యాదు చేస్తామని కాంట్రాక్టర్లు, అధికారులను హెచ్చరించారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి వెంటనే స్పందించి కార్మికులకు జీతాలు చెల్లించడంతోపాటు మార్కెట్ నిర్వహణను మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్,వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్ కార్ పద్మాబాయి నర్సింగరావు,స్థానిక కౌన్సిలర్ అత్తిలి శ్రీనివాస్,లక్ష్మాపూర్ మాజీ సర్పంచ్ కొలిచేలిమి స్వామి,నాయకులు అహ్మద్, హనుమంత్‌రెడ్డి, దుకాణదారులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



బీరంగూడలో వైభవంగా నవరాత్రి వేడుకలు

నవరాత్రి వేడుకల్లో పాల్గొన్న నందారం నరసింహ గౌడ్

పటాన్‌చేరు, అక్టోబర్ 15 (ప్రజా కలం) ప్రతినిధి

బీరంగూడలోని రాఘవేంద్ర, వందనపురి కాలనీల్లో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి.నాల్గవ రోజు వేడుకల్లో అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ పాల్గొని



అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, హారతి నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనను శాలువాలు, పూలమాలలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ, దసరా ఉత్సవాలు మన సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకలని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కాలనీల అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాలనీ అధ్యక్షుడు మల్లేష్, ఉపాధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, గోపి, శంకర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

జియపల్లిలో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

-మాజీ ఎంపీపీ సుధాకర్ గౌడ్ చొరవ
-బోరు ఏర్పాటుకు దినేష్ ఫౌండేషన్ ముందడుగు

బీబీనగర్, అక్టోబర్ 15 (ప్రజాకలం): మండలంలోని జీయాపల్లి గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి మాజీ ఎంపీపీ యార్కల సుధాకర్ గౌడ్ చొరవ తీసుకున్నారు. గ్రామ సర్పంచ్ ఎరుకల జామున బాలకృష్ణ, గ్రామస్థులు సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించారు. దినేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.లక్షకు పైగా చారిటీ నిధులతో బోరు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చారు. బోరు అందుబాటులోకి వస్తే తాగునీటి ఇబ్బందులు తగ్గుతాయని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని దినేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు, నోట్‌బుక్స్‌తో పాటు ఆట వస్తువులతో కూడిన స్టేషనరీ కిట్లను పంపిణీ చేశారు. తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేయడంతో పాటు విద్యార్థుల అవసరాలను గుర్తించి సహాయం అందించడం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి, విద్యార్థుల సంక్షేమానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.




సెక్రటేరియట్‌లో మంత్రి సీతక్కకు వినతిపత్రం సమర్పించిన బాల్కొండ కాంగ్రెస్ బృందం

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) అక్టోబరు 15:

బాల్కొండ నియోజకవర్గ పరిధిలోని ఏర్గట్ల మండల అభివృద్ధికి అదనపు నిధులు మంజూరు చేయాలని, పలు ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి, నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ ధనసరి సీతక్కకు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా ఏర్గట్ల మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల సమస్యలను



మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా తడుపాకల్, గుమ్మిర్యాల్, దోంచంద గ్రామాల్లో అదనపు పుష్కర ఘాట్ల నిర్మాణం, వాటి మరమ్మతులకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. అలాగే పాలెం నుండి ఏర్గట్ల వరకు (వయా తొర్తి) డబుల్ డాంబరు రోడ్డు వేయాలని, ఏర్గట్ల మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు ఏర్గట్ల–తాళ్ల రాంపూర్ రోడ్డు, తడుపాకల్ గ్రామం నుండి పుష్కర ఘాట్ వరకు సెంట్రల్ లైటింగ్ సౌకర్యం కల్పించాలని కోరారు.

ఈ వినతిపై సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క.. తక్షణమే స్పందించి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రోడ్లు–భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలతో ఫోన్ లో మాట్లాడారు. సమస్యలకు సంబంధించిన లేఖలను వారికి అందజేసి, బాల్కొండ నియోజకవర్గ అభివృద్ధికి తగిన సహకారం అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఏర్గట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివన్నోల్ల శివకుమార్, తోర్తి సర్పంచ్ కౌడ భూమేష్, గుమ్మిర్యాల్ సర్పంచ్ సంజీవ్ యాదవ్, తడుపకల్ సర్పంచ్ జింక అనిల్ యాదవ్, దోంచంద ఉపసర్పంచ్ ఆశిరెడ్డి హన్మంత్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు పన్నాల నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరం పేరెడు నెంబర్ 1,2 కోనేరు మెట్ల బావి సర్వే నిర్వహించాలి

- మహేశ్వరం తహసీల్దార్‌ను కోరిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాకి ఈశ్వర్ ముదిరాజ్



మహేశ్వరం, అక్టోబర్ 15 (ప్రజా కలం):

మహేశ్వరం గ్రామ పరిధిలోని పేరెడు నెంబర్ 1, పేరెడు నెంబర్ 2 కోనేరు మెట్ల బావి సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేసి, భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. గురువారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో తహసీల్దార్ చిన్న అప్పలనాయుడు ని కలిసి ఈ మేరకు దరఖాస్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకి ఈశ్వర్ ముదిరాజ్, మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారు గొల్ల లాజర్, మహేశ్వరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లె బిక్షపతి, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా, మహేశ్వరం గ్రామ 10వ వార్డు ఇంచార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మంఖాల్ 67 డివిజన్ నూతన బీజేపీ అధ్యక్షుడిగా

మెగావత్ రవీందర్ నాయక్ నియామకం

మంఖాల్ లో బీజేపీ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా మెగావత్ రవీందర్ నాయక్

మహేశ్వరం, అక్టోబర్ 13 (ప్రజా కలం)



మహేశ్వరం నియోజకవర్గం, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మంఖాల్ 67వ డివిజన్ నూతన బీజేపీ అధ్యక్షుడిగా మెగావత్ రవీందర్ నాయక్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మెగావత్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మంఖాల్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలకు, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర రెడ్డికి, రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ కి, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు కి, సహకరించిన తుక్కుగూడ, మంఖాల్ బిజెపి నాయకులు అందరికీ,జిల్లా నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ, బీజేపీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, మంఖాల్ డివిజన్‌లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత చేరువవుతూ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు.

బాలాపూర్ పోలీసుల అర్ధరాత్రి వాహన తనిఖీలు

- హెల్మెట్, వాహన పత్రాలు లేనివారిపై కఠిన చర్యలు

- బాలాపూర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జి. నాగరాజు





మహేశ్వరం, అక్టోబర్ 15,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినంగా వ్యవహరించారు.బాలాపూర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జి. నాగరాజు పర్యవేక్షణలో ఎస్ఐ సోహైల్‌తో పాటు పోలీస్ సిబ్బంది ఎర్రకుంట ప్రాంతంలో అర్ధరాత్రి వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా రోడ్లపై తిరుగుతున్న వాహనదారులను తనిఖీ చేసి, ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై ప్రత్యేక దృష్టి సారించారు.ముఖ్యంగా హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపేవారితో పాటు, వాహనాలకు సంబంధించిన అవసరమైన పత్రాలు వెంట ఉంచుకోని వారిని పోలీసులు తనిఖీ చేశారు.రాత్రి వేళల్లో ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా అమలు చేయడంతో పాటు, రోడ్డు ప్రమాదాలు, ఇతర అవాంఛనీయ సంఘటనలను నివారించేందుకు ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించారు. వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు వాహనాలకు సంబంధించిన అవసరమైన పత్రాలను వెంట ఉంచుకోవాలని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని బాలాపూర్ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షురాలు పారిజాత నర్సింహారెడ్డిని సన్మానించిన మహేశ్వరం మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు నేనావత్ రాజు నాయక్



మహేశ్వరం , అక్టోబర్ 15,(ప్రజా కలం):

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన చిగురింత పారిజాత నర్సింహారెడ్డి కి మహేశ్వరం మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు నేనావత్ రాజు నాయక్ కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పారిజాత నర్సింహారెడ్డి నాయకత్వంలో రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆకాంక్షించారు. భవిష్యత్తులో పార్టీని జిల్లాలో ఉన్నతమైన స్థాయికి తీసుకెళ్లి, ప్రజలకు మరింత చేరువ చేయాలని కోరారు. ఆమె నాయకత్వం పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు మహేశ్వరం మండల సర్పంచ్ ఫోరం ప్రెసిడెంట్ శ్రీ నేనావత్ రాజు నాయక్, మాజీ ఎంపీటీసీ మునావత్ పాండు నాయక్, మాజీ సర్పంచ్ కిష్టా నాయక్, మాజీ ఎంపీపీ పాండు నాయక్ తదితరులు పాల్గొని ఆమెకు పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

వైభవంగా శ్రీ సంతోషిమాత ఆలయ 41వ వార్షికోత్సవం

- వేద పండితుల మంత్రోచ్ఛారణలు- భక్తుల జయజయధ్వానాలు





మెదక్, అక్టోబర్ 15 (ప్రజాకలం ప్రతినిధి)

మెదక్ పట్టణంలోని కుమ్మరిగడ్డ అనాది హనుమాన్ దేవాలయంలో శ్రీ సంతోషిమాత 41వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సంతోషిమాతకు అభిషేకం, దుర్గామాతకు పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం చండీ హవనం, లలితా సహస్రనామ పారాయణం, సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు చేపట్టారు. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, భక్తుల జయజయధ్వానాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.భవానీమాత మాలధారులు, భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తుల కోసం నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అరుణార్తి వెంకట రమణ, భట్టి ఉదయ్, రా రైస్ మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేశం, వేద పండితులు భరత్ శర్మ, వైద్య రాజు, వైద్య శ్రీనివాస్, మధుసూదన్, దోర్భల రాజమౌళి, ప్రసాద్, సాయి సుధీర్, స్థానికులు గౌత శేఖర్, అరుణార్తి చంద్రశేఖర్, తొడుపునూరి హరినాథ్, పెండ్యాల చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

నూతన అధ్యక్షుడు మెగావత్ రవి నాయక్‌కు సన్మానించిన మాజీ చైర్మన్ కాంటేకర్ మధుమోహన్



మహేశ్వరం, అక్టోబర్ 14 (ప్రజా కలం):

శంషాబాద్ జోన్ పరిధిలోని మంఖాల్ 67వ డివిజన్ బీజేపీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన బీజేపీ సీనియర్ నాయకులు మెగావత్ రవి నాయక్ కి తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కాంటేకర్ మధుమోహన్ హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మెగావత్ రవి నాయక్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. పూలమాల వేసి అభినందనలు తెలిపారు.అనంతరం మాజీ చైర్మన్ కాంటేకర్ మధుమోహన్ మాట్లాడుతూ, డివిజన్‌లో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని సూచించారు. ప్రతి బూత్‌లో పార్టీని బలోపేతం చేస్తూ, ప్రజా సమస్యలపై పోరాడి పార్టీని ప్రజలకు చేరువ చేయాలని ఆకాంక్షించారు. రవి నాయక్ నాయకత్వంలో డివిజన్‌లో బీజేపీ మరింత బలపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రిమ్మనగూడ--బూరుగుపల్లి రోడ్డుపై గుంతల పూడ్చివేత

సర్పంచ్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో కాంక్రీట్‌తో మరమ్మతులు



గజ్వేల్, అక్టోబర్ 15 (ప్రజా కలం ప్రతినిధి):

గజ్వేల్ మండలంలోని రిమ్మనగూడ నుంచి బూరుగుపల్లి వెళ్లే రహదారిపై గుంతలు ఏర్పడి వాహనదారులు, గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని గ్రామ సర్పంచ్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో పాలకవర్గం రోడ్డుపై గుంతలను కాంక్రీట్‌తో పూడ్చే పనులు చేపట్టింది.రహదారిపై గుంతల కారణంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ముఖ్యంగా రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనదారులు,ఆటో ప్రయాణికులు, విద్యార్థులు,వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు తెలిపారు. ప్రజల భద్రత, సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని తాత్కాలికంగా గుంతలను పూడ్చే కార్యక్రమం చేపట్టినట్లు సర్పంచ్ పేర్కొన్నారు.అయితే,సంబంధిత అధికారులు స్పందించి కెనాల్ బ్రిడ్జి వద్దతో పాటు రహదారిని పూర్తిస్థాయిలో శాశ్వతంగా మరమ్మతులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కిషోర్ రెడ్డి,నాయకులు సీహెచ్.రాజు,వార్డు సభ్యులు భాస్కర్ రెడ్డి, రజినీకాంత్,కిరణ్,అరవింద్ రెడ్డి,స్వామి, సాయిలు,నర్సింలు,శివులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కోతలతో ఎండుతున్న వరి!

- పోరండ్లలో ఎండిపోయిన పంటలను పరిశీలించిన సబితా ఇంద్రారెడ్డి
- పంట చేతికొచ్చే వేళ విద్యుత్ అంతరాయాలు.. రైతుల ఆవేదన
- సాగుకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలి: మాజీ మంత్రి





మహేశ్వరం, అక్టోబరు 15 (ప్రజాకలం):

విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడటంతో సాగునీరు అందక ఎండిపోయిన వరి పంటలను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ సబితా ఇంద్రారెడ్డి పరిశీలించారు. మహేశ్వరం మండలంలోని పోరండ్ల గ్రామంలో బుధవారం ఆమె క్షేత్రస్థాయిలో పర్యటించి, దెబ్బతిన్న వంటలను స్వయంగా పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

పంట చేతికొచ్చే దశలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడటంతో పొలాలకు సకాలంలో సాగునీరు అందలేదని రైతులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. దీంతో వరి వంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు కోసం ఇప్పటికే పెట్టుబడులు పెట్టామని, పంట దెబ్బతినడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు.

రైతులకు అండగా నిలవాలి

రైతులకు వ్యవసాయమే ప్రధాన జీవనాధారమని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. పంటలు ఎండిపోవడం వల్ల రైతుల కుటుంబాల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు. వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా అత్యంత కీలకమని, సరఫరాలో అంతరాయాలు ఏర్పడితే రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉంటుందని తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగానికి అవసరమైన విద్యుత్ సరఫరా విషయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ఆమె డిమాండ్ చేశారు. పొలాలకు సకాలంలో సాగునీరు అందేలా విద్యుత్ సరఫరాను మెరుగుపరచాలని, అంతరాయాలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

పంట నష్టానికి పరిహారం ఇవ్వాలి

పోరండ్లలో ఎండిపోయిన వరి పంటలను పరిశీలించిన సందర్భంగా రైతుల పరిస్థితిపై సబితా ఇంద్రారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తగిన సహాయం అందించాలని సూచించారు. రైతుల కష్టాలను గుర్తించి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వ్యవసాయ రంగాన్ని, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ సరఫరా సమస్యలను పరిష్కరించాలని కోరారు.

రైతులు ఆందోళన చెందకుండా వ్యవసాయానికి అవసరమైన విద్యుత్, సాగునీటి సదుపాయాలు సక్రమంగా అందేలా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, రైతులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పేదలకు సంక్షేమ పథకాలతో భరోసా

స్మార్ట్ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ

-ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

బీబీనగర్, అక్టోబర్ 15 (ప్రజాకలం):

అర్హులైన పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. బీబీనగర్ పట్టణంలోని ఫేమస్ గార్డెన్స్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో స్మార్ట్ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు కొత్త రేషన్ కార్డులు అందించడంలో నిర్లక్ష్యం జరిగిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భువనగిరి నియోజకవర్గంలో 14 వేల కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామని, కొత్తగా 50 వేల మంది లబ్ధిదారులను చేర్చామని తెలిపారు. అర్హులు దరఖాస్తు చేసుకున్న వారం రోజుల్లోనే రేషన్ కార్డులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. బీబీనగర్ మండలంలో 15 వేల మందికి స్మార్ట్ రేషన్ కార్డులు అందించే కార్యక్రమం చేపట్టామన్నారు. క్యూఆర్ కోడ్‌తో కూడిన కార్డుల వల్ల పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని పేర్కొన్నారు. బీబీనగర్ మండలంలో 700 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, రెండో విడతలో మరో 220 ఇళ్లు కేటాయించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్యాంసుందర్ రెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పొట్టోళ్ల శ్యామ్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, పంజాల రామాంజనేయులు గౌడ్, గడ్డం బాల్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ వాకిటి చంద్రశేఖర్‌రెడ్డి, బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కానుల ఆంజనేయులు గౌడ్, గోలి నరేందర్ రెడ్డి, పీ ఏసీఎన్ డైరెక్టర్లు,ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

అర్హుల ఎంపికలో పారదర్శకత ఏదీ?

- ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో సర్పంచులకు భాగస్వామ్యం కల్పించాలి
- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి బీఆర్ఎస్ సర్పంచుల ఫోరం వినతి



బీబీనగర్, అక్టోబర్ 15 (ప్రజాకలం):

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో సర్పంచులకు భాగస్వామ్యం కల్పించి, అర్హులైన నిరుపేదలకు న్యాయం చేయాలని బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచుల ఫోరం కోరారు. బీబీనగర్‌లోని ఫేమస్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి హాజరైన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కమిటీలకు సర్పంచులు చైర్మన్లుగా ఉన్నప్పటికీ, బీఆర్ఎస్ సర్పంచులు ఉన్న గ్రామాల్లో తమకు కనీస సమాచారం ఇవ్వకుండా లబ్ధిదారుల జాబితాలు రూపొందిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలచే ఎన్నికైన సర్పంచులకు ఎంపిక ప్రక్రియలో తగిన ప్రాధాన్యం కల్పించాలని కోరారు.సర్పంచులు, ప్రభుత్వం నియమించిన కమిటీ సభ్యుల సమన్వయంతో లబ్ధిదారులను ఎంపిక చేయాలని లేదా గ్రామసభల ద్వారా అర్హులను గుర్తించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసి, అర్హులైన వారికి న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు కొమిరే శ్రీకాంత్, కొలను వాణి కృష్ణారెడ్డి, నవ్వ శృతి అరవింద్, నక్కర్తి హేమలత నాగేష్, జీయాపల్లి సర్పంచ్, బద్దం అంజయ్య, చింతల నాగమణి లక్ష్మీనారాయణ, బానోతు శంకర్‌నాయక్, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష మంది ఉద్యమకారులను గుర్తించాలి

- ఉద్యమకారుల నమోదు ప్రక్రియకు సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు

- గన్‌పార్క్ అమరవీరుల స్థూపం వద్ద పాలాభిషేకం

హైదరాబాద్, అక్టోబర్ 15 (ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పాల్గొన్న ఉద్యమకారులందరినీ ప్రభుత్వం గుర్తించాలని ఉద్యమకారుల రాష్ట్ర సంఘం అధ్యక్షుడు రహీమ్ కోరారు. ఉద్యమకారుల కోసం ఆన్‌లైన్ పోర్టల్ ఏర్పాటు చేసి, గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు నమోదు చేసుకునే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతగా గురువారం హైదరాబాద్‌లోని గన్‌పార్క్ అమరవీరుల స్థూపం వద్ద పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ పిడమర్తి రవి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారుడిని ప్రభుత్వం గుర్తించాలని కోరారు. ఉద్యమ సమయంలో జైలు పాలైనవారు, కేసులు ఎదుర్కొన్నవారు, తెలంగాణ సాధన కోసం పోరాడిన వారందరినీ గుర్తించి గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు లక్ష మంది ఉద్యమకారులను గుర్తించి వారికి న్యాయం చేయాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించిందని, అహంకారపూరిత ధోరణితో వ్యవహరించిందని డాక్టర్ పిడమర్తి రవి విమర్శించారు. తెలంగాణ ప్రజలు అందుకు తగిన సమాధానం చెప్పి ఆ ప్రభుత్వాన్ని గద్దె దించారని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఉద్యమకారుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించడం అభినందనీయమన్నారు. ఉద్యమకారులకు 250 గజాల స్థలం, పింఛను, గుర్తింపు వంటి హామీలను అమలు చేసి వారికి తగిన గౌరవం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ అందె కృష్ణ, డాక్టర్ మంచాల మహేశ్వర్, డాక్టర్ పి. ముత్యం, దూడపాక సురేష్, దరువు రమేష్, జోగు గణేష్, బోరెల్లి సురేష్, నక్క మహేష్, మీసాల మహేష్, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా జై భవాని యూత్ అసోసియేషన్ ఉత్సవాలు

మల్కాజిగిరి, అక్టోబరు 15 (ప్రజాకలం): మల్కాజిగిరి ఈస్ట్ ఆనంద్‌బాగ్ తాళ్లబస్తీలో జై భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. 25 ఏళ్లుగా సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఎంజేఎఫ్ రాష్ట్ర నాయకుడు మనోహర్ పాల్గొని, ఉత్సవాల నిర్వహణను అభినందించారు.

ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో భక్తిభావంతో పాటు ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అనంతరం నాయకులను అసోసియేషన్ సభ్యులు శాలువాలతో సత్కరించారు. ఆర్కెస్ట్రా కార్యక్రమం భక్తులను అలరించింది. ఈ కార్యక్రమంలో యు. రామచందర్ మాదిగ, పోశాలు, కృష్ణ, బలరాం, రామాంజనేయులు, శివకుమార్, గణేష్ తదితర నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



వాటర్ ట్యాంక్ కిందే నివాసం..

ఇందిరమ్మ ఇల్లే ఆశ!

గాలివానలకు గజగజ..

సొంతింటి కోసం బానోతు రవి దంపతుల వేడుకోలు



బీబీనగర్ అక్టోబర్ 15 (ప్రజాకలం):

ప్రభుత్వ పథకాల ద్వారా సొంతిల్లు నిర్మించుకోవాలని ఆశపడుతున్న ఓ నిరుపేద కుటుంబానికి ఇప్పటికీ ఆ కల నెరవేరలేదు. ఉండేందుకు ఇల్లు లేక వాటర్ ట్యాంక్ కింద ఏర్పాటు చేసుకున్న పూరిగుడిసెలోనే జీవనం సాగిస్తున్నారు. బీబీనగర్ మండలం రామునిగుండ్ల తండాకు చెందిన బానోతు రవి కుటుంబం పరిస్థితి ఇది. కుటుంబాన్ని పోషించుకునేందుకు నిత్యం కష్టపడుతున్న రవికి నివాస సమస్య పెద్ద భారంగా మారింది. చిన్నపాటి గుడిసెలో భార్యతో కలిసి ఉంటున్న ఆయనకు వాతావరణం అనుకూలించకపోతే ఇబ్బందులు తప్పడం లేదు. బలమైన గాలులు వీచినప్పుడు గుడిసెకు రక్షణ లేక భయంతో గడపాల్సి వస్తోంది. వర్షాకాలంలో నీరు లోపలికి వచ్చే ప్రమాదం ఉండగా, ఎండాకాలంలో వేడిమి నుంచి ఉపశమనం లేని పరిస్థితి నెలకొంది. కనీస సౌకర్యాలు లేక రోజువారీ జీవనం భారంగా మారింది.ప్రతి పేద కుటుంబానికీ సొంతిల్లు ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో, తమలాంటి అర్హులైన నిరుపేదలను కూడా గుర్తించి ఆదుకోవాలని రవి దంపతులు కోరుతున్నారు. తమ కుటుంబ పరిస్థితిని పరిశీలించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తే శాశ్వత నివాసం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో తమ దీనస్థితిని గుర్తించి ఇల్లు మంజూరయ్యేలా సహకరించాలని సర్పంచ్ బి. గోపీనాయక్‌కు విజ్ఞప్తి చేశారు. సంబంధిత అధికారులు స్పందించి అర్హతలను పరిశీలించి తమకు ఇల్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.వాటర్ ట్యాంక్ కింద గుడిసెలో జీవనం సాగిస్తున్న ఆ నిరుపేద కుటుంబానికి సొంతింటి కల నెరవేరేనా? సర్పంచ్ విజ్ఞప్తిపై అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం స్పందించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందా? అన్నది వేచి చూడాలి.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,Telangana -503001
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com